# పల్లె వెలుగు


తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 141 | మంగళవారం 20-05 -2025 | పేజీలు : 12 | వెల - 3


కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై అధిషా'నం ప్రత్యేక ద ృష్టి కేంద్రీకరించింది. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలకు ముందు టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా రు. ఎన్నికల అనంతరం సీఎంగా ప్రభుత్వ బాధ్యతల్లో ఆయన బిజీగా ఉండటంతో ఏఐసీసీ అధిషా'నం టీపీసీసీ అధ్యక్షుడిగా మహేషకుమార్‌గౌడ్‌ను నియమించింది.

అయితే ఏడాది కాలంగా పార్టీ కార్యవర్గం, అనుబంధ కమిటీలను మాత్రం నియమించలేదు. దీంతో టీపీసీసీ పదవుల కోసం ఆశావహులు ఎదురుచూస్తున్నారు. అయితే ఈ కమిటీలో ఉమ్మడి జిల్లా నుంచి ఎవరికి స్థానం దక్కుతుందోననే చర్చ జోరుగా సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విస్త ృతంగా ప్రచారం నిర్వహించాలన్నా, ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలన్నా పార్టీ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యం లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ (టీపీసీసీ) నూతన కార్యవర్గం ఏర్పాటుపై అధిషా'నం ద ృష్టిసారించింది. నూతన కమిటీ నియామకంపై ఏఐసీసీ కసరత్తు ప్రారంభించింది.

గతంలో ఎన్నికల సమయం కావడంతో టీపీసీసీకి జంబో కార్యవర్గా న్ని నియమించింది. అందులో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సీనియర్ నేతలకు కీలక బాధ్యతలు అప్పజెప్పింది. ఎన్నికల స్టార్ క్యాంపెయినర్‌తోపాటు టీపీసీసీ ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శులుగా, కార్యదర్శులుగా, సభ్యులుగా పలువురు సీనియర్ నేతలకు అధిషా'నం అవకాశం కల్పించింది. ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయి నూతన కమిటీని ఎన్నుకునేందుకు అధిషా'నం ప్రక్రియను ప్రారంభించింది. జిల్లాల వారీగా ఎవరెవరికి పార్టీ పదవులు కట్టబెట్టాలనే అంశంపై టీపీసీసీలో తీవ్ర చర్చ సాగుతోంది. ఏఐసీసీ నేతలతో పాటు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి జయంతి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్, ఇతర సీనియర్ నేతలు నూతన కమిటీపై కసరత్తు చేస్తున్నారు. త్వరలోనే ఏర్పడనున్న కమిటీలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి పదవులు ఎవరికి దక్కుతాయోనని సీనియర్ నేతలంతా ఎదురుచూస్తున్నారు.

## మద్యం కేసులో..
## కసిరెడ్డి పిటిషన్‌పై సుప్రీం తీర్పు రిజర్వ్

నిర్ణయం సానుకూలంగా రాకుంటే.. బెయిల్ కోసం హైకోర్టుకే వెళ్లాలన్న ధర్మాసనం





# స్టీల్‌ప్లాంటులో సమ్మె సైరన్

నేటి నుంచి కాంట్రాక్టు కార్మికుల నిరవధిక సమ్మె

రెగ్యులర్ కార్మికులు ఒకరోజు.. విరమించాలన్న యాజమాన్యం

వెనక్కి తగ్గేది లేదన్న కార్మిక సంఘాలు



## ఖమ్మం తిరంగా ర్యాలీలో
# ఉద్రిక్తత

బీజేపీ కార్యకర్తలకు, ఓ వర్గానికి చెందిన వ్యక్తికి మధ్య వాగ్వాదం

టూటౌన్ పోలీసస్టేషన్ సమీపంలో ఘర్షణ వాతావరణం

ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో సైనికులకు సంఘీభావంగా ఖమ్మం నగరంలో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన తిరంగార్యాలీలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. సోమవారం రాత్రి ర్యాలీ కొనసాగుతున్న క్రమంలో బీజేపీ కార్యకర్తలకు, ఓ వర్గానికి చెందిన వ్యక్తికి మధ్య వాగ్వాదం జరిగింది. బీజేపీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని లకారం ల్యాంక్‌బండ్ నుంచి సర్దార్ పటేల్ స్టేడియం వరకు తిరంగ ర్యాలీ చేపట్టారు. ర్యాలీ ఖమ్మం టూటౌన్ సమీపంలోకి రాగానే అక్కడ ట్రాఫిక్‌ను అదుపు చేస్తున్న ఓ పోలీసు కానిస్టేబుల్‌ను ఓ వర్గానికి చెందిన వ్యక్తి ఈ ర్యాలీ ఎందుకని ప్రశ్నించడంతో ఇది విన్న బీజేపీ కార్యకర్తలు సదరు వ్యక్తితో వాగ్వాదానికి దిగారు. ఈ వాగ్వాదం మతం పేరుతో జరుగుతున్నట్లు ప్రచారం కావడంతో రెండు వర్గాల ప్రజలు భారీగా గుమికూడారు. దాంతో ఖమ్మం టూటౌన్ ప్రాంతంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు కలుగజేసుకుని ఇరు వర్గాలకు సంబంధించిన నేతలను, వివాదానికి కారణమైన వర్గానికి సంబంధించిన పెద్దలను పిలిపించి మాట్లాడారు. ఎవరి తప్పు ఉంటే వారిపై కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చి నచ్చజెప్పడంతో వివాదం సద్దుమణిగింది. కాగా, బీజేపీ మంగళవారం ఖమ్మం నగర బంద్‌కు పిలుపునిచ్చింది.




# రైతులందరికీ గుర్తింపు కార్డులు

ఐడీ కార్డులున్న వారికే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు

చిన్న, పెద్ద కంపెనీల్లో పని చేసే వారికి, ప్రభుత్వ ఉద్యోగులందరికీ గుర్తింపు కార్డులుంటాయి. కానీ దేశానికి అన్నం పెట్టే రైతుకు మాత్రం ఏ గుర్తింపు లేకుండా పోయింది. అందుకే ప్రతీ రైతుకు గుర్తింపు కార్డు (ఫార్మర్ ఐడీ కార్డు) ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర?యించింది. అందుకోసం వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో వివరాలు నమోదు చేసుకొని గుర్తింపు కార్డు తీసుకోవాలని సూచిస్తోంది. గుర్తింపు కార్డులున్న రైతులకే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని చెప్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా పాస్‌బుక్ ఉన్న రైతులందరికీ ఏడాదికి రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తోంది. పథకాన్ని వర్తింప చేసేందుకు రైతులందరూ గుర్తింపు పొంది ఉండాలని సూచిస్తోంది. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సదస్సులు నిర్వహిస్తున్నారు.

## తొలగించిన ఉక్కు కార్మికులను తక్షణమే తీసుకోవాలి

లేకుంటే రేపటి నుంచి ఆమరణ దీక్షకు దిగుతా: షర్మిల



# టీపీసీసీలోకి మనవారెందరో?

టీపీసీసీ అధ్యక్షుడిగా ఎ.రేవంత్‌రెడ్డి ఉన్న సమయంలో జంబో కార్యవర్గం ఏర్పడింది. అయితే ఈ సారి నూతన కమిటీని ఎన్నుకునే విషయంలో అధిషా'నం అన్ని సమీకరణలను పరిగణనలోనికి తీసుకుంటోంది. ప్రధానంగా పార్టీలోని సీనియర్ నేతలకు పదవులు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. శాసనసభ ఎన్నికల సమయంలో ఉమ్మడి జిల్లాలోని పార్టీలోని సీనియర్ నేతలైన భువనగిరి మాజీ ఎంపీ, ప్రస్తుత మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగించింది. అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రస్తుత ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బండ్రు శోభారాణి, కొండేటి మల్లయ్య, పటేల్ రమేషరెడ్డిని నియమించింది. ప్రధాన కార్యదర్శులుగా ప్రస్తుత ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, పోత్నక్ ప్రమోద్‌కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధిగా, మీడియా ఇన్‌చార్జీగా బోరెడ్డి అయోధ్యరెడ్డి, కార్యదర్శిగా ఉపేందర్‌రెడ్డి, సభ్యులుగా తంగెళ్లపల్లి రవికుమార్, తదితరులను నియమించింది. ఎస్సీ విభాగం బాధ్యతలు ప్రీతంకు అప్పగించింది. గత టీపీసీసీ కార్యవర్గంలో ఉమ్మడి జిల్లా నుంచి సీనియర్ నేతలకు కీలక పదవులు దక్కాయి. అందులో కొత్తగా ఏర్పడే కమిటీలో ఎంతమందికి స్థానం దక్కుతుందోనని పార్టీలో చర్చ సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ ఎన్నికలలోపు పార్టీ పదవుల అప్పగింత పూర్తిచేసి, నూతన కార్యవర్గానికి సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, చైర్మన్లు ఇతర పదవులపై కీలక నిర?యం తీసుకునే అవకాశం కల్పించనుంది. మరోవైపు పార్టీ పదవుల కోసం స్థానిక నేతలు అధిషా'నం పెద్దలతో సంప్రదింపులు చేస్తున్నారు. ఎలాగైనా ఈ సారి కీలక బాధ్యతలు దక్కించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

**ప్రజాప్రతినిధులకు పార్టీ పదవులు కష్టమే?**

టీపీసీసీ కార్యవర్గంలో ఉన్న చాలా మంది ఉమ్మడి జిల్లాకు చెందిన నేతలు ఎంపీలు, ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవుల్లో కొనసాగుతున్నారు. అయితే పదవులు ఉన్న వారికి నూతన కమిటీలో అవకాశం ఇవ్వాలా? వద్దా? అనే అంశంపై పార్టీలో చర్చ సాగుతోంది. ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారికి ఎట్టి పరిస్థితుల్లో పార్టీ పదవులు ఇవ్వకూడదనే నిబంధనను తీసుకురావాలని పార్టీ యోచిస్తోంది. ఒకవేళ పార్టీ పదవి ఇవ్వాల్సి వస్తే నామినేటెడ్ పదవులకు రాజీనామా చేయాలని కోరే అవకాశం కూడా ఉందని పార్టీలోని సీనియర్ నేతలు చెబుతున్నారు. అయితే గత టీపీసీసీలో కీలక బాధ్యతలు నిర్వహించిన బండ్రు శోభారాణి, పటేల్ రమేషరెడ్డి, బోరెడ్డి అయోధ్యరెడ్డి, ప్రీతం, తదితరులు నామినేటెడ్ పదవుల్లో కొనసాగుతుండగా, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుగా పనిచేసిన వారు ఎమ్మెల్యేలు, ఎంపీగా గెలుపొందారు. ఈ నేపథ్యంలో ఈ సారి టీపీసీసీ కార్యవర్గంలో వారిని మినహాయించి సీనియర్ నేతలకు మాత్రమే అవకాశం కల్పించేందుకు అధిషా'నం కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. మరి ఈ పందేరంలో ఉమ్మడి జిల్లా నుంచి ఎవరికి పదవులు దక్కుతాయో చూడాల్సిందే.

# రైతులందరికీ గుర్తింపు కార్డులు

**మరిన్ని సంక్షేమ పథకాలు** రైతులకు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కిసాన్ సమ్మాన్ యోజనతో పాటు, ఫసల్ బీమా యోజన, సబ్సిడీపై ఎరువులు, విత్తనాల పంపిణీ, జల సమృద్ధి యోజన తదితర పథకాలను అమలు చేస్తోంది. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ఫార్మర్ ఐడీ కార్డులు అందించాలని నిర?యించింది. అందుకోసం రైతులం దరూ గుర్తింపు పొందాలని సూచిస్తోంది. అందుకోసం రైతులు పట్టాదారు పాస్ బుక్, ఖాతా, ఆధార్ కార్డులకు సంబంధించిన కాపీలతో వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తే, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భరోసా, రైతు బీమా, బోనస్ వంటి పథకాలు వర్తించవేమో అని రైతులు అపోహలకు గురవుతున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వ పథకాలతో రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధం ఉండదని, గుర్తింపు పొందిన ప్రతీ రైతుకు కేంద్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు అధికారులు చెప్తున్నారు.

**జిల్లాలో 2.80 లక్షల సాగు భూమి**

వనపర్తి జిల్లా వ్యాప్తంగా 2.80 లక్షల ఎకరాలకు పైగా సాగు భూమి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన కిసాన్ సమ్మాన్, రైతు భరోసా తదితర పథకాల వర్తింపు లెక్కల ప్రకారం 1.90 లక్షల మంది రైతులు పట్టాదారు పాస్‌బుక్ కలిగి ఉన్నారు. కానీ ఇప్పటి వరకు మండలాల వారీగా పదుల సంఖ్యలోనే రైతులు గుర్తింపు పొందారు. మరో రెండు వారాల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానుంది. దీంతో రైతులందరూ గుర్తింపు పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి అవగాహన కల్పించాల్సి ఉంది. ఆత్మకూరు మండలంలోని జూరాల, మూ లమల్ల, ఆరేపల్లి క్లస్టర్లలో ఇప్పటివరకు 500 మంది కిపైగా రైతులు గుర్తింపు పొందినట్లు వ్యవసాయ అధికారులు చెప్తున్నారు. రైతులందరూ వివరాలు సమర్పించి గుర్తింపు కార్డులు తీసుకోవాలని సూచిస్తున్నారు.

**వెంటనే ఐడీ కార్డు తీసుకుంటా**

కేంద్ర ప్రభుత్వం రైతులను గుర్తిస్తూ ఫార్మర్ ఐడీ కార్డులు ఇవ్వడం శుభపరిణామం. ఇప్పటికే కిసాన్ సమ్మాన్ యోజన వర్తిస్తోంది. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న మరిన్ని సంక్షేమ పథకాల కోసం గుర్తింపు కార్డు ఉపయోగపడుతుంది. అందుకోసం నేను వెంటనే గుర్తింపు కార్డు తీసుకుంటాను.

**– కుమార్, రైతు, జూరాల**

**రైతులకు అవగాహన కల్పిస్తున్నాం**

ప్రతీ ఒక్కరు ఫార్మర్ ఐడీ కార్డులు తీసుకోవాలని రైతులకు అవగాహన కల్పించాం. మరోసారి సదస్సులు నిర్వహిం చేందుకు చర్యలు తీసుకుంటాం. ఫార్మర్ ఐడీ కార్డు ఉన్న వారికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయి. అందుకే రైతులందరూ మొబైల్ నెంబర్ జతపరిచిన ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్, బ్యాంకు ఖాతా జిరాక్స్ పత్రాలతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో వివరాలను నమోదు చేసుకోవాలి.

# శ్రీశైలంలో శిఖర దర్శనంతో మోక్షం

**ఇక్కడి రాజగోపురం దర్శనంతోనే శివా అనుగ్రహం**

**శ్రీ తాండవ కాశీ క్షేత్రం పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ.**

**నేరేడ్మెట్ శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ రాజగోపురం వైభవంగా ప్రారంభం**

**భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం , మారుమోగిన శివనామ స్మరణ**

**మల్కాజిగిరి పల్లె వెలుగు 19:** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర? సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందరరేగా భారీ స్థాయిలో నిర్మించిన ఆలయ రాజగోపురం ప్రారంభోత్సవం సోమవారం ఉదయం నేత్రపర్వంగా జరిగింది. శ్రీ తాండవ కాశీ క్షేత్రం పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిజీ రాక సందరరేగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆయన నేరుగా స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలలో ఐదు కలశాలకు స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించి యంత్ర ప్రతిష్ట, సతీసమేత నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామదేవతలు శ్రీ నల్ల పోచమ్మ ,శ్రీ ముత్యాలమ్మ అమ్మవార్ల వాహన యంత్ర ప్రతిష్టలను కూడా నిర్వహించారు. ఈ సందరరేగా పీఠాధిపరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ అనుగ్రహ భాష్యమిస్తూ శ్రీశైలంలో శిఖర దర్శనం వల్ల ముక్తి లభిస్తుందని , నేరేడ్మెట్ లోని శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ రాజగోపురం సందర్శిస్తే శివానుగ్రహం కలుగుతుందని స్వామీజీ స్పష్టం చేశారు. ఇక్కడి ఆలయం మంచి క్షేత్రంగా విరాజిల్లుతుందని శ్రీ అన్నపూర? సహిత శ్రీ కాశీ విశ్వనాథుడు ఇక్కడ సాక్షాత్తుగా ఉన్నారని అన్నారు. చేశారు ఈ సందరరేగా ఆలయ కమిటీ వారు వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం పండ్లు పూలు దక్షిణ సమర్పించారు. అనంతరం స్వామీజీ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందరరేగా ఆలయ రాజగోపురం యంత్ర శిఖర ప్రతిష్ట సందరరేగా భారీ స్థాయిలో భక్తజనం తరలివచ్చారు. నేరేడుమెట్ పరిసర ప్రాంతాలలోని వివిధ దేవాలయాల కమిటీ వారు ఆలయ రాజగోపురం సందర్శించారు ఈ సందరరేగా పలువురు దాతలను , ఆలయాల కమిటీల నిర్వాహకులను శ్రీ అన్నపూర? సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు గత మూడు రోజులుగా కొనసాగిన రాజగోపురం శిఖర ప్రతిష్ట పూజలు వైభవంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ జిఎం రమేష్, అధ్యక్షులు బి ఎం రాజారామ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రాజు ,ఆలయ ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజు, సామల సత్యనారాయణ, రియల్ విజయ్ కుమార్,గంగాధర్ కృష?, కొత్తింటి అశోక్, ఎలిమెల గణేష్, బడే మనోజ్, సువర? లక్ష్మి, జంగిలి శివకుమార్, కట్టెల నరేష్, మధ్యలో సుధాకర్, ఆకుల సంతోష్, జంగిలి మహేశ్వరి, ఆకుల మీనా, ఉమాదేవి,







భువనేశ్వరి, గంగాధరి నేహా తో పాటు ఆలయ కమిటీ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందరరేగా మూడు గంటలపాటు ట్రాఫిక్ పోలీస్ అధికారులు రోడ్ డైవర్షన్ చేసి రాజగోపురం శిఖర ప్రతిష్ట సజావుగా జరిగేందుకు సహకరించారు


# సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి నిర్వహణ.

**కేసముద్రం, మే 19(పల్లె వెలుగు):** దేశంలోని శ్రామిక అణగారిన వర్గాలే తమ పిల్లలుగా ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదే సుందరయ్యకి మనం ఇచ్చే నివాళి అని సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న అన్నారు. సోమవారం కేసముద్రం సిపిఎం మండల కార్యాలయంలో దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందరరేగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టిన పుచ్చలపల్లి సుందరరామి రెడ్డి అసమానతలు లేని వర్గ రహిత సమాజం కోసం, తన పేరు చివర ఉన్న రెడ్డి తొలగించుకుని సుందరయ్యగా సుప్రసిద్ధులయ్యారని తెలిపారు. తమ యావదాస్తిని వ్యవసాయ కార్మికులు, దళితుల కోసం పంచి పెట్టారు. భారతదేశ తొలి ప్రతిపక్ష నాయకుడిగా సైకిల్ పై పార్లమెంటుకు వెళ్లేవారు. పిల్లలు ఉంటే స్వార్థం పెరుగుతుందని లీల సుందరయ్య ఆదర్శ దంపతులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొన్న నిస్వార్థ ఆదర్శ దంపతులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బొబ్బాల యాకూబ్ రెడ్డి, చాగంటి కిషన్, మోడెం వెంకటేశ్వర్లు, జల్లే జయరాజ్, నీరుటి జలంధర్, సోమారపు ఎల్లయ్య, ముద్రగోల సారయ్య, గుగులోత్ కేశ్యా తదితరులు పాల్గొన్నారు.



## కేసముద్రం నూతన తహసిల్దార్ గా వివేక్ బాధ్యతల స్వీకరణ.

**కేసముద్రం, మే 19(పల్లె వెలుగు):** సోమవారం కేసముద్రం మండలం నూతన తహశీల్దారుగా జి వివేక్ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో చేపట్టిన బదిలీల్లో భాగంగా కేసముద్రం తహశీల్దారుగా జి వివేక్ నియమితులయ్యారు. ఇప్పటివరకు తహశీల్దారుగా వ్యవహరించిన నాయబ్ తహశీల్దార్ ఎర్రయ్య డిటి గా కొనసాగనున్నారు. తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన జి వివేక్ కు కార్యాలయ సిబ్బందితో పాటు పలువురు అభినందనలు తెలిపారు.



# స్టీల్‌ప్లాంటులో సమ్మె సైరన్

విశాఖపట్టణంలోని స్టీల్‌ప్లాంటు కాంట్రాక్టు కార్మికులు మంగళవారం నుంచి నిరవధిక సమ్మె చేయనున్నారు. ప్లాంటులో ఇటీవలి వరకూ 13 వేల మంది కాంట్రాక్టు కార్మికులు ఉండేవారు. అందులో 1,750 మందిని అధికారికంగా, 1,000 మందిని అనధికారికంగా తొలగించారు. దీంతో తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని, ఇకపై ఎవరినీ తొలగించబోమంటూ స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. మరోవైపు ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు మంగళవారం ఉదయం 6 నుంచి బుధవారం ఉదయం 6గంటల వరకూ కార్మికులు (నాన్–ఎగ్జిక్యూటివ్ కేడర్) సమ్మె చేయనున్నారు. ప్లాంటును ప్రైవేటీకరించొద్దని, సకాలంలో వేతనాలు ఇవ్వాలని, ఆర్థిక ప్రయోజనాలను పునరుద్ధరించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నట్టు సంఘాల నాయకులు తెలిపారు. సమ్మె యోచన విరమించుకోవాలని యాజమాన్యం, ఆర్ఎల్‌సీ (రీజనల్ లేబర్ కమిషనర్) కోరినా నిరాకరించారు. స్పష్టమైన హామీ ఇస్తేనే విరమిస్తామని చెప్పారు. కార్మికుల సమ్మె నేపథ్యంలో మంగళవారం నుంచి అధికారులు 2 షిఫ్టుల్లో విధులు నిర్వహించాలని యాజమాన్యం ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు భారీ బందోబస్తుకు పోలీసులు సిద్ధమయ్యారు. సౌత్ ఏసీపీ టి.త్రినాథ్ నేతృత్వంలో ఆరుగురు సీఐలు, 15 మంది ఎస్ఐలు, 208 మంది సిబ్బంది బందోబస్తు నిర్వహించనున్నారు. స్టీల్‌ప్లాంటు పరిసర ప్రాంతాల్లో బీఎన్ఎసఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.

## మద్యం కేసులో.. కసిరెడ్డి పిటిషన్‌పై సుప్రీం తీర్పు రిజర్వ్

మద్యం కుంభకోణం కేసులో తన అరెస్టును సవాల్ చేస్తూ కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అలియాస్ రాజ్ కసిరెడ్డి, ఆయన తండ్రి ఉపేందర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై తుది తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. తీర్పు అనుకూలంగా రానిపక్షంలో బెయిల్ కోసం హైకోర్టునే ఆశ్రయించాలని రాజ్ కసిరెడ్డికి సూచించింది. మద్యం స్కాం కేసులో సీఐడీ సీఆర్పీసీ 160 ప్రకారం తనకు నోటీసులు జారీ చేసిందని, హైదరాబాద్‌లో ఉంటున్న తనకు నోటీసులు జారీ చేసే అధికారం ఏపీ సీఐడీకి లేదంటూ గత నెల 10న కసిరెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి అరెస్టు అక్రమమని, జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ ఏసీబీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను చట్టవిరుద్ధంగా ప్రకటించాలని కోరుతూ ఆయన తండ్రి ఉపేందర్‌రెడ్డి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఏసీబీ కోర్టు ఉత్తర్వుల్లో జోక్యానికి హైకోర్టు నిరాకరించడంతో ఆ తీర్పును ఉపేందర్‌రెడ్డి ఈ నెల 9వ తేదీన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ రెండు పిటిషన్లను కలిపి సోమవారం జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ్ లూథ్రా, సిద్ధార్థ్ అగర్వాల్.. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు మహేశ్ జెఠ్మలానీ, పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, న్యాయవాది రమేశ్ అల్లంకి హాజరయ్యారు. తొలుత మహేశ్ జెఠ్మలానీ వాదనలు వినిపిస్తూ.. కసిరెడ్డి అరెస్టు అక్రమమని.. సీఆర్పీసీ 160 ప్రకారం మరో రాష్ట్రంలో నివసిస్తున్న వ్యక్తికి సమన్లు జారీ చేసే అధికారం ఏపీ సీఐడీకి లేదని తెలిపారు. ఏప్రిల్ 21న విచారణకు స్వఛరేదంగా హాజరవుతానని చెప్పినప్పటికీ.. హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్టు చేశారని.. అరెస్టు చేసినప్పుడు లేని సెక్షన్లను కుట్రపూరితంగా రిమాండ్ రిపోర్ట్‌లో చేర్చారని పేర్కొన్నారు. అరెస్టు చేసినప్పుడు 409, 420 సెక్షన్ల ప్రకారం అదుపులోకి తీసుకున్నారని.. రిమాండ్ రిపోర్ట్‌లో మాత్రం అవినీతి నిరోధక చట్టాన్ని చేర్చారని తెలిపారు. రాజ్ కసిరెడ్డి ప్రభుత్వ ఉద్యోగా అని జస్టిస్ పార్దీవాలా ప్రశ్నించగా.. ఆయన గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రికి ఐటీ సలహాదారుగా పనిచేశారని జెఠ్మలానీ బదులిచ్చారు. ఎక్సైజ్ పాలసీకి, కసిరెడ్డికి ఎటువంటి సంబంధమూ లేదన్నారు. అవినీతి నిరోధక చట్టంలోని 17ఏ, 19 సెక్షన్ల ప్రకారం సీఐడీ ఎటువంటి అనుమతులూ తీసుకోలేదని తెలిపారు. అయితే ఈ సెక్షన్లపై విస్తృత ధర్మాసనానికి ఇప్పటికే నివేదించామని జస్టిస్ పార్దీవాలా గుర్తుచేశారు. దీనికి సంబంధించి ఏమైనా చెప్పాలనుకుంటే.. చార్జిషీటు దాఖలు చేసిన తర్వాత విస్తృత ధర్మాసనం ఎదుటే వినిపించాలని సూచించారు. ఏపీ ప్రభుత్వం తరపున లూథ్రా వాదనలు వినిపించారు. అరెస్టు సమయంలోనూ, కస్టడీ సమయంలోనూ పీసీ యాక్టుపై రాజ్ కసిరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయలేదని.. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో మాత్రం అభ్యంతరాలు లేవనెత్తారని తెలిపారు. కసిరెడ్డి చెబుతున్న దానికి, సుప్రీంకోర్టులో ఆయన తరఫు న్యాయవాదుల వాదనలకు పొంతనే లేదన్నారు. ఏపీ మద్యం కుంభకోణం చిన్న విషయమేమీ కాదని, రూ.వందల కోట్ల అవినీతికి సంబంధించిన అంశమని.. ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం జరిగిందని తెలిపారు. కసిరెడ్డి అరెస్టులో నిబంధనలు అతిక్రమించలేదని అగర్వాల్ పేర్కొన్నారు. మరోసారి వాదనలు వినిపించేందుకు జెఠ్మలానీ సిద్ధమవగా.. ఇప్పటికే సుదీర్ఘంగా ఆలకించామని.. దీనిపై తమకు స్పష్టత వచ్చిందని జస్టిస్ పార్దీవాలా వ్యాఖ్యానించారు. సాయంత్రంలోపు ఇరుపక్షాల వాదనలను 2పేజీలకు మించకుండా లిఖితపూర్వకంగా అందజేయాలని ధర్మాసనం ఆదేశించింది. నిర?యం సానుకూలంగా రాకపోతే.. బెయిల్ కోసం హైకోర్టునే ఆశ్రయించాలని కసిరెడ్డికి సూచిస్తూ తీర్పును రిజర్వ్ చేసింది.

## తొలగించిన ఉక్కు కార్మికులను తక్షణమే తీసుకోవాలి

'విశాఖ స్టీల్ ప్లాంట్‌లో విధుల నుంచి తొలగించిన 2,000 మంది కాంట్రాక్టు కార్మికులను 24 గంటల్లోగా విధుల్లోకి తీసుకోవాలి. లేకుంటే కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా 21 నుంచి ఆమరణ దీక్షకు దిగుతా' అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అల్టిమేటమ్ ఇచ్చారు. 'ఇప్పటికే రెండు వేల మంది కాంట్రాక్టు కార్మికుల పొట్టగొట్టిన యాజమాన్యం... మరో 3,000 మందిని రోడ్డున పడేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గం. అన్యాయాన్ని ప్రశ్నించిన కార్మికులను సైతం ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేయడం దారుణం. తొలగించిన కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలి. రెగ్యులర్ ఉద్యోగులకు 8 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణం చెల్లించాలి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర?యాన్ని వెనక్కు తీసుకొని సెయిల్‌లో విలీనం చేస్తున్నట్లు ప్రకటించాలి. లేకుంటే కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా 21 నుంచి స్టీల్ ప్లాంట్ బయటే 'ఆమరణ దీక్ష'కు దిగుతాం' అని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**కేసముద్రం, మే 19 పల్లె వెలుగు** కేసముద్రం, ఇనుగుర్తి మండలాలకు సంబంధించిన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నేటి నుండి ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారులు కాలేరు యాదగిరి, జంగా రూపారాణి తెలిపారు. సోమవారం కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో జరిగిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ మే 20 నుండి 24 వరకు ఐదు రోజులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణా శిబిరం నిర్వహించబడుతుందని, ప్రతి ఒక్కరూ ఆన్ లైన్ లో అటెండెన్స్ నమోదు చేయవలసి ఉంటుందని తెలిపారు. శిక్షణా శిబిరం తొలి, చివరి రోజున ఆన్ లైన్ లో పరీక్షలు ఉంటాయని తెలిపారు. చివరి రోజున ఆన్ లైన్ సర్టిఫికెట్ లు జారీ అవుతాయని, ఉపాధ్యాయులు తమ వెంట సంబంధిత సబ్జెక్ట్ పాఠ్య పుస్తకాలు తీసుకుని రావాలని, మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేయబడిందని, శిక్షణా కార్యక్రమానికి హాజరు కాని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సందరరేగా పాఠశాలలో వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, రిసోర్స్ పర్సన్ లు బొరిగం రాములు, గనె యాదగిరి, జి కృష?, జి మోహన కృష?, వై అశోక్, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ షేక్ ఖాదర్, కంప్యూటర్ ఆపరేటర్ వెన్ను బిక్షపతి, సిఆర్పిలు మురళి, సుల్తానా, స్వాతి, సరిత, రవి, ఐఇఆర్పి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఆరికట్ల జనార్ధన్ నాయుడు.

**బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్న అభిమానులు,కార్యకర్తలు. మంత్రి ఆనంకు కృతజ్ఞతలు తెలిపిన ఆరికట్ల జనార్ధన్ నాయుడు**

ఆత్మకూరు మే 19 పల్లె వెలుగు : తెలుగుదేశం పార్టీని మొదటినుండి నమ్ముకుని పసుపు జెండాను తమ భుజాలపై కష్టం, నష్టం అనేటివి చవిచూసి కూడా అన్నీ తమ ప్రియతమ నాయకుడి గెలుపుకొరకు తమ శక్తి వంచన కృషిచేసి పార్టీ కోసం నిరంతరం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తల నుండి నాయకుల వరకు సముచిత గౌరవాన్ని అందించడంలో తెలుగుదేశం పార్టీ ముందంజలో ఉందనే చెప్పుకోవడం లో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. అందులో భాగంగా ఇటీవల టిడిపి ప్రభుత్వం నామినేటెడ్ పదవులకు అర్హులైన ప్రతి ఒక్క టిడిపి నాయకులు, కార్యకర్తలకు పదవులు అందించే భాగంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నికైన మర్రిపాడు మండల టీడీపీ అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడుకి చోటుదక్కడం జరిగింది. ఆరికట్ల జనార్ధన్ నాయుడు ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా ఆయన ఇంటిముందు తెలుగుదేశం దేశం కార్యకర్తలు,అభిమానులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.మొదటినుండి తెలుగుదేశం పార్టీకి అహర్నిశాలు శ్రమించి పదవులు ఉన్న లేకున్నా పార్టీ బలోపేతం కోసం పాటుపడిన జనార్ధన్ నాయుడుకి తెలుగుదేశం పార్టీ సమూచిత స్థానం కల్పించడం అభినందించదగ్గ విషయమని పలువురు టిడిపి నాయకులు



కార్యకర్తలు తమ ఆనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కృషితో తనకు కేటాయించిన ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ ఆయన ధన్యవాదములు తెలిపారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



**లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు పల్లె వెలుగు.....ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ కొన్ని శాఖల అధికారులు వారం, 10 రోజులైనా చూడడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. సిడిపిఓ కర్నూలు అర్బన్, ఆదోని మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ కర్నూలు అర్బన్, డిప్యూటీ కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ శాఖల కు సంబంధించి వారం నుంచి పది రోజులైనా అర్జీలను చూడలేదని, అర్జీలను చూడకుంటే ఎలా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు..ప్రజల అర్జీలకు సంబంధించి నిర్లక్ష్యం చేయకూడదని, లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అలాగే వచ్చిన అర్జీలను నిర్దేశిత గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను సక్రమంగా పరిష్కారం చేశారా లేదా అని ఆడిట్ చేయాల్సి ఉందన్నారు.. ఈ అంశం పై ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లు ఆడిట్ చేయడం లో పెండింగ్ ఉన్నాయని, వెంటనే ఆడిట్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..అలాగే పోలీస్ శాఖ , డిఆర్ఓ , ఏడి సర్వేయర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ల వద్ద కూడా ఆడిట్ పెండింగ్ లో ఉందని, వ్యక్తిగతన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రీ సర్వే గ్రామ సభలకు సంబంధించి రీ ఓపెన్ అయిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సర్వే శాఖ అధికారిని



ఆదేశించారు. అలాగే రెవెన్యూ సదస్సులకు సంబంధించిన అర్జీలను కూడా ద్వైతగతిన పరిష్కరించాలని కలెక్టర్ రెవిన్యూ శాఖ అధికారులను ఆదేశించారు..సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 20, కర్నూలు ఆర్డీఓ వద్ద 10, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, సర్వే ఏడి వద్ద 2, డి ఎం హెచ్ ఓ, వ్యవసాయ శాఖ, మెప్మా, సైనిక సంక్షేమ శాఖ వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర్లు, అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చేయడం చట్టరీత్య నేరం

**జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్. రఘు**



గూడూరు పల్లె వెలుగు.......పొనకల్ గ్రామములో జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్. రఘు పరిశీలించారు అనంతరం బాల్యవివాహాలు చేయడం చట్టరీత్య నేరం అనే విషయాల గురించి మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని వారికి అవగాహన లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతారని కాబట్టి బాల్యంలో వివాహాలు చేయకుండా నిరోధించాలని అలా చేసిన యెడల చట్టరీత్య అందరూ శిక్షార్హులు అవుతారని తెలియజేశారు. అలాగే బేటి బచావో బేటి పడావో అనే నినాదంతోటి ఆడపిల్లను రక్షించాలి ఆడపిల్లను చదివించాలి ఆడపిల్లలను కడుపులోనే భ్రూణ హత్యలు చేయకుండా ఆడపిల్లను రక్షించాలని మంచిగా చదివించాలని ఎవరు ఆడపిల్లను తక్కువగా చూడకూడదని అలాగే ఎలాంటి సమస్యలు ఎదురైనా ఆడపిల్లలకు 1098 100 ఈ నంబర్లకు కాల్ చేసి చైల్డ్ వెలోలైన్ కు సమాచారం అందించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తల స్వామి దేవి,ఆశా వీరలక్ష్మి మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు

## మండల విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి

**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్..**

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 19 ప్రొద్దుటూరు పట్టణంలోని డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కార్యాలయంలో డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మీనాక్షి మేడం గారికి రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (%=యా%) రాయలసీమ పరిరక్షణ సంగం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్, రాయలసీమ పరిక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్య %=ుజు% 2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో వెనుకబడిన వర్గాల వారికి ఒకటవ తరగతిలో 25% ఉచిత సీట్లు కల్పిస్తూ నోటిఫికేషన్ ఇచ్చారు అయితే నోటిఫికేషన్ వచ్చి నెల రోజులు గడిచి ఆఖరి రోజు కావస్తున్న కూడ ఇంతవరకు రాజుపాలెం మండల విద్యాశాఖ అధికారులు 1.శివజ్యోతి 2.రామస్వామి రెడ్డి మండలంలోని విద్యార్థులకు ఎటువంటి ప్రకటన ద్వారా ఉచిత విద్యపై తెలియపరచకపోవడం విద్యాశాఖ కే సిగ్గుచేటు అని వారు విమర్శించారు, ఒక్క మండలానికి ఇద్దరు విద్యాశాఖ అధికారులు ఉండి కూడా వీధి బాలలు అనాధలు పేద మధ్య తరగతి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులకు న్యాయం చేయకుండా విద్యాశాఖ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, లక్షలు జీతాలు తీసుకుంటూ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులకు న్యాయం చేయలేని ఇటువంటి మండల విద్యాశాఖ అధికారులపై తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపి వీరిని విధుల నుండి తొలగించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం...



# పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయండి

**పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బందితో మంత్రి టీ.జీ. భరత్**

**పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత వారిదే బాధ్యత**

**గార్బేజ్ పాయింట్ రహిత నగరంగా తీర్చిదిద్దాలి**

**ప్రభుత్వ ఆస్తులపై బ్యానర్లు, పోస్టర్లు అతికిస్తే చర్యలు తీసుకోండి**



కర్నూలు పల్లె వెలుగు నగరంలో పారిశుద్ధ్య పనులను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి పారిశుద్ధ్య పర్యవేక్షకులు, కార్యదర్శులు, మేస్త్రిలతో పారిశుద్ధ్యంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలో పారిశుద్ధ్యంపై ఫిర్యాదులు ఎక్కువ అయ్యాయని, వాటిపై పర్యవేక్షక సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పునరావృతం అవుతున్న సమస్యలు ఫిర్యాదులు వచ్చేంత వరకు వేచి ఉండకుండా, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో పారిశుద్ధ్య మెరుగుపడకపోతే, ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత సిబ్బందే బాధ్యత అని, వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. పారిశుద్ధ్యంలో విశాఖపట్నం తరహాలో నగరాన్ని తీర్చిదిద్దాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గార్బేజ్ పాయింట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని, రహదారులపై చెత్తా వేసే వారిని గుర్తించి హెచ్చరించాలని, అయినప్పటికీ వినకపోతే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారులు, కూడళ్లపై బ్యానర్లు, పోస్టర్లు అతికించే వారిపై సైతం చర్యలు తీసుకునేందుకు ఉపేక్షించొద్దని ఆదేశించారు. సిసి కెమెరాలకు అడ్డంగా ఏవైనా బ్యానర్లు కడితే ఆ సమయంలో అక్కడ ఏదైనా ప్రమాదం జరిగితే బ్యానర్లు కట్టిన వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, మురుగు కాలువలపై ఆక్రమణలు, కాలువలు ఎక్కుతక్కులను సరిచేయించుకునే బాధ్యత పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బంది తీసుకోవాలని ఆదేశించారు. ఇంటింటి చెత్తా సేకరణ వంద శాతం చేపట్టాలని, రహదారులపై, మురుగు కాలువల్లో చెత్తాచెదారం వేస్తే కలిగే అనర్ధాలను ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. నగరంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, తద్వారా కర్నూలుతో పాటు సమీప మున్సిపాలిటీల్లో వెలువడే వ్యర్థాలతో విద్యుత్ తయారు చేయవచ్చన్నారు. మురుగు కాలువల్లో ఉన్న తాగునీటి పైప్‌లైన్‌లను తొలగించేందుకు ప్రతిపాదనలను రూపొందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఇంచార్జీ యస్‌ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, పట్టణ ప్రణాళిక సర్వేయర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ నేత కామ్రేడ్ సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

**ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం**



కొత్తపల్లి పల్లె వెలుగు నిస్వార్థ రాజకీయాలకు ఆదర్శ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు సిపిఎం శాఖ కార్యదర్శి దాసు హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు పి శేఖర్ అన్నారు మండలంలోని సింగరాజు పల్లి గ్రామంలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం శాఖ కార్యదర్శి ఎన్ దాసు సీనియర్ నాయకులు దేవకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య గారు భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ పేదలు దళితులు గిరిజనుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడు అన్నారు ప్రజలందరికీ కడుపునిండా తిండి. ఒంటినిండా బట్టలు.ఉండడానికి ఇల్లు విద్య వైద్యం ఉపాధి అవకాశాలు సమానంగా ఉండాలని కోరుకున్నాడన్నారు పార్లమెంటులో నిరాడంబరంగా ఉంటూ ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకు వెళ్లే వారు 1934లో వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి కూలీల పక్షాన భూస్వాములకు వ్యతిరేకంగా నిలిచారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన గొప్ప పోరాట యోధుడు.నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు ఆదర్శం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పి రవికుమార్ శేఖర్ దాసు పేతురు వెంకటరమణ దావీదు దేవకుమార్ ఇమ్మానియేల్ సాలన్న ఏం జయరాజు ఈ దిబ్బన్న యేసు రత్నం షికామని సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు

## కిశోర బాలికలహక్కులపై అవగాహన



దొర్నిపాడు మే 19 పల్లె వెలుగు కిషోరవికాసంలో భాగంగా బాలికల హక్కుల పై ఐ,సి,డి,ఎస్ సూపర్వైజర్ ప్రభాకరమ్మకిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, మే మూడవ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు కిషోర్ వికాసంలో భాగంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల హక్కులు, రక్షణ, ఫోక్ షో చట్టం, వేసవి శిక్షణ కార్యక్రమాల ప్రణాళికలపై బాలికలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు అదేవిధంగా బాలికలలో రక్తహీనత బాల్య వివాహం గురించి వారికి వివరించమన్నారు, ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు సిబ్బంది, కిషోర్ బాలికలు పాల్గొన్నారు

## మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ ఉద్యగాలు కలిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే

**జగన్ తన ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టు కూడా ఇవ్వలేదు..**

**ఎం.పి బస్తిపాటి నాగరాజు**




కర్నూలు పల్లె వెలుగు రాష్ట్రంలో మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు కలిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఖ్యాతి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డీఎస్సీ అభ్యర్థులకు నెల రోజుల పాటు కలిపిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు...ఈ సందర్భంగా ఎం.పి ఉచిత శిక్షణ తరగతుల పై నిర్వాహకులు, అభ్యర్థులతో చర్చించి, అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ బుక్కులను అందజేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తక్షణమే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు... గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని మండిపడ్డారు.. జగన్ తన ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టు కూడా ఇవ్వలేదని విమర్శిం చారు... కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పాలన సాగిస్తుందన్న ఎం.పి నాగరాజు, ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు...

## అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్ లను పంపిణీ

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు పల్లె వెలుగు ల్యాప్ టాప్ లను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలు పెంపొం దిం చుకో వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థులకు తెలిపారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన ల్యాప్ టాప్ లను ఇద్దరు విద్యార్థినులకు కలెక్టర్ అందజేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్ లను అందజేయడం జరుగుతోందన్నారు.. విద్యార్థులు ల్యాప్ టాప్ లు వినియోగించుకుని వారి కోర్సుల్లో నైపుణ్యం సాధించాలని, భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు... కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయీస్ ఫాతిమా పాల్గొన్నారు...

## ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ కి చిరు సన్మానం..



మర్రిపాడు మే 19 పల్లె వెలుగు: ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర దేవోదయ ధర్మోదయ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డికి మర్రిపాడు మండల తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ బాషా కృతజ్ఞతలు తెలుపుతూ మర్రిపాడు మండల ఎల్లో టైగర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడుకి తన నివాసంలో మర్యాదపురకంగా కలిసి శాలువా కప్పి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# సమస్యలు పరిష్కారానికి అధికారుల పర్యవేక్షణ అవసరం

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 26 అర్జీలు**

**కర్నూలు పల్లె వెలుగు:** ప్రజా ఫిర్యాదులు పరిష్కార మయ్యేంత వరకు సంబంధిత అధికారుల పర్యవేక్షణ అవసరమని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ రకాల సమస్యలకు సంబంధించి 26 అర్జీలను స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, సర్వేయర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..** 1. 29వ వార్డు ఉద్యోగ నగర్ నందు డ్రైనేజీ కాలువలను నిర్మించాలని స్థానికులు ఉమేష్, అన్సర్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు కోరారు. 2. ఠాగూర్ నగర్ నందు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని, తద్వారా వర్షం కురిసినప్పుడు మురుగునీరు నిలిచిపోతుందని స్థానికులు ప్రసాద్ బాబు, కైలాష్, దిలీప్ తదితరులు విన్నవించారు. 3. 27వ వార్డు ఆదిత్య నగర్ నందు డ్రైనేజీ కాలువ నిర్మించాలని, డెక్కన్ బిర్యానీ వద్ద డ్రైనేజీ కాలువ ఎత్తు పెంచాలని స్థానికులు ప్రసాద్, భాస్కర్ రెడ్డి, బి.కె.ఎం. శర్మ విన్నవించారు. 4. బండిమెట్ట నందు మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు సాదిక్, అమీర్, బషీర్, ఇబ్రహీం తదితరులు కోరారు. 5. లక్ష్మీ నగర్ నందు ఉత్తరం వైపున మురుగు కాలువలు సక్రమంగా లేనందున మరమ్మత్తు పనులు చేపట్టాలని స్థానికులు సంజమ్మ, మమత, వరలక్ష్మి, సంధ్యా, తదితరులు కోరారు. 6. విజయలక్ష్మి నగర్ నందు మురుగు కాలువలు వెడల్పు చేయాలని స్థానికులు శారద, రమేష్, శ్రీనివాసులు, తదితరులు కోరారు. 7. టిడ్కో నందు గృహం కొరకు తాము చెల్లించిన డిడి నగదును తిరిగి వెనక్కి ఇవ్వాలని ఇందిరాగాంధీ నగర్‌కి చెందిన షంషాద్ బేగం విన్నవించారు.




# రుద్రవరం మండలానికి 300 క్వింటాళ్ల జీలుగు విత్తనాల కేటాయింపు



**రుద్రవరం ప్రతినిధి మే 19 పల్లె వెలుగు::** రుద్రవరం మండలానికి ఖరీఫ్ సీజన్ నిమిత్తంగా 300 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు కేటాయించబడినట్లు మండల వ్యవసాయ అధికారి జి. సుమతి తెలిపారు. పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగించే జీలుగు పంటకు ప్రోత్సాహంగా ఈ విత్తనాల పంపిణీ చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఒక్కో ఎకరానికి అవసరమైన 10 కేజీల విత్తనాల ధర రూ.1230 కాగా, ప్రభుత్వం అంది స్తున్న 50 శాతం సబ్సిడీతో రైతులు రూ.615 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క రైతుకు గరిష్టంగా 5 ఎకరాల వరకు అంటే 50 కేజీల వరకు విత్తనాలు పొందే అవకాశం ఉంది. రైతులు తమ మండలంలోని రైతు సేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె కోరారు.

# పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించిన - ఎంపీడీవో



**రుద్రవరం ప్రతినిధి, మే 19 పల్లె వెలుగు:** రుద్రవరం మండల పరిషత్ సమావేశ భవనంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌లైన్ క్లోరినేషన్‌పై అవగాహన కల్పించడంతో పాటు, క్లోరినేషన్ టాబ్లెట్లు ఎలా వినియోగించాలో వివరించినట్లు ఆమె తెలిపారు. అలాగే నీటి ట్యాంకుల చుట్టూ మురుగునీరు నిల్వ ఉండకుండా శుభ్రంగా ఉంచి, ప్రజలకు శుద్ధి చేసిన నీరు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించామని అన్నారు. ఈ సమావేశంలో మనమిత్ర క్యాంపెయిన్ సర్వే, వర్క్ ఫ్రం హోం, హౌస్‌హోల్డ్ జియో ట్యాగింగ్ సర్వే, ఆధార్ లేని పిల్లల వివరాలు, వాహన మిత్ర కోసం ఆధార్ సీడింగ్, పిజిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్, డైలీ అటెండెన్స్ తదితర సర్వేల గురించి సమీక్ష నిర్వహించామనారు. సిబ్బంది ఎలా పనిచేస్తున్నారు అన్న దానిపై వివరాలు సేకరించి, తగిన సూచనలు ఇవ్వబడినట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో పి ఆర్ ఏ ఈ కమల్ సాహెబ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యం, ఈఓపిఆర్డి %ౚ% ఈఓ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాల గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యం.

**పాములపాడు మే 19 (పల్లె వెలుగు:):-** నంద్యాల జిల్లా ఎస్పీ-అధిరాజ్ సింగ్ రాణా(ఐపీఎస్) ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి- ఆర్. రామంజినాయక్ సూచనలతో ఆత్మకూరు రూరల్ సీఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు సబ్-ఇన్స్పెక్టర్- కె.సురేష్ బాబు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో పాములపాడు మండలంలోని,ఇస్కాల గ్రామంలో నేటి తెల్లవారుజామున నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సంధరరేగా ఆత్మకూరు రూలర్ సీఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు లు మాట్లాడుతూ పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని, అన్ని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాలను నివారించడమే లక్ష్యంగా మరియు గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు, పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లు తరచూ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి అక్రమ మద్యం 14 క్వార్టర్ బాటిళ్లను, మరియు సరైన ధ్రువపత్రాలు లేని 08 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందరరేగా సీఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై- కే.సురేష్ బాబు లు ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, వాటి జోలికి పోకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ- జోసెఫ్, కానిస్టేబుళ్లు పి.చెన్నయ్య, షేక్షావలి, రామేశ్వరరావు, పవన్, శివ, టావేశ్వరుడు, హోమ్ గార్డ్ సుబ్బారావు, తదితర పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయండి

**గుత్తేదారుల సమావేశంలో మంత్రి టీజీ భరత్**
**సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా**

**కర్నూలు పల్లె వెలుగు:** నగరంలో నగరపాలక అభివృద్ధి పనులను టెండర్ ద్వారా దక్కించుకున్న గుత్తేదారులు పనులను జాప్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మంత్రి, కమిషనర్ యస్.రవీంద్ర బాబు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గుత్తేదారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా గుత్తేదారుల వారీగా చేపట్టిన పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందరరేగా మంత్రి భరత్ మాట్లాడుతూ.. టెండర్ వేసి పనులు దక్కించుకుని పనులు ప్రారంభించకపోవడం ఎంత మాత్రం సబబు కాదని, జాప్యం చేయడం వల్ల ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు చెడ్డపేరు వస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లుల చెల్లింపు ప్రక్రియ సులభ తరం చేస్తోందని, సిఎఫ్ఎంయస్ ప్రక్రియలో మున్సిపల్ బిల్లుల విషయమై నూతన విధానాన్ని తీసుకొస్తుందని వెల్లడించారు. గుత్తేదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, ఈ నెలాఖరులోగా నగరంలో అన్ని పనులను ప్రారంభించాలని సూచించారు. పనులు సకాలంలో పూర్తి కాకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, పనులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకోరావాలని మంత్రి సూచించారు. పనులను దక్కించుకునేందుకు టెండర్లలో ఎక్కువగా లెస్‌లకు పోవద్దని, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. కాంట్రాక్టర్లు మాట్లాడుకుని లెస్‌లకు పోకుండా అభివృద్ధి పనులను చేపట్టాలని మంత్రి సూచించారు.సమావేశంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, డిఈఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



# వరికి ముందు పచ్చిరొట్ట సాగు చేయాలి..

**50 శాతం సబ్సిడీతో జీలుగు విత్తనాలు పంపిణీ ఏఓ పవన్ కుమార్...**



**పల్లె వెలుగు: వెలుగోడు:** వరికి ముందు పచ్చిరొట్ట పైర్లు సాగు చేసుకోవాలని ఏఓ పవన్ కుమార్ రైతులకు సూచించారు. 50 శాతం సబ్సిడీతో జీలుగు విత్తనాలు ఆర్బీకేలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సోమవారం స్థానిక రైతు సేవ కేంద్రంలో రైతులకు పంటల సాగులో మెలకువలను వివరించారు. ఏఓ మాట్లాడుతూ.. ఆశించిన ఫల సాయం సాధించాలంటే భూసారాన్ని కాపాడు కోవాలి, పూర్తిగా రసాయనిక ఎరువులపై ఆధారపడితే నేల సారం దెబ్బతింటుందన్నారు. సేంద్రియ ఎరువు వాడకంతో నేలకు సత్తువ లభించడమే కాకుండా రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని చెప్పారు. పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు 50 శాతం సబ్సిడీతో రైతు సేవా కేంద్రాల్లో పంపిణీ ప్రారంభమైందన్నారు. రైతులందరూ పట్టాదారు పాసుబుక్కులు, ఆధార్ కార్డు తీసుకెళ్లి జీలుగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వెలుగోడు మండలానికి 185 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు కేటాయించారని చెప్పారు. క్వింటా ధర రూ.12,300 గాను 50 శాతం రాయితీతో రూ.6150. అలాగే 10 కేజీల జీలుగలు పూర్తి ధర రూ.1230 కాగా సబ్సిడీ రూ.615 రైతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జిలుగ వేయడం ద్వారా భూమిలో పేరుకుపోయిన చౌడును తగ్గించవచ్చు అన్నారు. ఎకరాకు 10-12 కిలోల విత్తనం ఇసుకతో కలిపి చల్లడం వల్ల పొలం అంతా సమంగా పడుతుంది. దీనిని పూత దశలో కలియ దున్నడం వలన ఎకరానికి 9-10 టన్నుల పచ్చిరొట్ట లభిస్తుంది అని ఏఓ పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది రామకృషి? నాగమణి పలువురు పాల్గొన్నారు

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.



**పి జి ఆర్ ఎస్ లో 248 అర్జీలు రాక.**
**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

**ఏలూరు,చీఫ్ బ్యూరో మే,19:పల్లె వెలుగు:** ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పరిష్కార చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఏలూరు కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం,పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పాల్గొని ప్రజల నుంచి 248 అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు,ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.భాస్కర్, శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతులను ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని పరిష్కరించ వలసిందిగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు.వాటిలో కొన్ని అర్జీలు ఇలా ఉన్నాయి. చింతలపూడి మండలం గొల్లగూడెం గ్రామ నివాసి. మానికల సోవమ్మ.మా భూమి చింతలపూడి ఎత్తిపోతల పథకం,పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు మా 13 సెంట్లు భూమి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో చూపిస్తుంది. కాని ఆర్థిక సహాయం అందలేదని మా భూమి పూర్తి వివరాలు తెలియపర్చగలని కోరారు, టి.నరసాపురం మండలం కేతవరం గ్రామ నివాసులు. మోర్ల కనకరాజు,మోర్ల వెంకటేశ్వర రావు.మా భూమి వెబ్ ల్యాండులో నమోదు చెయ్యాలని కోరారు, జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట గ్రామ నివాసి.గోలి లక్ష్మిరెడ్డి పంటపొలాలు దగ్గర గ్రీన్ హైవే రోడ్డు పనులలో డ్రైనేజీ సరిగ్గా లేకపోవుట వలన వరదనీరు వలన పెద్దగండి పడింది.దానిని మేము పూడ్చుట ఖర్చుతో కూడుకున్నది కావున ఆ గండిని పూడ్పించి పంట పొలాలను కాపాడగలరని కోరారు.ఉంగుటూరు మండలం ఏ.గోకవరం గ్రామ నివాసి.సజ్జా సూర్యవీర వెంకట సత్య లక్ష్మినారాయణ.మా గ్రామ పంచాయతీకి చెందిన టేకు,మామిడి తదితర మొక్కలు అక్రమంగా నరికివేస్తున్నారు.విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# 22-05-2025న కమ్మసంఘం కళ్యాణమండపము నందు జరిగే కర్నూలు జిల్లా మహానాడుకు హాజరు కండి, తిక్కారెడ్డి పిలుపు

**కర్నూలు పల్లె వెలుగు:....** తెలుగుదేశం పార్టీ "కర్నూలు జిల్లా మహానాడు' ఈ నెల తేది 22-05-2025న ఉదయం 10 గంటల నుండి కర్నూలు నగరంలోని కమ్మసంఘం కళ్యాణ మండపము నందు నిర్వహించనున్నట్లు. ఈ మహానాడు కార్యక్రమమునకు హాజరు కావలసినదిగా కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ శ్రేణులకు కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి పిలుపునిచ్చారు.ఈ విషయమై వారు ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అదేశానుసారం, తెలుగుదేశంపార్టీ నియోజకవర్గం స్థాయి మహానాడు కార్యక్రమాలు మే నెల 18,19,20, తేదీలలో నిర్వహించబడతాయానీ, ఇప్పటికే కర్నూలు, కోడుమూరు నియోజకవర్గముల మహానాడు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందనీ, మిగిలిన నియోజకవర్గములలో కూడా పూర్తి కానున్నాయనీ, నియోజకవర్గములు పూర్తి అయిన తర్వాత తేది 22-05-2025న జిల్లాస్థాయి మహానాడును కర్నూలు జిల్లా కమ్మసంఘం కళ్యాణమండపము నందు నిర్వహించడం జరుగుతుందనీ అన్ని స్థాయిలలోని పార్టీ శ్రేణులు హాజరు కానున్నట్లు వివరించారు. ఈ మహానాడు కార్యక్రమములో ప్రధానంగా జిల్లాకు సంభందించిన ముఖ్యమైని సమస్యలపైన ,అలాగే నియోజకవర్గంస్థాయిలో నిర్వహించిన మహానాడు లో చర్చించిన అంశాలపై చర్చించి, వాటిని క్రోడీకరించి జిల్లా స్థాయిలో తిర్మాణములు చేసి రాష్ట్ర పార్టీ కార్యాలయం వారికి పంపి వాటిని రాష్ట్ర మహానాడు తీర్మాణాలలో పొందుపర్చేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.




# ఆపరేషన్ సింధూర్ హర్షనీయం,

**ఆత్మకూరు మే 19 పల్లె వెలుగు:** పహల్గామ ఉగ్రదాడికి ప్రతిగా ముష్కర పాకిస్తాన్ పై భారత్ జరిపిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం హర్షణీయమని ప్రతి ఒక్కరు భారత పౌరులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారికి రుణపడి ఉండాలని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు, ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజలతో కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే బుడ్డ నంద్యాల టర్నింగ్ నుంచి గౌడ్ సెంటర్ వరకు తిరంగా యాత్ర నిర్వహించారు, ఈ సందరరేగా ఉగ్రదాడుల్లో మృతిచెందిన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్, విజయవంతం హర్షణీయమని భారత త్రివిధ దళాలకు ప్రతి ఒక్కరు ప్రత్యేక కృతజ్ఞతాభి నందనలు తెలుపాలన్నారు, ముష్కర పాకిస్తాన్ పీచ మనిచి భారత ప్రజలకు భద్రత కల్పిస్తున్న భారత సైనికుల త్యాగాలు మరువలే నీవని అన్నారు, ఈ తిరంగా యాత్రలో మాజీ సైనికులు అధికారులు రైతులు యజమానులు కర్షక కార్మిక వర్గాలు మహిళలు తదితరులు పాల్గొన్నారు,



# వెలుగోడు ఎస్సైగా సురేష్ బాధ్యతలు...

**పల్లె వెలుగు: వెలుగోడు:** వెలుగోడు నూతన ఎస్సైగా బి సురేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు ప్రస్తుత ఎస్సైగా పనిచేస్తున్న విష? నారాయణ తిరుపతి కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో నంద్యాల టూ టౌన్ ఎస్సైగా పనిచేస్తున్న బి సురేష్ బదిలీపై వెలుగోడు ఎస్ఐగా పోలీస్ శాఖ నియమించింది. ఈ మేరకు ఈయన వెలుగోడు పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు.



# భూమా కుటుంబం అంటే కార్యకర్తల్లో జోష్



**నాడు భూమా నాగిరెడ్డి...**
**నేడు భూమా బ్రహ్మానందరెడ్డి.**
**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మాట్లాడే అర్హత శిల్పా రవి కి లేదు.**
**వైసిపి హయంలో ఒక్క మంచి పని చేశారని చెప్పుకోలేని దుస్తితి మీది.**
**రాష్ట్రంలో,నంద్యాలలో చూపించండి.**

నంద్యాల ప్రతినిధి. మే 19 . పల్లె వెలుగు: ):రాయలసీమలో భూమా కుటుంబం ఎక్కడికి వెళ్లినా కార్యకర్తల్లో జోష్ పెరిగిపోతుంది.అధికారంలో ఉన్నా లేకపోయినా ఆ కుటుంబంలోని సభ్యులు కనపడితే చాలు జై భూమా అనే నినాదాలు,ఈలలు,చప్పట్లతో మారుమ్రో గుతా యి.డప్పుల వాయిద్యాలు లేకపోయినా కార్యకర్తలు, అభిమానులు చేసే సందడి చెవులు తూట్లు పడతాయి.భూమా కుటుంబం అంటేనే కార్యకర్తలకు,అభిమానులకు భరోసా.టీడీపీ నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.ఎం.డి.ఫిరోజ్ అధ్వర్యంలో నిర్వహించిన మినీ మహానాడు వేడుకలకు భూమా హాజరయ్యారు.టీడీపీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందరరేగా భూమా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయంలో అయిదు ఏళ్లలో రాష్ట్రంలో,నంద్యాలలో ఒక్క మంచి పని చేశారని చెప్పుకోలేని దుస్థితి వైసిపి నాయకులకు ఏర్పడిందని అన్నారు.మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో అభివ ృద్ధి,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పడం హాస్యాస్పదం అన్నారు.మీ ప్రభుత్వ హయంలో అయిదు ఏళ్లలో రాష్ట్రంలో,నంద్యాలలో చేసిన అభివ ృద్ధి చెప్పుకోలేని పరిస్తితి మీదన్నారు.శిల్పా రవి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాట్లాడే అర్హత లేదన్నారు.తెలుగుదేశం పార్టీ ఒకరితో చెప్పించుకునే పరిస్తితి లేదన్నారు.రాష్ట్ర అభివ ృద్ధి రెండు కళ్ళు పెద్దవి చేసుకొని చూస్తే అభివ ృద్ధి కనపడుతుందని అన్నారు.అధికారంలో ఉన్నప్పుడు వారానికి ఒకసారి వస్తావు,అధికారం లేనప్పుడు నెలకు ఒక్క రోజు వచ్చే నీకు అభివ ృద్ధి కనిపించవు అని ఎద్దేవా చేశారు.తెలుగుదేశం అంటేనే కస్టపడి పనిచేసే పార్టీ అన్నారు.యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ప్రజల, కార్యకర్తల సమస్యలు తెలుసుకొని ఒకటొకటి పూర్తిచేస్తున్నారని అన్నారు.టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు కష్టప డతారు తప్ప పదవులకు ఆశపడరన్నారు.తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న అందరికీ అధిష్టానం గుర్తింపు ఇస్తుందన్నారు. కడపలో ఈ నెల 27,28,29 మూడు రోజులు మహా నాడు కు వేలాదిగా కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాప రెడ్డి,మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి,కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ రెడ్డి,ఏపి సీడ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఏవీ సుబ్బారెడ్డి,సాగునీటి వినియోగదారుల సంఘం చైర్మెన్ ఇలియాస్ ,డాక్టర్ బాబన్ తదితరులు పాల్గొన్నారు.









# హనుమాన్ జయంతి వేడుకలు



నందికొట్కూరు. మే 19 . పల్లె వెలుగు: ):ఈ నెల 22న హనుమాన్ జయంతి వేడుకలను ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఐదు కేంద్రాలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు తెలిపారు. ఇందుకు సంబందించిన బ్యానరును ధార్మిక సంస్థల ప్రతినిధుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్లులోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, హొళగుందలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, గోనెగండ్లలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, నందికొట్కూరు లోని శ్రీరామాలయం, జూపాడు బంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ఉదయం శ్రీఆంజనేయ స్వామివారి మూల మూర్తికి పంచామ ృతాభిషేకం, సింధూరాభిషేకం, ఆకుపూజ, విశేషార్చనలు, హనుమాన్ ఛాలీసా పారాయణం, భజనలు, సాయంత్రం నాలుగు గంటలకు యువతలో భక్తి భావన కలిగించి, శక్తిఉపాసకులవుటకు స్థానిక భక్తాదులచే శోభాయాత్రలు, ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీనివాసులు, విశ్రాంత జిల్లా వైద్యాధికారి పూజారి మోక్షేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులకు నమస్కారం..!

ప్రొద్దుటూరు పల్లె వెలుగు: ప్రతినిధి మే 19 మంగళవారం నాడు ఉదయం 09:30 నిమిషాలకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గఆధ్వర్యంలో సుమారు 4000 మందితో "నియోజక వర్గ మహానాడు" ఏర్పాటు చేయడం జరిగింది.కావున తెలుగుదేశం పార్టీ కుటుంబ సాధికార సారథులు,క్లస్టర్ ఇంచార్జీలు,యూనిట్ ఇంచార్జీలు,బూత్ ఇంచార్జీలు,నాయకులు,కార్యకర్తలు,నందమూరి అభిమానులు,ప్రజలు అందరూ తప్పకుండా పాల్గొనాలని కోరుకుంటున్నాము.

**సభా వేదిక:** -వాసవి సర్కిల్ భారత్ ఫంక్షన్ హాల్ దగ్గర

**ఇట్లు** వరదరాజుల రెడ్డి కార్యాలయం ప్రొద్దుటూరు నియోజకవర్గం

# భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలి

**-మండల, జిల్లా కార్యాలయాల్లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




నంద్యాల ప్రతినిధి. మే 19 . పల్లె వెలుగు:):రానున్న 3 రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం వున్న నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమ అనంతరం అధిక వర్షాల పట్ల అధికారులకు కలెక్టర్ పలు ఆదేశాలను జారీ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రానున్న మూడు రోజుల్లో జిల్లాలో ఈదర గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మండల, జిల్లా స్థాయిలో 24/7 సిబ్బందితో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు అందులో ఉన్న సిబ్బంది పేరు, ఫోన్ నెంబరుతో సహా కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలన్నారు. జిల్లాలో సుమారుగా 25 వేల వరకు మట్టి మిద్దెలు ఉన్నాయని అధిక వర్షాల వల్ల ఇళ్లలో ఉండడం సబబు కాదన్న విషయాన్ని విఆర్ఓల ద్వారా వారికి తెలుపుతూ అందుకు తగ్గ నోటీసులు జారీ చేసి సదరు కాపీని ఇంటికి కూడా అతికించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 21 వాగులు, కాలువలు ఉన్నాయని అందులో గుర్రపు డెక్క, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వాగుల ద్వారా వచ్చే నీరు కుందూ నదిలో కలుస్తున్నందున పరీవాహక ప్రాంతాల పరిసరాలను అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. అదే విధంగా ఈదురు గాలుల వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు పడే అవకాశం ఉంటుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, విద్యుత్, మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిడుగు పాటు వల్ల ఏ ఒక్కరూ మ ృతి చెందకూడదనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఏ మండలంలో, ఏ గ్రామంలో పిడుగు పాటు పడే అవకాశం ఉందన్న ఖచ్చితమైన సమాచారం ముందస్తుగా ఇవ్వడం జరుగుతుందని సదరు సమాచారాన్ని గ్రామ స్థాయి వరకు అందజేసి ఏ ఒక్కరూ ప్రమాదాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పాడి పశువులను కూడా జాగ్రత్తగా చూసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## నిబంధనల ననుసరించి సాధారణ బదిలీలు చేపట్టండి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల ప్రతినిధి. మే 19 . (పల్లె వెలుగు: ): ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల నిబంధనలను అనుసరించి మాత్రమే జిల్లా అధికారులు తమ పరిధిలోని ఉద్యోగులను బదిలీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరే ట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక అనంత రం సాధారణ బదిలీలు, స్వఛతేంధ్ర - స్వర?ఆంధ్ర తదితర కార్యక్రమాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసి,సాధారణ బదిలీలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో, ఆ ఉత్తర్వులలోని నిబంధనలను ఏమాత్రం అతిక్రమిం చకుండ బదిలీల ప్రక్రియ చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న స్వఛతేంధ్ర - స్వర?ఆంధ్ర కార్యక్రమాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. జూన్ మాసంలో నీరు-మీరు అనే థీమ్ తో పల్లె పుష్కరిణి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న ట్యాంకులను అభివ ృద్ధి చేయడానికి డ్వామా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నీటి తోట్ల చుట్టూ బండ్ పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జనవరి నుండి ఇప్పటి వరకు నిర్వహించిన స్వఛతేంధ్ర - స్వర?ఆంధ్ర కార్యక్రమాల ఫోటోలను అన్ని కార్యాలయాల్లో వాల్ రూపంలో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# మానవతా ద ృక్పథంతో ప్రజా సమస్యలను పరిష్కరించండి



**-పిజిఆర్ఎస్ దరఖాస్తులకు ఖచ్చితమైన పరిష్కారం చూపండి**
**-పిజిఆర్ఎస్ కు 213 దరఖాస్తులు**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మే 19 . పల్లె వెలుగు: ):ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మానవతా ద ృక్పథంతో ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విషు? చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మానవతా ద ృక్పథంతో ఆలోచించి నిరీ?త గడువులోగా పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని సమస్యలు నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే ఏ విధంగా చేస్తే సమస్య పరిష్కారం అవుతుందో ఆలోచించాలన్నారు. స్వీకరించిన ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుల వినతులను సక్రమంగా పరిష్కరించని కారణంగా 49 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వీటన్నింటివి నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. విఐపి దరఖాస్తులకు సంబంధించి పెండింగ్ లో వున్న 62 అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణకు సంబంధించి ఇప్పటి వరకు 43.15 శాతం సేకరించడం జరిగిందని



పెండింగ్లో ఉన్న డేటాను త్వరితగతిన సేకరించేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు.గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా మన మిత్ర క్యాంపెయిన్ కు సంబంధించి ఇంకా 13,724 పెండింగ్ ఉందని, వర్క్ ఫ్రమ్ హోంకు సంబంధించి 2367 పెండింగ్లో ఉన్నాయని సంబంధిత సర్వేను వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే మిస్సింగ్ సిటిజన్స్ కు సంబంధించి 712, సిటిజెన్ ఈకేవైసి 2,34,772 మందికి పెండింగ్ లో ఉన్నాయన్నారు. చిల్డ్రన్ విథౌట్ ఆధార్ 7800, హౌసింగ్ ఇమేజ్ జియో కోఆర్డినేట్ కు సంబంధించి 626 పెండింగులో ఉన్నాయని వాటిని తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# తట్టు-రూబెల్లా నివారణకు టీకా ఒక్కటే మార్గం

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మే 19 . పల్లె వెలుగు: ):తట్టు-రూబెల్ల వ్యాధి నివారణకు టీకా తీసుకోవడం ఒక్కటే మార్గమని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక అనంతరం నేషనల్ జీరో మీజిల్స్-రుబెల్లా ఎలిమినేషన్ క్యాంపెయిన్ కార్యక్రమం (2025-26)లో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ తట్టు-రూబెల్లా నివారణకు టీకా ఒక్కటే మార్గమన్నారు. 9 నెలల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు %వీ=-1, వీ=%-2 వ్యాక్సిన్ వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తట్టు-రూబెల్లా వ్యాధిని రూపుమాపేందుకు గాను నేషనల్ జీరో మీజిల్స్-రుబెల్లా ఎలిమినేషన్ క్యాంపెయిన్ ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అందుకు గాను 0-5 సం.ల పిల్లలకు తప్పనిసరిగా 3 టీకాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 0-5 సం.ల పిల్లలు 2,34,282 మంది ఉన్నారని అందులో (9-59నెలల) వారికి 27,540 మందికి, రెండవ టీకా 26,410 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. చాలా మంది రెండు టీకాలు మాత్రమే తీసుకొని ఆపేస్తున్నారని అలా కాకుండా మొత్తం మూడు టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అందుకు మొదటి విడత మే 26 నుండి 31 మే వరకు, రెండవ రౌండు 23వ తేది జూన్ నుండి 28 జూన్ వరకు, మూడవ రౌండు జూలై 21వ తేది నుండి జూలై 26వ తేది వరకూ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు జిల్లాలో ఉన్న చిన్నారులకు తప్పనిసరిగా టీకాలు అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. 2026వ సంవత్సరం లోపు తట్టు, రూబెల్లా వ్యాధిని నిర్మూలించాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ఈ మేరకు ఐసిడిఎస్, పంచాయితీ రాజ్, విద్యాశాఖ, రెవెన్యూ శాఖ తదితర లైన్ డిపార్ట్మెంట్లు సహకరించి మూడు విడుతలు గా జరిగే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.




### శీర్షిక: స్ఫూర్తిదాయకం



శ్రమను నమ్ముకున్న చీమ చిన్నదైనా,
ప్రణాళికతో భవిష్యత్తును గెలిచే గుణవంతమా!
గింజ గింజను సేకరించి, గూడు కాపాడుతూ,
కష్టంతో కలలను నిజం చేసే బుద్ధిమంతమా!
వర్షమైనా, వడగాలైనా భయమెరుగదు,
సంకల్పంతో సమస్యలను జయించే సాహసవంతమా!
చిన్న చీమ నీవు చూపే ఈ నీతితో,
మానవుడు నేర్చుకుంటాడు జీవన గీతమా!
చీమలా, నీ శ్రమలో చిరస్థాయి బలముంది,
పట్టుదలతో పర్వతమైనా జరిగే అదుతేముంది!
ఒక్కడైనా, సమూహమైనా, ఏకమై నడిచే తీరు,
ఐక్యతలో శక్తి ఉందని చూపే నీ నీరు!
అలసటెరుగని నీ పయనం పాఠమై నిలిచె,
సహనంతో సాధన చేస్తే ఫలితం తప్పదని తెలిపె!
ఓ చీమ, నీ జీవన గీతం మాకు సూర్తేదాయకం!
రచయిత: రాము కోలా, దెందుకూరు,
ఖమ్మం.: 9849001201.

# మట్టి మిద్దెల్లో నివాసం ఉంటున్న వారు జాగ్రత్త

### తాసిల్దార్ సుభద్ర ,ఎంపీడీవో సావిత్రి

దొర్నిపాడు మే 19 (పల్లె వెలుగు: ) గత రెండు మూడు రోజులుగా ఉరుములు, మెరుపులు పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్నందున గ్రామీణ ప్రాంతాలలో మట్టి మిద్దెల్లో నివాసం ఉండే వారు జాగ్రత్తగా ఉండాలని తాసిల్దార్ సుభద్ర ,ఎంపీడీవో సావిత్రిలు అన్నారు సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు ,ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాలుగు రోజులలో జిల్లా అంతట భారీ వర్షాలు కురుస్తాయి అని వాతావరణ శాఖ హెచ్చరించినందున ముందు జాగ్రత్త చర్యలో భాగంగా మట్టి మిద్దెల్లో ప్రజలు నివాసము ఉండరాదు నిద్రించ రాదని ప్రజలు తెలుసుకునేలా వారి ఇళ్లకు నోటీసులు అందజేయాలని వారికి సూచించమన్నారు, పురాతన మట్టి మిద్దెలు, శిథిలావస్థకు చేరుకున్న మట్టి మిద్దెల్లో ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు ఈ విషయమై గ్రామాల్లో దండోరా ,మైకుల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో వీఆర్వోలు కార్యాల సిబ్బంది పీఎస్ లు పాల్గొన్నారు



# హజ్ యాత్రికులకు ప్రభుత్వ ఏర్పాట్లు



**-రెండవ విడత లో 906 మంది హజ్ కు**

**-హైదరాబాద్ నుంచి మూడు విమానాల్లో జెడ్డా కు పయనం**

**-జెండా ఊపి ప్రారంభించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**-1630 మంది ఏపీ ప్రయాణికులకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి**

**అమరావతి. మే 19 . పల్లె వెలుగు: )**:ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్ర -2025 కు బయలుదేరే యాత్రికులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అత్యంత పగడ్బందీగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లను పూర్తి చేసి పర్యవేక్షిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.హైదరాబాద్ ఎంబార్కేషన్ సెంటర్ నుంచి రెండవ విడతలో 906 మంది ఏపీ ప్రయాణికులు సోమ, మంగళవారాల్లో మూడు విమానాలలో హజ్ యాత్రకు జెడ్డాకు వెళ్తున్నారు.హైదరాబాదులోని లకడికపూల్ సెంటర్లో ఉన్న షా ఫంక్షన్ ప్లాజాలో ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమాన్ని మైనారిటీ మంత్రిత్వ శాఖ, హజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.రెండవ విడత యాత్రకు బయలుదేరి వెళ్లే యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మైనారిటీ మంత్రిత్వ శాఖ సలహాదారుడు ఎంఏ షరీఫ్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష,హజ్ కమిటీ సభ్యులు, తదితరులు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రస్తుత ఏడాది పవిత్ర హజ్ యాత్రకు మొత్తం 1630 మంది యాత్రికులు వెళ్లడం జరుగుతున్నదని అన్నారు. ఇందులో 1170 మంది హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి, 451 మంది బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రం నుంచి, మిగిలిన 9 మంది ఇతర ఎంబార్కేషన్ కేంద్రాల నుంచి బయలుదేరడం జరుగుతున్నదని వెల్లడించారు.ఈనెల 19,20 వ తేదీలు సోమ,మంగళ వారాలలో మూడు విమానాల్లో మొత్తం 818 మంది హజ్ యాత్రికులు హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ కు వెళ్తున్నట్లు తెలిపారు.మరో 88 మంది యాత్రికులు ఈనెల 27 వ తేదీ చివరి విమానంలో హజ్ యాత్రకు వెళ్తున్నట్లు తెలిపారు.విజయవాడ ఎంబార్కేషన్ నుంచి కేవలం 72 మంది యాత్రికులు మాత్రమే తమ ఆప్షన్ ఇవ్వడం కారణంగా, సాంకేతిక కారణాల వలన, భారత విమానయాన శాఖ ద్వారా స్పెషల్ చార్టర్ ఫ్లైట్ వసతి కల్పించలేని పరిస్థితితులలో, హజ్ కమిటీ ఆఫ్ ఇండియా, ముంబై ఆ 72 మంది యాత్రికులను హైదరాబాద్ ఎంబార్కేషన్ నుండి బయలుదేరుటకు అనుమతించడం జరిగిందని పేర్కొన్నారు. గత నెలలో మొదటి విడతలో హజ్ యాత్రకు ఏపీ నుంచి 724 మంది యాత్రికులు హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాల నుండి పవిత్ర మక్కా, మదీనా పుణ్య క్షేత్రాలకు వెళ్లడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సురక్షితంగా, క్షేమంగా వారంతా చేరడం జరిగిందని మిగిలిన యాత్రికులకు కూడా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.ఏపీ హజ్ యాత్రికులకు సంబందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ఏలాంటి లోటు పాట్లు లేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ వెల్లడించారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, వ్యాక్సినేషన్ క్యాంపులు నిర్వహించడమైనదని, కరా?టక,తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు, ఆయా రాష్ట్రాల హజ్ కమిటీల తో, ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశాలు కూడా నిర్వహించి ఏర్పాట్లపై ప్రత్యేకంగా ద ృష్టి సారించామని తెలిపారు. పూర్తి సహకారాన్ని అందిస్తున్న తెలంగాణ, కరా?టక రాష్ట్ర ప్రభుత్వాలకు మంత్రి ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసర, ఆవశ్యకతలను బట్టి ఏర్పాట్ల ప్రక్రియ పూర్తి చేసి పర్యవేక్షిస్తున్నట్టు వెల్లడించారు. మన రాష్ట్రం నుండే నేరుగా



హజ్ కి వెళ్ళేందుకు ఏర్పాట్లు ఉంటే మరింత సౌలభ్యంగా ఉంటుందని ఒక యాత్రికురాలు కోరగా, విజయవాడ ఎంబార్కేషన్ కోరే ప్రతి హజ్ యాత్రికుడికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి తెలిపారు. మైనారిటీ మంత్రిత్వ శాఖ ప్రభుత్వ సలహాదారుడు ఏంఏ షరీఫ్ మాట్లాడుతూ హజ్ యాత్రికులను సాగనంపే ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.హజ్ యాత్ర ఆధ్యాత్మిక ప్రయాణం మాత్రమే కాదని,సమాజంలో శాంతి, సౌభ్రాత ృత్వం, సమానత్వాన్ని పెంపొందించే ముఖ్య సందేశమని పేర్కొన్నారు.హజ్ యాత్ర విజయవంతంగా సాగేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారులు, సిబ్బంది సహకారం అందిస్తారని, అందరూ అవసరమైన సహాయాన్ని పొంది యాత్రను దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ ఈవో గౌస్ పీర్, రెండు తెలుగు రాష్ట్రాల మైనార్టీ మంత్రిత్వ శాఖలు, హజ్ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...





**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 128 ఫిర్యాదులు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**

**కర్నూలు పల్లె వెలుగు:** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 128 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) కర్నూలు జోహారాపురం కు చెందిన శ్రీనివాసులు, క్రిష?గిరి గ్రామానికి చెందిన ఆవుల రామాంజనేయులు కలిసి 7 మంది నుండి మొత్తం సుమారు రూ. 10 లక్షల వరకు డబ్బులు తీసుకొని వెల్దుర్తి, చిట్యాల, సూదే పల్లె, అమకతాడు పాఠశాలల్లో అటెండర్లుగా , రికార్డ్ అసిస్టెంట్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో నకిలీ పత్రాలు స ృష్టించి మా పిల్లలకి ఉద్యోగాలు ఇప్పించి మభ్యపెట్టి 7 నెలలు పాఠశాలల్లో పని చేయించుకుని జీతాలు ఇవ్వకుండా, ఉద్యోగాలు ఇప్పించకుండా మోసం చేశారని డోన్ మండలం కు చెందిన ఎరుకల శేషన్న ఫిర్యాదు చేశారు. 2) ఓరకల్లు మండలం , కన్నమడకల గ్రామానికి చెందిన రామక ృష? అను వ్యాపారి 95 షేర్ల నకిలీ ఉల్లి విత్తనాలు ఇచ్చి పలువురు రైతులను మోసం చేశాడని , కడప జిల్లా , పెండ్లి మర్రి గ్రామానికి చెందిన నాగ మల్లారెడ్డి ఫిర్యాదు చేశారు. 3) ఇల్లు కట్టిస్తామని చెప్పి ఒక వ్యక్తి అడ్వాన్సుగా డబ్బులు తీసుకొని ఇంతవరకు ఇల్లు కట్టించకుండా మోసం చేస్తున్నాడని గూడూరు కు చెందిన యుగంధర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. 4) నా తమ్ముడు విరుపాక్షి తో కలిసి డబ్బులు అవసరం ఉందని బంగారు ఆభరణాలు తీసుకెళ్లి కర్నూలు %ఖీవంస ఝఅఎ ంవతీజఱఎవం జూతీఱజఖ్వ శ్రీఱఎౌవస% లో తాకట్టు పెట్టి లోన్ తీసుకున్నాము. తీసుకున్న అప్పు తిరిగి చెల్లించడానికి బ్యాంకు కు వెళ్ళినప్పుడు నాకు తెలియకుండానే మా బంగారు ఆభరణాలు రిలీజ్ చేసి ఇచ్చినట్లు తప్పుగా నమోదు చేసిన బ్యాంక్ అధికారుల మీద చర్యలు తీసుకుని నా బంగారు ఆభరణాలు తిరిగి ఇప్పి%శీ%చగలరని కర్నూల్ మండలం, నిడ్జూర్ గ్రామానికి చెందిన టి. నాగేశ్వర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. 5) నా తమ్ముళ్ళ పొలం దాటి పూర్వం నుండి నా పొలానికి రస్తా ఉంది. నా తమ్ముళ్లయిన శ్రీరాములు, రాముడు, నర్సింహులు నన్ను నా పోలానికి పోనీయకుండా రస్తా లేదంటూ అడ్డుపడుతున్నారని న్యాయం చేయాలని కర్నూలు మండలం, జి . సింగవరం గ్రామానికి చెందిన ఈ. మద్దిలేటి ఫిర్యాదు చేశారు. 6) మా కోడలు సంధ్య మమ్మల్ని సరిగా చూసుకోవడం లేదని ప్రవర్తనలో మార్పు వచ్చే విధంగా కౌన్సిలింగ్ చేయాలని గోనెగండ్ల మండలం, పెద్ద మర్రివీడు గ్రామానికి చెందిన కే. లక్ష్మణరావు ఫిర్యాదు చేశారు. 7)మా నుండి ఉల్లిపాయల సరుకు తీసుకున్న నంది ఆనియన్ ట్రేడర్స్ వారు మాకు డబ్బులు ఇవ్వడం లేదు . మార్కెట్ యార్డ్ లో దాదాపు 50 మంది కమీషన్ ఏజెంట్ల నుండి రూ. 1 కోటి 80 లక్షల రూపాయల ఉల్లిపాయల సరుకు తీసుకొని మాకు డబ్బులు ఇవ్వడం లేదు . డబ్బులు అడిగితే నష్టం వచ్చిందని మోసం చేయాలనే ఉద్దేశంతో మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని కర్నూల్ బుధవారం పేటకు చెందిన సాంబశివుడు ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, సీఐ లు పాల్గొన్నారు.

# కార్యకర్తల కృషి ఫలితమే కూటమి ప్రభుత్వం విజయం,

**పార్టీ కోసం పనిచేసిన నాయకులకునామినేటెడ్ పదవుల్లో చోటు,**

**కడపలో జరిగే మహానాడు విజయవంతం చేద్దాం,**

**శ్రీశైలం నియోజకవర్గం మహానాడులో ఎమ్మెల్యే బుడ్డ,**

**ఆత్మకూర్ మే 19 పల్లె వెలుగు:** కార్యకర్తలు చేసిన క ృషి ఫలితమే కూటమి ప్రభుత్వం విజయమని కష్టపడి పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు, సోమవారం శ్రీశైలం నియోజకవర్గం



తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుడ్డా ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు, అడుగు జాడల్లో నడుస్తూ 43 సంవత్సరాలుగా పార్టీ కోసం కార్యకర్తలు చేస్తున్న సేవలు మరువలేనివి అని అన్నారు, కార్యకర్తల సంక్షేమ అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గౌరవాన్ని ఇస్తూ సము చిత స్థానం కల్పిస్తామని అన్నారు, కార్యకర్తల బలంతోనే ప్రభుత్వం పార్టీ బలోపేతం అభివ ృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా ముందుకు సాగుతుందని అన్నారు, ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల్లోనే అనేక అభివ ృద్ధి పనులు చేశామని అన్నారు, ప్రధానంగా శ్రీశైలం నియోజకవర్గం లో కోట్లాది రూపాయలతో అభివ ృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు, కష్టపడి చేసిన కార్యకర్తలకు నాయకులకు పార్టీ నామినేటెడ్ పదవుల్లో చోటు కల్పిస్తామని అన్నారు, నూతన మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు బాధ్యతాయుతంగా పార్టీ కోసం పని చేయాలన్నారు, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ ప్రతిష్టతకు క ృషి చేయాలన్నారు, ఇది ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు, ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం లోని టిడిపి నాయకులు మహిళలు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# 22 హనుమాన్ జయంతి వేడుకలు



**జూపాడుబంగ్లా మే 19 పల్లె వెలుగు: )** మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో

ఈ నెల 22న హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన బ్యానరును స్థానిక భక్త మండలితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని ఉదయం శ్రీఆంజనేయ స్వామివారి మూల మూర్తులకు అభిషేకం, సింధూరాభిషేకం, ఆకుపూజ, విశేషార్చనలు, హనుమాన్ ఛాలీసా పారాయణం, భజనలు, సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర గ్రామంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొచాలోకేశ్వర రెడ్డి, మండ్ల.పాల రాముడు అర్చకులు జితేంద్ర, కె. జనార్దన్ రెడ్డి, కె. బాబురెడ్డి, కె.దివాకర్ రెడ్డి, మందడి సుబ్బారెడ్డి, వెంకటస్వామి, ఓ వెంకటరమణ, టి.వెంకటేశ్వర్లు, డిబాబు, పవన్, శేఖర్, కురువ శేషన్న, శ్రీ వేణుగోపాల స్వామి సేవా సమితి మరియు శ్రీ సీతారామాంజనేయ స్వామి భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందాపురం బ్రిడ్జిని నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడండి



**పాములపాడు మే 19 (పల్లె వెలుగు: -:** మండల పరిధిలోని ఆనందపురం బ్రిడ్జిని నిర్మించి దళిత ప్రజల ప్రాణాలు కాపాడాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు అన్నారు పాములపాడు మండలంలో ఎమ్మార్వో ఆఫీసులో జరిగే స్పందన కార్యక్రమంలో ఎమ్మార్వో సుభద్రమ్మ గారికి వినతి పత్రం సమర్పిస్తూ ఈ సందర్భంగా డివిఎంసి మెంబర్ నాగరాజు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పాములపాడు మండలం ఆనందపురం గ్రామం దగ్గర కేసీ కెనాల్ పై బ్రిడ్జి బ్రిటిష్ కాలం నాటిదని ఆ బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని వర్షాలు పడితే కూలిపోతుందని ఆయన అన్నారు. గ్రామ దళిత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని కర్నూల్ నుండి కడప వరకు ఉన్న వారాధులు చాలా ఉండేవని అయితే వైయస్సార్ ప్రభుత్వం ప్రభుత్వంలో పని చేసే నాయకుల గ్రామాల దగ్గర ఉన్న వారాదులను నిర్మించింది కానీ దళిత ప్రజలు నివసిస్తున్న ఆనందపురం గ్రామానికి మాత్రం బ్రిటిష్ కాలం నాటి వారదే ఉందని ఆయన అన్నారు. ఈ బ్రిడ్జిపై రైతులు రైతు కూలీలు జూటూరు ఆనందపురం వ్యవసాయ పనుల నిమిత్తం నిరంతరం తిరుగుతూ ఉంటారని కర్నూలు టు కడప వరకు ఉన్న వారధుల స్థానంలో కొత్త బ్రిడ్జిలు నిర్మించిన దళిత ప్రజలు నివసించే ఆనందపురం గ్రామానికి బ్రిడ్జి ఎందుకు నిర్మించలేదని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గతంలో బ్రిడ్జి నిర్మించడానికి దిమ్మెలు వేసిన కాంట్రాక్టర్ పైచర్యలు తీసుకొని వెంటనే గతంలో వేసిన దిమ్మెలపైస్లాప్ వేసి కొత్త బ్రిడ్జి నిర్మించాలని ఆయన అధికారులు కోరారు

## రావు బహదూర్ బిపి శేషారెడ్డి 139 వ జయంతి.



**బేతంచెర్ల మే 19 ( పల్లె వెలుగు: ).** బేతంచెర్ల మండల ప్రజలకు అన్ని విధాలా పాటుపడిన కీర్తి శేషులు బిపి శేషారెడ్డి 139 వ జయంతి సందర్భంగా,బేతంచెర్ల పట్టణంలోని శేషారెడ్డి సర్కిల్ సెంటర్ లోఉన్న బిపి శేషారెడ్డి కాంస్య విగ్రహానికి బుగ్గన కుటుంబీకులు, వైఎస్ఆర్సిపి మండల స్థాయినాయకులు కార్యకర్తలు కలిసి పూల మాలలు వేసి సంబరాలు జరుపుకున్నారు. మాజీ మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి, బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయితి చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, బాబురెడ్డి, గూని నాగ రాజు ఖాజా హుసేన్ ముర్తుజా వలిలు మాట్లాడుతూ బేతంచెర్లలో ప్రజా శ్రేయస్సు కొరకు మన దేశానికి స్వాతంత్ర్యం రాక ముందే ఆస్పత్రులు, బడులు, గుడులు ఏర్పాటు గావించిన మహెూన్నత్తుడు బిపి శేషారెడ్డి అని అన్నారు. బిపి శేషారెడ్డి సేవలను గుర్తించిన బ్రిటిష్ ప్రభుత్వం వారితో,శేషారెడ్డికి రావు బహదూర్ బిరుదును పొందారని అన్నారు.ఆయన చేసిన ప్రజాసేవను మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీలు, వార్డు కౌన్సిలర్లు, గ్రామాల సర్పంచులు, వైసిపి మండల, పట్టణ నాయకులు ప్రజలు ఈ జయంతి వేడుకలలో పాల్గొన్నారు.

## మండ్లేము గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్

**అసాంఘిక,సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి**


**నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాలు,**

**అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృతంగా దాడులు**

**హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**

**జూపాడుబంగ్లా మే 19 పల్లె వెలుగు:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా %ఖూా% ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ సూచనలతో జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని మండ్లెం గ్రామంలో నేటి తెల్లవారుజామున నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జూపాడుబంగ్లా సబ్ ఇన్స్పెక్టర్ మరియు స్థానిక పోలీసులు %ఌ=ౌ% సిబ్బంది సహకారంతో కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సంధర్భంగా జూపాడుబంగ్లా సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాలను నివారించడమే లక్ష్యంగా మరియు గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది బ ృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి అక్రమ మద్యం 30 క్వార్టర్ బాటిళ్లను సీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.



# ఉద్యోగం అందుకోవడం కాదు..! ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలి







## జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి ఎస్. సవిత జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలతో కలిసి పీ%4 స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**కడపచీఫ్ బ్యూరో, మే 19 :పల్లె వెలుగు:** నేటి యువత ఉద్యోగం అందుకునే స్థాయి నుండి ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. సోమవారం కడప ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో ఏర్పాటు కానున్న "స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్" నిర్మాణానికి జిల్లా ఇంచార్జి మంత్రి సవిత భూమి పూజ, శంఖుస్థాపన చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క ృష? చైతన్య రెడ్డి, తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి, జేసీ అదితిసింగ్ పాల్గొన్నారు.

ఈ సందరరేగా మంత్రి సవిత మాట్లాడుతూ... అభివ ృద్ధి అంటేనే ప్రతి ఒక్కరికీ గుర్తొచ్చేది చంద్రబాబు నాయుడు అన్నారు. ఆశించే స్థాయి నుండి శాశించే స్థాయికి ఎదగాలంటే ప్రతిఇంటి నుండి ఒక స్టార్ట్ అప్ ఎదగాలనే ఆయన ఆలోచన ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. ఇలాంటి స్టార్ట్ ఆప్ కడప కార్యక్రమాన్ని మన జిల్లాలో ప్రప్రథమంగా ఏర్పాటు కావడం మన అద ృష్టం అన్నారు. అధునాతన సదుపాయాలతో అన్ని రకాల మౌలిక వసతులతో రూపుదిద్దుకోనున్న కడప స్టార్ట్ అప్ కేంద్రం.. యువ స్టార్టప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థల అభివ ృద్ధికి పునాది వేస్తూ, కడపను వ్యాపార అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దేశగా కీలక పాత్ర పోషించనుందన్నారు. దేశ, విదేశాల్లో స్థిరపడిన కడప జిల్లా వాసుల సహకారంతో, వారిని అనుసంధానం చేసుకుని ఈ స్టార్ట్ అప్ హబ్ ను ముందుకు తీసుకువెళ్తామన్నారు. 25,000 చదరపు అడుగుల విస్తీర?ంలో %+%ం3 అంతస్తులతో, పిఈబి టెక్నాలజీ ఆధారంగా ఈ స్టార్ట్ అప్ కేంద్ర భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.

స్టార్టప్ కడప కేంద్రం యువతలో నైపుణ్యాలను పెంపొందిస్తూ, నూతన ఆవిష్కరణను ప్రోత్సహించడమే కాక, ఆలోచనలను అభివ ృద్ధి చెందిన వ్యాపారాల వరకు అన్ని దశల్లో స్టార్టప్‌లకు మద్దతు అందించే లక్ష్యంతో ముందుకెళు ్తందన్నారు. ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, వ ృత్తిపరమైన వర్క్‌స్పేస్‌లు, సహకార వాతావరణం వంటి అంశాలతో యువతకు అవసరమైన అన్ని వనరులు ఈ కేంద్రం అందించనుందన్నారు. రాయలసీమ జిల్లాల్లోని యువత స్టార్ట్ అప్ కడప సెంటర్ ద్వారా రాష్ట్ర.ప్రభుత్వం అందించే సేవలను సద్వినియోగం చేసుకుని.. వారి కుటుంబాల ఆర్థిక పురోభివ ృద్ధికి తోడ్పడాలన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. అత్యాధునిక వసతులతో రూ. 10 కోట్లు అంచనా వ్యయంతో ఈ స్టార్ట్ అప్ సెంటర్ నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందుకు గాను స్థానిక షిర్డీసాయి ఏక్ట్రికల్స్ రూ.4 కోట్లు విరాళం అందించిందన్నారు. "స్టార్టప్ కడప" కేవలం ఒక భవనం మాత్రమే కాదని.. ఇది యువత కలలకు రూపురేఖలు ఇచ్చే వేదిక అన్నారు. ఆవిష్కరణ, ఆధునికత, అభివ ృద్ధికి దిక్సూచిగా ఇది నిలవనుందన్నారు. కడపను పారిశ్రామిక, సాంకేతిక దిశలో ముందుకు నడిపించేందుకు ఇది ఒక మంచి విజ్ఞాన, ఉద్యోగ, ఉపాధి వనరుగా ఉపయోగపడనుందన్నారు. కడప జిల్లా ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరిచే దిశగా.. ఈ పీ-4 స్టార్ట్ అప్ ఎంటర్ప్రెన్యూషిప్ పని చేస్తుందన్నారు. ఈ సందరరేగా ఆయన.. నిర్మాణ ప్రాజెక్ట్ కు సంబంధించిన వివరాలను బిల్డింగ్ నమూనా మ్యాపు ద్వారా క్షుణ?ంగా మంత్రికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి మాట్లాడుతూ... రాయలసీమ ప్రాంత నడిబొడ్డున ఉన్న కడప నగరంలో రూపుదిద్దుకుంటున్న పీ-4 స్టార్ట్ అప్ కడప భవన నిర్మాణం భవిష్యత్తులో యువతకు గొప్ప ఉపాధి వనరుగా మరనుందన్నారు. సాంకేతిక విద్యా నైపుణ్యం ఉన్న ప్రతి విద్యార్థి, యువతకు ఎంతో ఉపయోగకరం అన్నారు. ప్రతి ప్రాంతం ఆర్థికంగా అభివ ృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క ృష? చైతన్య రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఇంటి నుండి ఒక ఎంటర్ప్రెన్యూషిప్ ను తీసుకురావాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలు.. నేటి యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేయనుందన్నారు. ఎంటర్ప్రెన్యూషిప్ ఎకో సిస్టమ్ ను అభివ ృద్ధి చేయడం అభినందనీయం అన్నారు. జేసీ అదితిసింగ్ మాట్లాడుతూ... పారిశ్రామిక ప్రగతికి, యువతలో నూతన ఆవిష్క ృత పటిమను, ప్రాంతీయ ఆర్థికాభివ ృద్ధికి దోహదపడేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించబడిన "స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్" మన జిల్లా యువతకు చేరువలో రూపుదిద్దుకోవడం అద ృష్టకరమైన, ఆనందదాయకమైన విషయం అన్నారు. తెదేపా.పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... కడపలో స్టార్ట్ అప్ సెంటర్ ద్వారా.. స్థానిక యువతలో ఉన్న స ృజనాత్మకతను వెలికితీసి.. వారి ఆలోచనలకు సరికొత్త రూపం కల్పిస్తూ ఎంటర్ప్రెన్యూషిప్ అవకాశాలు కల్పించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సరికొత్త ఆలోచనలకు కడప నగరం వేదిక కావడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, పీఆర్, బీసీ సంక్షేమ శాఖ, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తలకు రుణపడి ఉన్నాం





## -ఎన్ఎమ్డి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. మే 19 . పల్లె వెలుగు: ):**నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు రుణపడి ఉన్నాం,24గంటలు అందుబాటులోనుంటూ వారి సమస్యలను పరిష్కరిస్తాం అని ఎన్ఎమ్డి ఫిరోజ్ అన్నారు.మాజీ సండే ఎమ్మెల్యే నెలకు ఒకరోజు ఆదివారం మాత్రమే నంద్యాలకు వచ్చి కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.ఈ నెల 27,28,29న కడప నగరంలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి నంద్యాల నుండి వేలాదిగా తరలివెళ్లి విజయవంతం చేద్దాం- ఎన్ఎమ్డి ఫిరోజ్, ప్రధాన కార్యదర్శి,తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎమ్డి ఫిరోజ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయం ఆవరణలోనంద్యాల నియోజకవర్గ మహానాడు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందరరేగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎమ్డి ఫిరోజ్ మాట్లాడుతూ కార్యకర్తల సమిష్టి క ృషితోనే తెలుగుదేశం పార్టీ నంద్యాలలో భారీ మెజారిటీతో టిడిపి జెండాను ఎగరవేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిరావేం నుండి రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్ గారు 43ఏళ్లుగా పార్టీకి అంకితమై సేవలందిస్తున్నారని అన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా అర్ధరాత్రి అపరాత్రి అని తేడాలు చూడకుండా 24 గంటలు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తున్నామన్నారు.మాజీ సండే ఎమ్మెల్యే ఆదివారం నంద్యాలకు వచ్చి ఒక రెండు పెళ్లిళ్లకు హాజరై,ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి తమ నాయకుల పై బురద చల్లి తిరిగి తమ వ్యాపారాలు హైదరాబాద్ నగరానికి వెళ్లిపోయారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆదివారమే, ప్రతిపక్షంలోను న్న ఆదివారమే నంద్యాల ప్రజలకు దర్శనం ఇచ్చి కనీస పరిజ్ఞానం లేని మన మాజీ సండే ఎమ్మెల్యే కు కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేసే స్థాయి లేదన్నారు.అదే విధంగా రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ సంక్షేమ పథకాలను ప్రారంభించి లబ్ధిదారులకు కుల మతాలకతీతంగా రాజకీయాలకతీతంగా లబ్ధిదారులకు పంపిణి చేయడం జరుగుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్ నాయకత్వంలో గతంలో కుంటుపడిన అభివ ృద్ధిని పరుగులు పెట్టించి నిర?యాలను అన్ని విధాలుగా అభివ ృద్ధి చేసి తీరుతామని ఈ సందరరేగా తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన శుభ సందరరేగా రాయలసీమ ప్రాంతంలోని కడప నగరంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరిగే మహానాడు సభలకు నంద్యాల జిల్లా ప్రజలు వేలాదిగా తరిలివెళ్లి ఈ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అదే విధంగా నంద్యాల నాయకులు మరియు కార్యకర్తల ఆమోదం మేరకు వివిధ అభివ ృద్ధి కార్యక్రమాలు చెప్పట్టి నంద్యాలను వేగంగా అభివ ృద్ధి చెయ్యాలని తీర్మానాలు చేసి జిల్లా కమిటీకి అందజేయడం జరిగింది.అనంతరం ఫిరోజ్ చేతులమీదుగా నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులందరికి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి,ఏపి సీడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి,మాజీ ఎమ్మెల్యే భూమా బ్రాహ్మనంద రెడ్డి,మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, నంద్యాల తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ , కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు అడ్వకేట్ రామచంద్ర రావు, అవీఆర్ ప్రసాద్, జిల్లెల్ల శ్రీరాములు సాగునీటి వినియోగదారుల సంఘం చైర్మన్ ఇలియాస్, డాక్టర్ బాబన్, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ రెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి, నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్లు మాబు వలి, నాగార్జున, శ్రీదేవి, లీగల్ సెల్ నాయకులు బాబు పాల్గొన్నారు.

# శ్రీరామక్రిష్ణ డిగ్రీ కళాశాల అకడమిక్ బ్యాచ్ డిగ్రీ పరీక్షా ఫలితాల విడుదల





**నంద్యాల ప్రతినిధి. మే 19 . (పల్లె వెలుగు: ):**స్థానిక శ్రీ రామక ృష? డిగ్రీ కళాశాలలో సోమవారం 2022-25 వ అకడమిక్ బ్యాచ్ డిగ్రీ పరీక్ష ఫలితాల ను కళాశాల అధినేత రామక ృషా?రెడ్డి మరియు రాయలసీమ విశ్వవిద్యాలయము, కర్నూల్ వారు అప్పాయింట్ చేసిన కళాశాల అకడమిక్ అబ్సర్వర్ నాయక్ విడుదల చేసారు. ఈ సందరమేుగా వారు మాట్లాడుతూ డిగ్రీ త ృతీయ సంవత్సర పరీక్షలను 629 మంది విద్యార్థులు హాజరవ్వగా అందులో 540 మంది విద్యార్థులు ఉత్తీరు?లయ్యారని వారిలో 134 మంది డిస్టి%శీ%క్షన్, 337 మంది ప్రథమ శ్రేణిలో మరియు 69 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీరు?లై నారని అలాగే కళాశాల 85.85 శాతం ఉత్తీర?త నమోదైనట్లు తెలియచేసారు. ఈ సంవత్సరం కళాశాల ఓవరాల్ టాపర్స్ గా ప్రథమస్థానము లో సంజీవ లహరి (94.17%), రెండవ స్థానము లో షేక్ బిజాన్ (89.63), మూడవ స్థానములో సయ్యద్ ఫరీద (89.45%) నిలిచారని, వారికి కళాశాల అధినేత రామక ృషా?రెడ్డి మరియు రాయలసీమ యునివర్సిటీ రెక్టార్ నాయక్ అభినందనలు తెలియచేశారు. రాయలసీమ యునివర్సిటీ రెక్టార్ నాయక్ మాట్లాడుతూ గత 4 దశాబ్దాలకు పైగా శ్రీ రామక్రిష? డిగ్రీ కళాశాల, నంద్యాల అత్యున్నత ఫలితాలు సాధిస్తూ ఉన్నదని దానికి కళాశాల చైర్మన్ రామక్రిష? రెడ్డి అంకిత భావమే కారణమని దానికి వారిని అభినందిస్తూ అదే విధముగా కళాశాల అధ్యాపక బ ృందాన్ని అభినందించడం జరిగింది.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## తహసీల్దార్ భారతి



**ప్యాపిలి, మే 19.( పల్లె వెలుగు: ) :** ఇటీవల భారీ వర్షాలు కురుస్తున్న ద ృష్ట్యా, ప్రజలందరూ అప్రమత్తం గా ఉండాలని తహసీల్దార్ భారతి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు సూచనలు తెలియజేస్తూ.. భారీ వర్షం కురుస్తున్నపుడు అత్యవసర పరిస్థితులలో తప్ప ప్రజలు బయటకు వెళ్లకూడదని, మరియు మట్టి మిద్దెలలో నివసిస్తున్నవారు, శిథిలావస్థకు వచ్చిన నిర్మాణాలలో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని,వర్షాల కారణంగా ఏవైనా ప్రమాదాలు సంభవించినా లేదా సహాయ సూచనలు అవసరమైనా, తహశీల్దార్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన కంట్రోల్ రూమ్ నంబర్లు 9493765224, 9701853981,7702029878 లను సంప్రదించాలని,ప్రజలంతా అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ సూచనలను పాటించాలని తెలిపారు.

# ఉత్తమ పార్లమెంటిరియన్ పుచ్చల పల్లి సుందరయ్య 40 వ వర్ధంతి.

### పేదల ఆశాజ్యోతి సుందరయ్యకు నివాళులు -ఎపి.రైతు సంఘం



**బేతంచెర్ల మే 19 (పల్లె వెలుగు: ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామం లో పుచ్చల పల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమానికి రైతు సంఘం గ్రామ కమిటి అధ్యక్షులు నీలి రాంబాబు అధ్యక్షత వహించారు. రైతు సంఘం మండల కార్యదర్శి పి రామ మోహన్,గౌరవ అధ్యక్షులు ఎన్ కిష్టన్న స్థానిక మలేరియా డాక్టర్ గురుస్వామి,యామ సాని ఈశ్వర రెడ్డిలు కామ్రేడ్ పుచ్చల పల్లె సుందయ్య చిత్రపటానికి పూల మాల వేసి, ఆయన చేసిన సేవలను కొనియాడారు రైతుసంఘం నాయకులు రైతులు సుందరయ్యకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు హాజరయ్యారు. సుబ్బారాయుడు, రామ మోహన్,కిష్టన్న, డాక్టర్ గురుస్వామిలు మాట్లాడుతూ,నేటి తరం కర్షక,కార్మిక,తాడిత, పీడిత ప్రజలకు, పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శమని, ఆయన ఆశయ సాధనకు మనమంతా క ృషి చేయాలన్నారు. ఉత్తమ పార్లమెంటిరియన్ గా అందరికీ ఆదర్శ ప్రాయుడు కామ్రేడ్ సుందరయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సుందరయ్య త్యాగాలు మరువలేనివని అన్నారు. పోరాటల దీరుడు సుందరయ్య అని అన్నారు. సుందరయ్య పేదల కోసం తన జీవితంలోని చివరి క్షణాల వరకు పోరాడిన వ్యక్తి అని, దేశంలో మార్క్సిజం, లేనినిజమే పేద ప్రజలకు న్యాయం చేస్తుందని బలంగా నమ్మి, కమ్యూనిస్టు పార్టీలో చేరి పోరు బాటలో నడిచారన్నారు.భూస్వాముల ఆరాచకాలకు ఎదురోడ్డీ దున్నేవాడిదే భూమి అని నినాదన్నిచ్చి, వేల ఎకరాలను పేదలకు పంచిన మహెూన్నత వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. నెల్లూరు నుంచి సిపిఎం పార్టీ తరపున పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికై, జిల్లా ప్రజలకు నిస్వార్థ సేవలు అందించారన్నారు.13 సంవత్సరాల వయసులోనే గాంధీజీ పిలుపుతో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని సుందరయ్య జైలు జీవితం అనుభవించారని, తన ఆస్తి మొత్తం పేద ప్రజలకు పంచిన మహానీయుడని వారు అన్నారు. పార్లమెంట్ లో మొదటి ప్రతిపక్ష నాయకుడిగా ఉండి సైకిల్ పై వెళ్లేవారని, ఆయన ప్రసంగాలు, ఆచరణ నేటి తరానికి సూార్తిగా ఉన్నాయని కొనియాడారు. సుందరయ్య చూపిన బాటలో నేటి యువత నడవాలని, ప్రజల ఉద్యమాల లోకి వచ్చి,తమ హక్కులను కాపాడుకోవాలని, అదే ఆయనకు అర్పించే నివాళులు అవుతుందని అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు క ృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్ల హుసేని, మాబు,వెంకటసుబ్బయ్య లక్ష్మన్న,నాగరాజు,రైతులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి బాలుడు మృతి



**ప్యాపిలి, మే 19.( పల్లె వెలుగు: ) :** ఈతకు వెళ్లి బాలుడు మ ృతి చెందిన ఘటన మండల పరిధిలోని ఎస్ రంగాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రామాంజనేయులు,సునీత లకు నలుగురు సంతానం. కాగా ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు చరణ్. సోమవారం తమ తోటలోని నీళ్ల ట్యాంక్ లో ఈత నేర్చుకోవడానికి వెళ్లిన చరణ్ ( 10 ) ప్రమాదవశాత్తు మునిగిపోయి మ ృతిచెందాడు.తమ ఒక్కగానొక్క కుమారుడు మ ృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి. తమ కుమారుడు ఇంటిపనుల్లో తల్లిదండ్రులకు చేదోడువాదోడు గా ఉంటూ, చదువులోనూ చురుకుగా ఉండేవాడని ఆవేదన వ్యక్తం చేశారు.అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు మ ృతి చెందడంతో ఆ కుటుంబం లో విషాదఛాయలు అలుముకున్నాయి.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వనపడితే ప్రయాణం కష్టమే



**సి.బెళగల్ పల్లె వెలుగు: మే 19** సి బెళగల్ మండలంలోని రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి రహదారులన్నీ బురదమయమయ్యాయి. చినుకు పడటం వల్ల చిత్తడిగా మారిపోయాయి. దీంతో గ్రామస్థులు, వాహన చోదకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గూడూరు నుంచి ఎమ్మిగనూరు వెళ్లే ప్రధాన రహదారి, రోడ్డుపై వర్షపు నీరు నిలబడటంతో ప్రయాణం చేయలేక పోతున్నారు. కమ్మదహాలు దైవం దీన్నే తిమ్మాపురం ఎమ్మిగనూరుకు వెళ్లే రహదారి అధ్వానంగా మారిపోయాయి. గూడూరు నుండి వెళ్లే ప్రధాన ఆర్అండ్‌బీ రహదారి రోతగా తయారైంది. కనీసం పంచాయతీ అధికారులు గానీ, మండల స్థాయి అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

# వడ్డరులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



**నంద్యాల ప్రతినిధి. మే 19 . పల్లె వెలుగు: ):** వడ్డరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని%ఎ%ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ విలేకరులతో మాట్లాడుతూ సోమవారం సంఘం కార్యాలయంలో డిమాండ్ చేశారు .సూర్యవంశం వడియా రాజుల క్రీస్తు శిఖరం 1434 నుంచి 1541 వరకు పాలన గురించి చలనచిత్ర ద ృశ్యా0 ప్రదరించబడింది వడ్డెర్ల జీవన స్థితిగతులు ప్రభుత్వాల సహకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర్ల ఆర్థిక సామాజిక విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలు ఆంధ్ర రాష్ట్రంలో వడ్డరులను ఎస్టీ లో చేర్చడానికి కార్యాచరణ ప్రణాళిక వడ్డెర కార్పొరేషన్ 500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని అన్నారు మైనింగ్ గనులు వడ్డెర్లకు 25 శాతం రిజర్వేషన్ చేయాలని కాంట్రాక్టు వర్కులు 15 నామినేషన్ పద్ధతిన డిపాజిట్ లేకుండా కేటాయించాలని అన్నారు రాయలసీమలోని వడ్డెర్లందరూ సమావేశం కావడానికి ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు.

# గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

## గిరిజనుల భూముల్లో అక్రమంగా గ్రీన్ కో యాజమాన్యం సోలార్ లో భూములు కోల్పోయిన రైతుల ఆవేదన

నంద్యాల (ప్రతినిధి. మే 19 .పల్లె వెలుగు ):సోలార్ లో భూములు కోల్పోయిన గిరిజన రైతులకు పరిహారం చెల్లించాలంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ మేరకు సోమవారం నంద్యాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎల్కే తాండ రైతులతో కలిసి జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రైతులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా గడివేముల మండలం ఎల్కే తండా గ్రామంలో 1972 లో గిరిజన రైతులకు మజర గ్రామమైన చనకపల్లె పొలిమేర సర్వే నంబర్ 795 797 802 సర్వేలో ప్రభుత్వం పట్టా మంజూరు చేశారు. వన్ బి అడంగల్ పట్టా పాస్ పుస్తకాలు అన్ని రైతుల పేరు మీదే ఉన్నాయి అప్పటి నుండి గిరిజనుల తాత ముత్తాతల కాలం నుండి భూములను వ్యవసాయం చేసుకుంటూ సాగు చేసుకుంటు ఆ భూమి మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు. 2023 సంవత్సరంలో గ్రీన్ కో ప్రాజెక్ట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి సంస్థకి అప్పటి తాసిల్దార్ శ్రీనివాసులు గిరిజన రైతుల పొలాలను సోలార్ కంపెనీ వాళ్లకు అప్పగించడం జరిగింది. 2023 నుండి ఇప్పటిదాకా రైతులకు ఎలాంటి పరిహారం ఇవ్వకపోగా వారి పైన దౌర్జన్యాలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రైతుల అనుమతి లేకుండా మా పేర్ల మీద ఉన్న 25 ఎకరాల భూమిని గ్రీన్ కో కంపెనీ వాళ్ళ పేరుమీద మార్చుకున్నారు. ఇదేమిటని అధికారులను ప్రశ్నిస్తే దిక్కున చోట చెప్పుకోండి అంటూ గడివేముల తాసిల్దార్ వ్యవహరిస్తున్నారన్నారు. దిక్కుతోచక హైకోర్టును ఆశ్రయించారు. పట్టా పాస్ బుక్కు వన్ %దీ% అడంగల్ పరిగణలోకి తీసుకున్న హైకోర్టు గిరిజనుల భూమి మీద ఎలాంటి నిర్మాణాలు, కట్టడాలు, పనులు చేయొద్దని నిలుపుదల చేయాలంటూ హైకోర్టు స్టే ఆర్డర్ %బొ చీ: 3018/2025.బొ చీ%: 9712/2025 ఇచ్చి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినా కోర్టు ఉత్తర్వులను లెక్కచేయకుండా ధిక్కరిస్తూ పొలాల్లో దిగి సోలార్ పనులు సాగిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. హైకోర్టు ఉత్తర్వులతో మాకు పని లేదంటూ సోలార్ యజమాన్యం, అధికారులు ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఎలాగైనా మాకు న్యాయం చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ ను పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేశామన్నారు. 8 మంది రైతులు 25 ఎకరాల వ్యవసాయ భూమిని దౌర్జన్యంగా వారి పేరిట ఆన్లైన్లో ఎక్కించుకొని మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని గిరిజనులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గిరిజన రైతులు మొరపెట్టుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కేతాండ రైతులు ఉన్నారు



# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కలలుగన్న సమసమాజ స్థాపనకై ప్రతి ఒక్కరూ పాటుపడాలి




నంద్యాల (ప్రతినిధి. మే 19 . పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలో కామ్రేడ్. పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి సభ లో పాల్గొని సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ సుందరయ్య గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వర్ధంతి సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి. నరసింహ, కె. మహమ్మద్ గౌస్, పి. వెంకటలింగం, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కమిటీ సభ్యులు మౌలాలి, భాస్కరాచారి, జైలాన్ తో పాటు ప్రజాసంఘాల నాయకులు సుబ్బారావు, శివలింగం,రామాంజనేయులు, బాలదుర్గన్న సునీత, షమీమ్, లలితమ్మ, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ వర్ధంతి సభకు పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహులు అధ్యక్షత వహించగా అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు లు మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారు సుందరరామిరెడ్డిగా పుట్టి సమాజంలో ఉన్న అణగారిన వర్గాలకు అందరి అభివృద్ధికై పాటుపడి సుందరయ్యగా పేరు మార్చుకుని, స్వాతంత్ర ఉద్యమంలో సంపూర? స్వాతంత్రం కావాలని నినాదాన్ని ఇచ్చి బ్రిటిష్ వారి నుండి ప్రభుత్వం చేతులు మారుతుంది తప్ప పేద ప్రజల స్థితిగతులు అభివృద్ధికై ప్రభుత్వ పాలన సాగడం లేదని పోరాడటమే సంపూర? స్వాతంత్రాన్ని తీసుకురాగలమని, ప్రభుత్వాలను మార్చగలమని ప్రజలకు పిలుపునిచ్చిన గొప్ప మేధావి పుచ్చలపల్లి సుందరయ్య గారని, లోక్సభలో మొట్టమొదటి ప్రతిపక్షనేతగా, ఉత్తమ పార్లమెంటేరియన్ గా దేశంలో ఉన్న వారందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం సొంత ఆస్తులను మొత్తం దానం చేసిన మహోన్నతుడని, అయన కలలుగన్న సమసమాజ స్థాపనకై ప్రతి ఒక్క పార్టీ సభ్యుడు నడుం బిగించి పోరాటాలకు సిద్ధం కావాలని, సమాజ మార్పులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రస్తుతమున్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికులకు రైతులకు ప్రజలకు అనేక ఇబ్బందులను కలిగించేలా పాలన సాగిస్తుందని ఈ దేశంలో ఉన్న ప్రజలందరికీ అన్ని సమపాల్లో దొరికినప్పుడు మాత్రమే సమాజం అభివృద్ధి చెందుతుందని అటువంటి సమాజం రావాలంటే ప్రస్తుతం ఉన్న సమాజాన్ని మార్చక తప్పదని భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కమిటీ సుందరయ్య గారు కలలుగన్న సోషలిస్టు రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషిచేసి పోరాటానికి సిద్ధమై సిపిఎం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వాడ వాడలా వీధిలో ప్రజాసంఘాలు నిర్మించి సమస్యల సాధనకై కృషిచేసి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేయడమే పనిగా పార్టీ కార్యకర్త సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# యోగి వేమన యూనివర్సిటీ కి రెగ్యులర్ వి.సి. ని నియమించాలి

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 19 యోగి వేమన యూనివర్సిటీలో ఉన్న సీనియర్ అధికారులను ఇన్చార్జి వైస్ ఛాన్స్ లర్ గా నియమించాలి : ఏ ఐ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ డిమాండ్ యోగి వేమన యూనివర్సిటీ కి రెగ్యులర్ వైస్ ఛాన్స్ లర్ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యోగి వేమన యూనివర్సిటీ పరిధిలోని సమస్యలను పరిష్కరించడానికి అధికారి లేకుండా పోయారని వెంటనే యోగి వేమన యూనివర్సిటీకి రెగ్యులర్ వైస్ ఛాన్స్ లర్ ను, లేదా యోగి వేమన యూనివర్సిటీలో సీనియర్ అధికారులు ఇన్చార్జి వైస్ ఛాన్స్ లర్ గా నియమించి, విద్యార్థుల యొక్క సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ డిమాండ్ చేశారు. సోమవారం పొద్దుటూరు నగరంలోని జిల్లా కార్యాలయం ముందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... యోగి వేమన యూనివర్సిటీ కి గత కొన్ని నెలలుగా ఛాన్సలర్ లేకపోవడంతో సమస్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని, విక్రమ్ సింహపురి యూనివర్సిటీ కి రెగ్యులర్ వైస్ ఛాన్సర్ గా ఉన్న అల్లం శ్రీనివాసులు ని ప్రభుత్వం యోగి వేమన యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్స్ లర్ గా నియమించడం వల్ల కేవలం పది రోజులకు ఒకసారి మాత్రమే యూనివర్సిటీకి వచ్చి ఏదైనా ఫైలు మీద సంతకం పెడుతూ మరుసటి రోజు వెళ్ళిపోతున్నారని, విద్యార్థులు సమస్యలను వి.సి దృష్టికి తీసుకెళ్లాలి అన్న కూడా అందుబాటులో లేకపోవడంతో సమస్యల రోజు రోజుకి పెరిగిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల యొక్క సమస్యలను వి.సి.గారు గాలికి వదిలేసారని వారు వాపోయారు. ఇంత పెద్ద యోగి వేమన యూనివర్సిటీకి రెగ్యులర్ విసి లేకపోవడం చాలా బాధాకరమని, ఎక్కడో నెల్లూరు జిల్లాలో ఉన్న వీ.సీ ని తెచ్చి ఇక్కడ ఇన్చార్జ్ వి.సీ గా నియమించడం వల్ల సమస్యలు పెరిగిపోతున్నాయని, యోగి వేమన యూనివర్సిటీలో ఉన్న సీనియర్ అధికారులకు ఇంచార్జ్ వైస్ ఛాన్సర్ బాధ్యతలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. యోగివేమన యూనివర్సిటీకి రెగ్యులర్ వైస్ ఛాన్సర్ నియమించేంతవరకు ఇతర విద్యార్థి సంఘాలను కలుపుకొని పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.




## శ్రీ కోన వల్లభరాయ స్వామి దేవాలయ నూతన చైర్మన్ గా గాలి సూర్యనారాయణ రెడ్డి

### శుభాకాంక్షలు తెలిపిన పలువురు టిడిపి నాయకులు

దువ్వూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 19 మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని నీలాపురం గ్రామ సమీపంలోని శ్రీ కోన వల్లభరాయ స్వామి దేవాలయ నూతన చైర్మన్ గా సోమవారం గాలి సూర్యనారాయణ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు, మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డికి,క్లస్టర్ ఇంచార్జ్ కారపురెడ్డి సంజీవరెడ్డి మరియు ముడుమాల బాలిరెడ్డి లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు నూతనంగా ఎన్నికైన చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారపు రెడ్డి సంజీవరెడ్డి, ముడుమాల బాలిరెడ్డి,మారెళ్ళ గోపాల్ రెడ్డి,పల్లె నరసింహారెడ్డి, దస్తగిరి రెడ్డి,అమ్మిరెడ్డి పుల్లారెడ్డి, గోరంట్ల రాఘవ,పిల్లి మద్దిలేటి, పిల్లి శివ, వన్నె బోయిన రాంభూపాల్,నారుబోయిన నరసింహులు,సుబ్బరాయుడు, వెంకటరమణ,ఇతరులు పాల్గొన్నారు





## ఉపాధి కూలీ మృతి



కొత్తపల్లి పల్లె వెలుగు: ఉపాధి పనులు వెళ్లి అస్వస్థతకు గురై ఓ ఉపాధి కూలీ మృతి చెందిన ఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే మండలంలోని ఎర్రమఠం గ్రామానికి చెందిన నల్లవలి గొల్ల శివన్న (63) అనే వ్యక్తి ఉదయం గ్రామ శివారుల్లో జరుగుతున్న ఉపాధి పనులక వెల్లాడు. అక్కడ పనిచేస్తు తీవ్ర అస్వస్థతకు గురయ్యడు. అక్కడికక్కడే కుప్పకూలి పోయారు. చుట్టూ ఉన్న వారు గమనించి వెంటనే ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడినుంచి ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు రెఫర్ చేశారు. బాధితున్ని 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ విషయమై ఏపీఓ విమలమ్మను వివరణ కోరగా ఉపాధి కూలీ మరణించిన మాట వస్తావమేనని తెలిపారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి వర్తించే వాటిని అందించేందుకు కృషిచేస్తామన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి ఆదర్శం-సిపిఎం

బేతంచెర్ల మే 19 పల్లె వెలుగు ). నేటి తరం యువతకు, రాజకీయ నేతలకు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శమని సిపిఎం సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, సాధిక్ హుస్సేన్, వై ఎల్లయ్య, సిపిఎం పార్టీ మండల నాయకులు వైబి వెంకటేశ్వర్లు, మధు శేఖర్ లు అన్నారు. సోమవారం ఆర్.ఎస్ రంగాపురం గ్రామంలో మరియు బేతంచెర్ల పట్టణంలో సిఐటియు కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి జరుపుకున్నారు. పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సుందరయ్య పేదల కోసం తన జీవితంలోని చివరి క్షణాల వరకు పోరాడిన వ్యక్తి అని, దేశంలో మార్క్సిజం, లేనినిజమే పేద ప్రజలకు న్యాయం చేస్తుందని బలంగా నమ్మి కమ్యూనిస్టు పార్టీలో చేరి పోరాటం సాధించారని వారన్నారు. భూస్వాములకు ఎదురోడి దున్నేవాడిదే భూమి అని నినాదించి వేల ఎకరాలను పేదలకు పంచిన మహోన్నతుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారిని వారన్నారు. నెల్లూరు జిల్లా నుంచి సిపిఎం పార్టీ తరపున పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికై, జిల్లా ప్రజలకు నిస్వార్ధ సేవలు అందించారన్నారు. 13 సంవత్సరాల వయసులోనే గాంధీజీ పిలుపుతో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని సుందరయ్య జైలు జీవితం అనుభవించారని, తన ఆస్తి మొత్తం పేద ప్రజలకు పంచిన మహనీయుడని వారు అన్నారు. పార్లమెంట్ లో మొదటి ప్రతిపక్ష నాయకుడిగా ఉండి సైకిల్ పై వెళ్లేవారని, ఆయన ప్రసంగాలు, ఆచరణ నేటి తరానికి స్ఫూర్తిగా ఉన్నాయని వారు కొనియాడారు. సుందరయ్య గారు చూపిన బాటలో నేటి యువత నడవాలని, ప్రజల ఉద్యమాల లోకి వచ్చి తమ హక్కులను కాపాడుకోవాలని, అదే ఆయనకు అర్పించే నివాళులు అవుతుందని అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో లారీ మోటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజనేయులు, ఖాజా భాష, ఆటో వర్కర్స్ నాయకులు మద్దిలేటి, తిరుమలేష్,మహిళలు గుల్జర్ భీ, రామలక్ష్మి, నాగేంద్రమ్మ, మల్లి, సిఐటియు పట్టణ నాయకులు సంజీవ నాయుడు, రహమతుల్లా, ఎస్.కె భాషా తదితరులు పాల్గొన్నారు.




## ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి..

జూపాడుబంగ్లా మే 19 (పల్లె వెలుగు ) రాష్ట్ర వ్యాప్తంగా గత 14 నెలలుగా పెండింగ్లో ఉన్న ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల వేతనాలు విడుదల చేయాలన్నారు. ఎపి ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని ఇన్ని నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉంటే కుటుంబాలు ఎలా గడవాలని వారు అన్నారు. పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు..

## జిల్లా వాసులకు అలర్ట్.!

### జిల్లా కలెక్టర్ వినోదకుమార్




అనంతపురం జిల్లా మే 19 పల్లె వెలుగు ప్రతినిధ్ర అనంతపురం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. పలుచోట్ల వాగులు, వంకలు పొర్లడం వంటివి జరుగుతున్నందున జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. అత్యవసర సమయాల్లో కమాండ్ కంట్రోల్ సెంటర్కు 8500292992 ఫోన్ చెయ్యాలని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. అనంతపురం జిల్లాలోని చెరువులు%డ% డ్యాంలలో 75 నుంచి 100% నీళ్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. కాబట్టి ఆయకట్టు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## విద్యా దాత రావు బహదూర్ శేషారెడ్డి



బేతంచెర్ల మే 19 (పల్లె వెలుగు ). శేషారెడ్డి హైస్కూల్ నిర్మాత బిపి శేషారెడ్డి విద్యార్థులను దృష్టిలోఉంచుకొని ముందు చూపుతో శేషారెడ్డి హై స్కూల్ ని ఎన్నో మౌలిక వసతులతో, చక్కటి బిల్డింగును అందించిన రావ్ బహుదూర్ బి పి శేషారెడ్డి 139 వ జయంతి సందర్భంగా గవర్నమెంట్ ఐ.టి.ఐ,బేతంచర్ల, మరియు గవర్నమెంట్.పాలిటెక్నిక్, బేతంచర్ల సిబ్బంది పెద్ద ఎత్తున ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన మంచి పనులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపల్ డబ్ల్యూ.రాజశేఖర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ హెచ్ఓడి హేమంత్ కుమార్ మరియు ఐటిఐ ,పాలిటెక్నిక్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ కు 10 వినతులు

### తహసిల్దార్ ఉమారాణి

కొత్తపలి పల్లె వెలుగు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్కు 10 వినతులు వచ్చినట్లు తహసీల్దార్ ఉమారాణి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 8 మంది రైతులు భూముల సర్వేకోసం, 2 భూముల ఆన్లైన్ సమస్యల పరిష్కారం కోసం వినతులు వచ్చాయని తెలిపారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులు ఆదేశించామని వెల్లడించారు. ఏ సమస్య ఉన్న ప్రజలు, రైతులు వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని వెల్లడించారు

## స్మార్ట్ మీటర్స్ ను వ్యతిరేకించండి... సిపిఎం



బేతంచెర్ల మే 19 (పల్లె వెలుగు ). స్మార్ట్ మీటర్లు బిగిస్తే వాటిని అడ్డుకోవాలని సిపిఎం పార్టీ నాయకులువెంకటేశ్వర్లు, ఎల్లయ్య,మధు శేఖరు లు సోమవారం స్థానిక పట్టణంలో గౌరిపేట కాలనీలో స్మార్ట్ మీటర్లు బిగిస్తూ ఉంటే,వాటిని సిపిఎం నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రజలపై పెద్ద ఎత్తున భారం పడుతుందని,ఈ స్మార్ట్ మీటర్లు ఈరోజు ఉచితంగా బిగించేసి, తరువాత 90 నెలల వరకు ఈ మీటర్ ఖరీదు రేటు బిల్లులో పొందపరుస్తూ, ప్రజలపై భారాలు వెయ్యడానికి ఈ ప్రభుత్వం పూనుకుందని వారు అన్నారు. స్మార్ట్ మీటర్స్ వైయస్సార్ గవర్నమెంట్ లో టిడిపి పార్టీ స్మార్ట్ మీటర్స్ వల్ల ప్రజలకు భారం పడుతుందని,వాటిని ప్రజల అడ్డుకోవాలని అవసరమైతే పగలకొట్టండని సలహా ఇచ్చినటువంటి టిడిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగించుటకు పూనుకున్నదని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్స్ పైన సిపిఎం పార్టీగా ఆందోళనలో, నిరసన కార్యక్రమాలు నిర్వహించినా విద్యుత్తు అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా ఈ ప్రభుత్వం పట్టించుకోకుండా గత ప్రభుత్వం చేసిన విధంగానే ఈరోజు టిడిపి ప్రభుత్వం ఆదానికి, ఈ ప్రభుత్వం సంపద దోచిపెడుతుందని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి పేద ప్రజలపై పడే భారం తగ్గించాలని అదేవిధంగా ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని వారు కోరారు. చాలామంది వినియోగదారులకు తెలియదని మనం వాడిన కరెంట్, స్మార్ట్ మీటర్ రేట్ వసూలు చేస్తారని వారు అన్నారు. సెల్ రీఛార్జ్ చేసుకున్నట్టే ఈ స్మార్ట్ మీటర్స్ కు రీఛార్జ్ చేయవలసి వస్తుందని వారన్నారు. ఇప్పుడే పేద ప్రజలు నిత్యవసర వస్తువుల పైన, ప్రజలపై అనేక బారాలు మోపి, ఈ బారాలలో విద్యుత్ భారం కూడా ప్రజలపై మోయడం సరైనది కాదని వారు అన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్స్ ను సిపిఎం పార్టీగా వ్యతిరేకిస్తున్నామని వారు అన్నారు. ప్రజలను కూడా స్మార్ట్ మీటర్లు బిగించవద్దని వాటిని తిరస్కరించి, వ్యతిరేకించాలని ప్రజలను సిపిఎం నాయకులు కోరారు. ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగిస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మీటర్లను ధ్వంసం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఖాజా బాషా, ప్రసాదు, రాజు, రామాంజనేయులు, టింగు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి సుగవాసి పాలకొండ్రాయుడు

### బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లూరు సునీత



రాయచోటి పల్లె వెలుగు ప్రతినిధి మే 19 మాజీ ఎమ్మెల్యే ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు ప్రజల మనిషిని టిడిపి పార్టీ పార్లమెంట్ మహిళా కార్యదర్శి మరియు బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లూరు సునీత ఉన్నారు. రాయచోటి పట్టణంలో సోమవారం సుగవాసి పాలకొండ్రాయుడు పెద్దకర్మ సందర్భంగా ఆయన సమాధి వద్దకు వెళ్లి సునీత నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ, రమణ, ప్రవీణ్ కుమార్ ఫయాజ్, పలువురు మహిళలు కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట

## మినీ మహానాడులో ఎమ్మెల్యే, ఎంపీ, మాజీ ఎమ్మెల్సీ వెల్లడి

**మడకశిర/అమరాపురం పల్లె వెలుగు: మే19:** తెలుగు ప్రజల పండుగ పసుపు పండుగ మినీ మహానాడు కార్యక్రమం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నియోజకవర్గ అభివృద్ధి, నాయకుల సంక్షేమం ప్రజల అభివృద్ధి మా లక్ష్యంతో ముందుకు సాగుతోందని కార్యక్రమాన్ని ఉద్దేశించి మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులుఎమ్మెస్ రాజు మరియు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. మడకశిర పట్టణం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ పార్థసారథి, జిల్లా అధ్యక్షుడు అంజినప్ప అతిథులుగా హాజరైనారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా వందనం చేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కోటి సభ్యత్వాలు కలిగిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది తెలుగుదేశం పార్టీనే అది కేవలం యువ నాయకులు నారా లోకేష్ బాబు చొరవతో సాధ్యమైందన్నారు. మా నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నన్ను నమ్మి మడకశిర నియోజకవర్గానికి నన్ను పంపినప్పుడు మీరందరూ హక్కున చేర్చుకొని గెలిపించినందుకు మీ అందరికీ సేవకుడిగా మీ నాయకుడిగా కష్టసుఖాల్లో 24 గంటలు నేను కానీ తిప్పేస్వామి కానీ అందుబాటులో ఉంటామని పునరుద్ఘాటించారు. నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలను విస్మరించేది లేదు, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ముసుగులో నమ్మకద్రోహం చేసిన నమ్మకద్రోహులను సహించేది లేదు. ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకుని నైతిక హక్కు కూడా మీకు లేదు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే రకంగా వ్యవహరించిన కన్న తల్లి లాంటి తెలుగుదేశం పార్టీ ద్రోహం చేసిన నాయకులను సహించేది లేదు. మడకశిర నియోజకవర్గానికి వచ్చినప్పుడు మీకు మాటిచ్చా మా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు లా ఉండాలి అని అదేవిధంగా ఉంటా నడుచుకుంటనన్నారు. నియోజకవర్గంలోని నాయకులను కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కంటికి రెప్పలా కాపాడుకుంటాం. మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఇన్ని రోజులు పెద్దలు తిప్పేస్వామి ఉన్నారు. ఇప్పుడు తిప్పేస్వామి కు తోడుగా నేను ఉంటా మీ అందరికీ ఫోను చేసిన ఎస్ఎంఎస్ చేసిన స్పందించే నాయకత్వం మీ అందరి ముందు ఉందని గర్వంగా చెప్పగలుగుతా ఉన్నా. మడకశిరలో ఎన్నికల్లో ఇచ్చిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ అమలు చేసే దిశగా కార్యాచరణ చేసి ముందుకు సాగుతున్నాం. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు యువ నాయకులు యువకుడు యువ గలం రథసారథి నారా లోకేష్ బాబు సహకారం సమిష్టి నాయకత్వంలో ఇక్కడున్నటువంటి నాయకులతో కలిసి మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతామన్నారు. నేను మీ అందరి తమ్ముడిగా అన్నగా మడకశిర నియోజకవర్గం 2024 ముందు2024 తర్వాత అనే విధంగా మడకశిర నియోజకవర్గాన్ని రూపు రేఖలు మార్చే విధంగాఅనుక్షణం పనిచేస్తాం. గతంలో ఈ నియోజకవర్గంలో నుంచి వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన నాయకులు ఉన్నారు. వారు చేయలేని మడకశిర కు వక్క మార్కెట్ మేము ఏర్పాటు చేయబోతున్నాం. గతంలో ఈ నియోజకవర్గంలో నుంచి రెవిన్యూ శాఖ మంత్రిగా పనిచేసిన వాళ్ళు ఉన్నారు. వారు ఈ నియోజకవర్గానికి ఏమీ చేయలేదు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ నియోజకవర్గ అభివృద్ధికి రెవిన్యూ సమస్య లేకుండా చేయాలని సదుద్దేశంతో మడకసిర కు ఆర్డీఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మడకశిరకు ఆర్ అనంతపురం దగ్గర త్వరలో డిఫెన్స్ పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయి. మడకశిర నియోజకవర్గాన్ని సోలార్ హబ్ గా మార్చే దిశగా మడకశిర, గుడిబండ, రొల్ల, అగలి మండల మధ్యలో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయబోతున్నాం. అగలి మండలం గాయత్రి కాలనీలో పరిశ్రమలో రాబోతున్నాయి. నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండండి, గ్రూపులు కట్టకండి , గ్రూపులు కట్టిన నియోజకవర్గంలో కొంతమంది నాయకులు ఏమైనా రో అనేది మీకందరికీ తెలిసిన విషయమే. గ్రూపులు కట్టి పార్టీని డ్యామేజ్ చేయాలని చూస్తే సహించేది లేదు. గత వైసిపి పాలనలో మాదిరిగా స్థానిక నాయకులు మాజీ ఎమ్మెల్యే మాదిరిగా సిఎంఆర్ఎఫ్ చెక్కులకు గాని, ట్రాన్స్ఫార్మర్లకు గానీ, ఇల్లు పట్టాలో మంజూరు చేయడానికి కానీ, చిన్నచిన్న ఉద్యోగాల కు మామూలను తీసుకొనే రకం కాదు,మేము తీసుకోము, తీసుకోబోము. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు ఒక్క రూపాయి లంచం లేకుండా ట్రాన్స్ఫార్మర్లు అందజేశం, త్వరలో మరో 500



ట్రాన్స్ఫార్మర్లు రాబోతున్నాయి, మడకశిర నియోజకవర్గంలో ఉన్న వ్యవసాయ రైతులకు ట్రాన్స్ఫార్మర్ల కొరత రాదు, రాకుండే విధంగా చూస్తాం. మడకశిర నియోజకవర్గానికి త్వరలో 20 సబ్ స్టేషన్లు రాబోతున్నాయి. పవర్ గ్రిడ్ ఏర్పాటు కాబోతుంది, అందులో భాగంగా దాదాపు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా రాబోతున్నాయి. ప్రతిపక్ష పార్టీ కాదు ప్రతిపక్ష హోదా రాలేదు కాబట్టి ప్రత్యర్థి పార్టీ, వాళ్లకు శాసనసభ్యుల గురించి కానీ ముఖ్యమంత్రి పనితీరు గురించి మాట్లాడే అవకాశం లేదు. ఎందుకంటే మేము నిజాయితీగా ఉంటాం, నిజాయితీగా పని చేస్తాం, గత ఐదు సంవత్సరాలలో మండలానికి ఒక బోరు వెయ్యలేదు, నీటి సమస్య వచ్చిన ఏ సమస్య వచ్చినా వారికి కావాల్సింది డబ్బు ప్రజలు పీల్చే గాలికి తప్ప ప్రతి ఒక్కదానికి డబ్బులు వసూలు చేసే నీచ సంస్కృతి మడకశిర నియోజకవర్గంలో గతవైసిపి పాలకులది. మేము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఎక్కడ నీటి సమస్య ఉంటే అక్కడ బోర్లను వేయిస్తూ ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 150 బోర్లు వేయించడం జరిగింది.

ప్రజలు తమ సొంత ఇంటికలను నెరవేర్చే విధంగా నియోజకవర్గానికి 20 ఇల్లు త్వరలో రాబోతున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఐదు మండలాల కన్వీనర్లు గణేష్, దాసిరెడ్డి, కుమారస్వామి, మద్దనకుంటప్ప జిల్లా తెలుగుదేశం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆర్ జయ కుమార్ కార్యదర్శులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, మెంబర్లు, జడ్పిటిసి సభ్యులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూన్ 12 తర్వాత ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు



**ప్రజలకు అందించే సేవల్లో పూర్తిస్థాయి సంతృప్తి రావాల్సిందే**
**ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపడాలి**
**దీపం లబ్దిదారుల ఖాతాలో ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము**
**డాటా అనలిటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి**
**ప్రభుత్వ పథకాలు, సేవలపై సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి, చీప్ బ్యూరో మే 19 పల్లె వెలుగు:** జూన్ 12 తరువాత ఎప్పుడైనా రాష్ట్రంలో ఆకస్మిక తనిఖీలు మొదలు పెడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, వివిధ ప్రభుత్వ సేవలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. ప్రతివారం నాలుగు శాఖల పరిధిలో పథకాలు, సేవలపై ప్రజలనుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను సమీక్షిస్తున్న సీఎం... రేషన్, దీపం, ఎపిఎస్ఆర్టీసీ, పంచాయతీ సేవలపై వెల్లడైన ప్రజాభిప్రాయాలను పరిశీలించారు. ఈ శాఖల పరిధిలో అమలు అవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూ ఆర్ కోడ్ వంటి విధానాల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ అభిప్రాయాలపై సిఎస్, సిఎంవో సెక్రటరీలతో ముఖ్యమంత్రి చర్చించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొస్తుందని... అన్ని శాఖల్లో ప్రభుత్వ పనితీరు, ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయి సంతృప్తి కనిపించాలని సిఎం అన్నారు. కొన్ని శాఖల్లో మార్పు వచ్చిందని... అయితే ఆర్టీసీ వంటి చోట్ల ఇంకా సేవల్లో నాణ్యత పెరగాల్సి ఉందని సిఎం అన్నారు. దీపం 2 పథకం ద్వారా లబ్దిదారులకు ఏడాదికి ఇచ్చే 3 సిలిండర్ల సబ్సిడీ మొత్తాన్ని ఒకేసారి ముందుగానే లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తామని సిఎం అన్నారు. లబ్దిదారులు తమకు కావాల్సినప్పుడు దీపం పథకం కింద సిలిండర్ పొందవచ్చు... అయితే వారికి మూడు సిలిండర్లకు ఇచ్చే మొత్తాన్ని ప్రభుత్వం ముందుగానే చెల్లిస్తుంది. దీపం పథకం లబ్దిదారుల నుంచి ఏజెన్సీ వాళ్లు కానీ, ఇతర స్థాయిల్లో గాని ఎక్కడా డబ్బులు అదనంగా వసూలు చేసే పరిస్థితి ఉండకూడదన్నారు.

**రేషన్ సరుకుల పంపిణీపై అభిప్రాయాలు :** మీరు ఈ నెల రేషన్ సరుకులు తీసుకున్నారా... అని ప్రశ్నించగా 74 శాతం మంది అవునని, వాటి నాణ్యతపై ఎలా ఉంది అంటే బాగుందని 76 శాతం మంది చెప్పారు. రేషన్ పంపిణీలో, నాణ్యతపై ప్రజల సంతృప్తిలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. అదే విధంగా గ్యాస్ డెలివరీ సమయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారా... అనే అంశంలో 62 శాతం మంది లేదు అని చెప్పారు. పలు చోట్ల ఈ విషయంలో సమస్య ఉందని.... నేరుగా వారి ఖాతాల్లో ముందుగానే డబ్బులు వేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఆర్టీసీ సేవల విషయంలో ప్రయాణికుల నుంచి ఆశించన స్థాయిలో సంతృప్తి వ్యక్తం కాలేదని... ఈ విషయంలో అధికారులు మరింత ప్రభావవంతంగా పనిచేయాలని సిఎం అన్నారు. బస్టాండ్‌లలో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ విషయంలో ప్రయాణికుల నుంచి అసంతృప్తి వస్తోందని దీన్ని సరిచేసుకోవాలని సిఎం అన్నారు. తాగునీటిపై 44 శాతం, టాయిలెట్లపై 55 శాతం మంది అసంతృప్తి వెల్లడించారు. ఇక పంచాయతీ సేవల విషయానికి వచ్చేసరికి... ఇంటి నంచి చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు 60 శాతం మంది అవుననే చెప్పారు. గతంతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ మెరుగైందని సిఎం అన్నారు. రానున్న రోజుల్లో డ్వాక్రా మహిళలకు తడిచెత్త నిర్వహణ బాధ్యత అప్పగించి... కంపోస్ట్ తయారీ చేపడతామని సిఎం అన్నారు.

**ప్రభుత్వ సేవల్లో డాటా అనలటిక్స్ కీలకం :** ప్రభుత్వ సేవల విషయంలో డాటా అనలటిక్స్ కీలకమని సిఎం అన్నారు. డాటా ఆధారంగా ఆయా ప్రభుత్వ శాఖల తమ పనితీరును క్షేత్ర స్థాయి నుంచి పరిశీలించుకునేందుకు



అవకాశం ఉంటుందన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను సమర్థవంతంగా విశ్లేషిస్తే ప్రభుత్వ సేవల్లో అనూహ్య మార్పులు తేవచ్చన్నారు. ఒక ప్రభుత్వ పథకం, లేదా కార్యక్రమంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అవుతున్న సందర్భంలో వాటికి కారణాలను తెలుసుకుని దానికి అనుగుణంగా అధికారులు, ఉద్యోగులు పనిచేయాలన్నారు. ప్రతి శాఖలో ఉన్నతాధికారులు ఆయా శాఖలపై వచ్చే డాటాపై అనలటిక్స్ ద్వారా సేవలను మెరుగుపరచాలని సిఎం సూచించారు.

**వాట్సాప్ గవర్నెన్స్‌లో జూన్ నాటికి 500 సేవలు :** వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 325 సేవలు అందుతున్నాయి. మన మిత్ర ద్వారా వాట్సాప్ సేవలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు 45 లక్షల మంది ఈ సేవలను విజయవంతంగా వినియోగించుకున్నారు. జూన్ 12వ తేదీ నాటికి 500 సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతోంది. అదే విధంగా ప్రభుత్వ ప్రతిపాదిత డ్రోన్ సిటీ... ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్‌లో 300 ఎకరాల్లో ఏర్పాటు కానుంది. ఇందులో మొదటి దశ 116 ఎకరాల్లో నెలకొల్పుతున్నారు. దీనిలో 38 సంస్థలు భాగస్వాములు అయ్యేందుకు ఆసక్తి చూపించాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించి డిపిఆర్ సిద్దం కాగా... టెండర్ల ప్రక్రియ జూన్ 12 నాటికి పూర్తి అవుతుంది.

# నిత్యవసర సరుకులపై సమీక్ష సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీప్ బ్యూరో : మే 19, పల్లె వెలుగు:** జిల్లాలో నిత్యవసర సరుకుల ధరలు నియంత్రణలో ఉండేలా తగుచర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు. సోమవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు టి.రాహుల్ కుమార్ రెడ్డి నిత్యవసర సరుకులు ధరలు నియంత్రణలో భాగంగా జిల్లాలోని వివిధ వర్తక సంఘాలు, సివిల్ సప్లయిస్, మార్కెటింగ్ అధికారులతో బియ్యం, పప్పులు, వంట నూనెలు, కూరగాయలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో నిత్యవసర సరుకులు, కూరగాయల ధరలు పెరుగుదలను నియంత్రించి డిమాండ్ కు తగ్గట్టుగా స్టాక్ అందుబాటులో ఉంచుకో వాలని అన్నారు. రాబోయే రోజుల్లో నిత్యవసర సరుకులు ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అందరూ వర్తకులు వారి వద్ద ఉన్న స్టాకును వెంటనే భారత ప్రభుత్వం వారి వెబ్ పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ ఏడి సునీల్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆర్ దేవానంద కుమార్, సిపిఓ కె .శ్రీనివాసరావు, ఏఎస్ఓ ఎం. రవిశంకర్, డిఎస్ఓ ఎన్ సరోజ, భీమవరం రైతు బజార్ ఎస్టే ట్ అధికారి పి పి కళ్యాణ్, జిల్లాలోని వివిధ వర్తక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 71 కోట్ల కుంభకోణానికి సంబంధించి గుజరాత్ మంత్రి కుమారుడు అరెస్టు



**గుజరాత్ మే 0ంతంతంతంతంతపల్లె వెలుగు: ప్రతినిధి** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (%వీ+చీ=జు+ూా%) (యమ్. జి. యన్. ఆర్. జి. ఏ.) కింద ?71 కోట్ల కుంభకోణం గుజరాత్‌లో బయటపడింది, ఇది రాష్ట్ర పంచాయతీ మరియు వ్యవసాయ మంత్రి బచు ఖాబాద్ కుటుంబాన్ని ఇరికించింది. అతని పెద్ద కుమారుడు బల్వంత్ ఖాబాద్ అరెస్టు చేయగా, అతని చిన్న కుమారుడు కిరణ్ ఖాబాద్ విచారణలో ఉన్నారు. దేవ్‌గఢ్ బరియా మరియు ధన్‌పూర్ తాలూకాలలో ప్రాజెక్టు అమలులో అవకతవకలు జరిగాయని దడైరెక్టర్ బి.యం. పటేల్ ఎత్తి చూపిన తర్వాత ఈ కుంభకోణం బయటపడింది. ఈ కుంభకోణం

**గుజరాత్ మంత్రి బచు ఖాబాద్** నకిలీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు పాల్పడ్డారు, గిరిజన ఉపాధి కోసం ఉద్దేశించిన నిధులను నకిలీ ఇన్‌వాయిస్‌ల ద్వారా మంత్రి కుమారులతో అనుసంధానించబడిన ఏజెన్సీలకు మళ్లించారు. బల్వంత్ మరియు కిరణ్ ఖాబాద్ నిర్వహిస్తున్న రాజ్ కన్స్ట్రక్షన్ మరియు రాజ్ ట్రేడర్స్ ఈ మోసానికి పాల్పడ్డారని ఆడిట్ వెల్లడించింది. 2021 మరియు 2025 మధ్య, కువా, రెధానా మరియు సిమామోయి వంటి గ్రామాలను పూర్తయినయ ప్రాజెక్టుల లబ్ధిదారులుగా తప్పుగా గుర్తించారు. భూమిపై, నకిలీ పూర్తి నివేదికలు మాత్రమే ఉన్నాయి.

## భారీ వర్షాలు.. వీధుల్లోకి బోట్లు



**బెంగుళూరు మే 19 పల్లె వెలుగు: ప్రతినిధి** భారీ వర్షాల కారణంగా బెంగళూరులోని చాలా ప్రాంతాలు చెరువుల్లా మారిపోయాయి. హొరమావు, నగవర, సిల్క్ బోర్డు, మన్యత టెక్ పార్క్ తదితర ప్రాంతాలు నీట మునిగాయి. పలు చోట్ల ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది. వరద నీటిలో చిక్కుకున్న ప్రజలను రెస్క్యూ సిబ్బంది బోట్లలో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వర్షాలు పడినప్పుడల్లా నగరంలో ఇదే పరిస్థితే ఉంటోందని, అయినా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ప్రజలు మండిపడుతున్నారు.

## ఈద్గా బరియల్ గ్రౌండ్ లకు నూతన కమిటీలను నియమించడం జరిగింది



**అనంతపురం మే 19 పల్లె వెలుగు: ప్రతినిధి** మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. వాక్ౌ ఆస్తులు అయిన ఈద్గా, ముస్లిం బరియల్ గ్రౌండ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది. శంకుస్థాపన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే షాది ఖానాను పూర్తి చేసాం. ఇప్పుడు నూతనంగా నియమించిన కమిటీలు ఈద్గా బరియల్ గ్రౌండ్ లను అభివృద్ధి చేస్తాయి. గతంలో షాది ఖానాలకు, మసీదులకు నిధులు కేటాయించి విడుదల చేయని నిధులను కూడా ఇప్పుడు విడుదల చేయిస్తాం. ఈద్గా కమిటీకి ఎన్నికైన సభ్యులు అధ్యక్షుడిగా సయ్యద్ అదిల్ పాషా, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ మహబూబ్ హుస్సేన్, కార్యదర్శి ఎండి ఆరిఫ్ ఉద్దీన్, కోశాధికారి ఎండి మొహరం, సభ్యులు ఎస్ కె అబ్దుల్ రెహమాన్, ఎండి షబ్బీర్ భాష, ఎస్ కే జాఫర్, సయ్యద్ కరిముల్లా, షేక్ ఆదిల్ భాష బరియల్ గ్రౌండ్ కమిటీ అధ్యక్షుడిగా ఎస్ కె అమీర్ రాజా, ఉపాధ్యక్షులు యండి నజీరుల్లా ఖురేషి, కార్యదర్శిగా సయ్యద్ మదీనా, కోశాధికారి ఎస్ కె కాలేషా, సభ్యులు ఎస్ కె మదీనా సాహెబ్, ఎండి అబ్దుల్ సత్తార్ బాష, ఎస్.కె ఉస్మాన్, ఎండి అప్సర్ ఖాన్, ఎండి తస్లీమ్ ఖురేషి, ఎండి సలీం, ఎండి మునార్ ఖురేషిలను నియమించడం జరిగింది.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తహసిల్దార్ ఉమారాణి

**కొత్తపల్లి పల్లె వెలుగు:** మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రాగల రోజుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని తహసీల్దార్ ఉమారాణి సోమవారం తెలిపారు. రానున్న 21,22 తేదిలలో భారీ వర్షాలు కురుస్తున్న వాతావరణశాఖ సూచనల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అత్యవసర పరిస్థితులలో తప్ప ప్రజలు బయటికి రాకూడదన్నారు.మట్టీ మిద్దెల ఇళ్లల్లో నివశిస్తున్న వారు, శిథిలావస్థకు వచ్చిన నిర్మాణాలలో వెంటనే సురక్షిత ప్రదేశాలకు వెల్లాలని తెలిపారు. వర్షాల కారణంగా ఏమైనా ప్రమాదాలు సంభవించినా, సహాయ, సూచనలు, అవసరమైన తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను సంప్రదించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నెంబర్లు 9573511094, 9000879001,8187889196 కు సంప్రదించాలని సూచించారు

## ఉపసర్పంచ్ వైఎస్ఆర్సిపి కైవసం



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు: ప్రతినిధి మే 19** వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ శాసన సభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ప్రొద్దుటూరు నియోజకవర్గం గోపవరం పంచాయితీ ఉప సర్పంచ్ ఎన్నిక పై మీడియా సమావేశం లో ఎన్నికకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియచేసిన రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి శాంతియుత వాతావరణంలో ఎన్నిక జరగటానికి సహకరించిన ఎన్నికల అధికారులకు,పోలీస్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి గోపవరం ఉపసర్పంచ్ సభ్యుడిగా ఎన్నికైన బీరం రాఘవేంద్ర రెడ్డి గారికి అభినందనలు తెలియజేసిన రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి గోపవరం పంచాయితీ ఉపసర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించటానికి తమ పూర్తి మద్దతు తెలుపుతూ తెలుగుదేశం పార్టీ ప్రలోభాలకు లొంగకుండా ఇంతటి గొప్ప విజయానికి సహకరించిన గోపవరం వైయస్ఆర్సీపీ వార్డు సభ్యులందరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసిన రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి

### తిరుమల తిరుపతి దేవస్థానాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బీ ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం ఎక్కువపల్లి గ్రామ బీ ఆర్ఎస్ పార్టీ జెనిగల మహేష్ యాదవ్ ఈరోజు తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్ నేనావత్, మల్లేష్, శేఖర్ యాదవ్ పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి



## పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలు 172 జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో మే 19 పల్లె వెలుగు** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వడంతో పాటు అర్జీలు రీ ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో ముఖా ముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ రోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 172 అర్జీలు స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిరీ?త గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలన్నారు. కొన్ని పెండింగ్ ఫిర్యాదులు పరిష్కారంపై సంబంధిత అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమీక్షించారు. పెండింగ్ ఫిర్యాదులు నిరీ?త గడువులోగా పరిష్కరించాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివికానప్పుడు వెంటనే సంబందిత శాఖకు పంపాలని అధికారులను ఆదేశించారు. కెనాల్స్, డ్రైన్లు స్థలాలను ఆక్రమించి టెంపుల్స్ నిర్మించే వారిపై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులును ఆదేశించారు. వాటిని గుర్తించి సంబంధిత తహసీల్దార్లు సర్వే అధికారులు ద్వారాసర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించాలన్నారు. ఈ రోజు పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీలలో కొన్ని ఇలా ఉన్నాయి పోదూరు మండలం రావిపాడు గ్రామవాస్తవ్యుడు బొమ్మిడి శ్రీనివాస్ అర్జీని సమర్పిస్తూ, గ్రామంలో తాను 209 చదరపు గజాల స్థలం కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని, నా స్థలం నుండి గ్రామపంచాయతీ సిసి రోడ్డు వరకు దారి మార్గం ఉందని చుట్టుపక్కల వారు మాకు దారి ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని మా భూమి సర్వే చేసి మార్గం ఏర్పాటు చేయాలని పోదూరు తాసిల్దార్ వారికీ ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్య తీసుకునేదని మా స్థలం సర్వే చేసి మార్గం చూపించవలసిందిగా కోరుతున్నారు. పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామానికి చెందిన డి.వెంకట్ రెడ్డి అర్జీ సమర్పిస్తూ, తనకు ఎకరం నాలుగు సెంట్లు భూమి ఉందని, నడకదారిలో కరెంటు స్తంభం అడ్డుగా ఉందని దానిని తొలగించాలని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. నా స్థలంలో ఇల్లు కట్టుకోవాలని, ఇంటి మెటీరియల్ వెళ్లేందుకు దారి లేదన్నారు. కరెంటు స్తంభం తొలగిస్తే ఇల్లు కట్టుకుంటానని, తనకు న్యాయం చేయాలని కోరారు. గణపవరం మండలం వల్లూరు గ్రామానికి చెందిన ముచ్చర్ల వీరాస్వామి అర్జీని సమర్థిస్తూ, తనకు 50 సెంట్లు భూమి ఉందని, అందులో 40 సెంట్లు భూమి అమ్ముకున్నానని ఇంకా 10 సెంట్లు భూమి ఉందని ఆ భూమి



వేరే సర్వే నంబర్లో కలిసిపోయిందని, సర్వే చేసి 10 సెంట్లు భూమి తనకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. తాడేపల్లిగూడెం మండలం మోదుగ గుంట గ్రామానికి చెందిన గొల్లపల్లి గంగన్న తనకు 90 సంవత్సరాల వయసుని పక్షవాతంతో బాధపడుతున్నానని, ఎటువంటి ఆస్తులు లేవని ప్రభుత్వం వారు ఇచ్చే పింఛన్ పోషణకు, వైద్య ఖర్చులకు సరిపోవడంలేదని పింఛను పెంచి న్యాయం చేయాలని కోరారు. ఇరగవరం మండలం కావలిపురం గ్రామస్తులు బంగారు లక్ష్మణరావు అర్జీని సమర్పిస్తూ తాను గ్రామపంచాయతీలో స్వీపరుగా పనిచేసి 2014లో పదవి విరమణ చేశానని అప్పటి నుండి పింఛన్ తీసుకుంటున్నాని, జనవరి 2024 నుండి పింఛన్ రావడంలేదని, అప్పటినుండి పింఛను ఇప్పించాలని కోరారు. భీమవరంనకు చెందిన పల్లంటి లక్ష్మి అర్జీని సమర్పిస్తూ, తనకు 65 సంవత్సరాలు వయస్సు అని, నా భర్త, నా కుమారుడు చనిపోయారని, నా కోడలు ఇద్దరు పిల్లల్ని నా వద్ద వదిలేసి వెళ్లిపోయిందని ప్రస్తుతం నాకు ఇల్లు లేదని, పెన్షన్ కూడా రావడం లేదని దయచేసి నాకు ఇల్లు, పింఛను ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఓ కె.శ్రీనివాసరావు, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిఎం సివిల్ సప్లై స్ టి.శివరామ ప్రసాద్, డి ఎం అండ్ హెచ్ ఓ జి.గీతా బాయి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఆరుగురు నిందితులు అరెస్ట్: డి. ఎస్. పీ. వెంకటేష్



**రాప్తాడు అనంతపురం జిల్లా పల్లె వెలుగు ప్రతినిధి** రాప్తాడు మండలం గంగలకుంట గ్రామంలో ఈ నెల 17న దంపతులు హత్య కు గురిఅయ్యారు. నిందితులు పొలం తగాదాలో నారాయణరెడ్డి, ముత్యాలమ్మను వేట కొడవళ్లతో నరికి హత్య చేశారు. ఈ కేసు విషయంలో పోలీసులు సోమవారం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారిని డీఎస్పీ వెంకటేశ్ మీడియా ముందు హాజరు పరిచి వివరాలను తెలిపారు.

# టిడిపి మండల అధ్యక్షులు గా కలాం..





**పల్లె వెలుగు వెలుగోడు:** వెలుగోడు మండలం లో టిడిపి సంస్థగత కమిటీ ని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల తో సోమవారం ప్రకటించారు. వెలుగోడు మండల అధ్యక్షులు గా మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు ముల్లా అబ్దుల్ కలాం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండలం ప్రధాన కార్యదర్శి గా గుంతకందాల గ్రామానికి చెందిన వెంకట రమణ ను,వెలుగోడు టౌన్ క్లస్టర్ గా, ఖలీల్ ఖాన్ నియమించారు,

వెలుగోడు పట్టణ టిడిపి అధ్యక్షులుగా మోమిన్ రసూల్ ని, టౌన్ ఉపాధ్యక్షులుగా మాజీ ఎంపిటిసి వీరభద్రుడు ను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన వారు ఎమ్మెల్యే కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# కే ఈ సి లో ఫెకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం




**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు) మే 19 :** కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఐసీటీ అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశంపై వారం రోజులపాటు నిర్వహించే ఫేకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో సోమ వారం నుండి ప్రారంభమైనది. ఈ కార్యక్రమానికి కేఇసి కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ సునీల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... టెక్నాలజీ రంగంలో అభివృద్ధి మన జీవితాన్ని సులభతరం చేస్తుందన్నారు. ఈ రోజుల్లో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసన్నారు. భవిష్యత్తులో ఈ టెక్నాలజీ నా జీవితంలో ఒక ముఖ్యమైన భాగం కానుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఎన్నో పరిశోధనలు, ప్రయోగాలు జరుగుతున్నాయన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వచ్చిన తర్వాత మన జీవిత విధానంలో పెను మార్పు కనిపిస్తుందని తెలిపారు. అనంతరం ఐ సి టి అకాడమీ రీజినల్ మేనేజర్ నగేష్ మాట్లాడుతూ... ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే పదాన్ని కెవిన్ ఆస్టన్ ఉపయోగించారని, భవిష్యత్తులో పెద్ద కంపెనీలు కూడా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ లో నడుస్తాయని పేర్కొన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ ది రాకతో మన పని సులభతరం అవుతుందన్నారు. ఈ టెక్నాలజీ రాకతో మన జీవన ప్రమాణాలు కూడా ఉన్నతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి టి అకాడమీ టెక్నికల్ శివ గోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భాస్కరన్, విభాగాధిపతి కోదండ రామయ్య, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ జయకుమార్, వివిధ విభాగాధిపతులు, పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహించాలి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

**కర్నూలు పల్లె వెలుగు**...జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ఇందులో భాగంగా జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

సోమవారం సెక్రటేరియట్ నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లు,స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, కోర్టు సముదాయాలలో మరుగుదొడ్ల నిర్మాణం, ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయం అంశాల పై చీఫ్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందరరేగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జూన్ 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని విశాఖపట్టణంలో నిర్వహిస్తారని, ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు.. జిల్లాల్లో గ్రామ గ్రామన ప్రజలు యోగా దినోత్సవంలో పాల్గొనేలా, విజయవంతంగా యోగా దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించాలని సి.ఎస్ ఆదేశించారు. మే 21 న యోగా దినోత్సవం కర్టెన్ రైజర్ గా ప్రతి జిల్లాలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు.. ప్రతి మండలంలోనూ మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని సూచించారు.. మే 21 నుంచి 27 వరకు జిల్లా స్థాయిలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఉంటుందని, మే 28 నుంచి జూన్ 3 వరకు మండల స్థాయిలోనూ, జూన్ 4 నుంచి జూన్ 16వ తేదీ వరకు గ్రామస్థాయిలో ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు..యోగా పై అవగాహన కలిగే విధంగా ర్యాలీలు,రంగోలి, కాంపిటీషన్స్ నిర్వహించాలని సీ ఎస్ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించి పెద్ద పెద్ద పనులను స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, ఆయా జిల్లాలకు సంబంధించి ప్రాజెక్టు పనులలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సీ ఎస్ ఆదేశించారు. జిల్లా కోర్టులు, సబార్డినేట్ కోర్టులలో దెబ్బతిన్న మరియు కొత్త టాయిలెట్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు సేవలపై వచ్చే ప్రజా స్పందనలపై తేలికగా తీసుకోకుండా జిల్లా కలెక్టర్లు సమీక్ష చేసి నిరంతరం పర్యవేక్షణ చేయాలని సీ ఎస్ ఆదేశించారు.వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ నూతన మండల అధ్యక్షుడుగా కంచర్ల శివ శంకర్ రావు నియామకం



**మహానంది మే 19పల్లె వెలుగు –** మహానంది మండలం తెలుగుదేశం పార్టీ నూతన మండల అధ్యక్షుడుగా కంచర్ల శివ శంకర్ రావు నియమి తుల య్యారు.సోమవారం ఆత్మకూ రులో జరిగిన నియోజకవర్గ మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి టీడీపీ మండలాధ్యక్షుడుగా కంచర్ల శివశంకరరావును నియ మించినట్లు తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతంకు కృషి చేస్తా మన్నారు.నమ్మకంతో పార్టీ మండలాధ్యక్షుడు పదవి అప్పజెప్పిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఇసుక స్టాక్ పాయింట్ ను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం: చీఫ్ బ్యూరో మే 19 పల్లె వెలుగు** రానున్న వర్షాకాలం సీజన్ దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రయోజనాల కోసం ఇసుక నిల్వలను సమకూర్చడం జరుగుచున్నదని, స్టాక్ పాయింట్లకు తరలింపులో ప్రజలకు ఇబ్బంది లేని విధంగా రవాణా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.లి భీమవరం మండలం నరసింహపురం గ్రామంలో ఇసుక స్టాకు పాయింట్ కు వాహనములు రాకపోకల వలన రోడ్లు, పైపులైన్లు పాడవుతున్నాయని, శబ్ద కాలుష్యంతో ఇబ్బందికరంగా ఉంటుందని ప్రజావాణిలో గ్రామస్తులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఇసుక స్టాక్ పాయింట్ ను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కోసం జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో ఇసుక స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసి ఇసుక నిల్వ చేయడం జరుగుచున్నదన్నారు. రానున్న వర్షాకాలం సీజన్లో జిల్లా ప్రజలకు ఇసుక ఎద్దడి ఏర్పడకుండా సుమారు 15 రోజులు పాటు స్టాక్ పాయింట్ కు ఇసుకను జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రాత్రి 11.00 గంటల నుండి తెల్లవారుజాము 3.00 గంటల వరకు మాత్రమే రవాణా చేయుటకు అనుమతించడం జరుగుతుందన్నారు. అలాగే రాత్రిపూట వాహనాల రాకపోకల పర్యవేక్షణకు ఒక రెవిన్యూ ప్రతినిధిని నియమించాలని సూచించారు. వాహనాలు చాలా తక్కువ స్పీడ్ లో రాకపోకలు సాగించాలని ఆదేశించారు. పైపులైన్లకు ఏ విధమైన డ్యామేజ్ అయిన తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా మైన్స్ అధికారిని, తహసిల్దార్ ని ఆదేశించారు. ఈ సందరరేలో జిల్లా మైన్స్ అధికారి డి.రవికాంత్, తాహసిల్దార్ రావి రాంబాబు, మైన్స్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు..

# సిపి బ్రౌన్ లైబ్రరీ సేవలు అభినందనీయం...!



## సి.పి.బ్రౌన్ గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, భూమిపూజ చేసిన మంత్రి

**కడప, చీఫ్ బ్యూరో మే 19 :పల్లె వెలుగు** భాషా, సాహిత్య సంపదను భావితరాలకు వారసత్వ సంపదగా అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఆ దిశగా సిపి బ్రౌన్ గ్రంథాలయం విశేష కృషి చేస్తోందని.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం కడప లోని.. యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రం అదనపు నూతన భవన నిర్మాణానికి జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్. సవిత భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష? చైతన్య రెడ్డి, జేసీ అదితిసింగ్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డా. పద్మ, తదితరులు హాజరయ్యారు. అనంతరం గ్రంథాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ... తెలుగు బాషా సాహితీ సౌరభంలో మణి దీపంలా వెలుగొందుతున్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రాన్ని సందర్శించడం తనకు చాలా సంత ృప్తినిచ్చిందన్నారు. తెలుగు బాషా సాహితీ సౌరభంలో మణి దీపంలా వెలుగొందుతున్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రం ద్వారా.. తెలుగు భాష కీర్తి పతాకాలు ప్రపంచ దేశాల్లో సైతంరెపరేపలాడు తున్నాయన్నారు కడప అంటే ఇతర ప్రాంత ప్రజలకు చిన్నచూపు ఉందని, కానీ బ్రౌన్ గ్రంథాలయం లాంటి విజ్ఞానసౌధం ఆ అపనిందను రూపుమాపేలా వెలసిందన్నారు. గ్రంథాలయంలో ఉన్న తాళపత్ర గ్రంథాలను, ఇతర వ్రాతప్రతులను ప్రత్యేకంగా చూపిస్తూ డాక్యుమెంటరీ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. చిత్రకూటం అమృతవల్లి, కీ.శే. సంపత్ కుమార్ గార్ల సౌజన్యంతో ఇచ్చిన స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవతో భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో నిర్మాణ పనులకు నోచుకోలేక పోయిన గాంధాలయ భవన నిర్మాణ పనులకు ఈ ప్రభుత్వంలో మోక్షం వచ్చిందన్నారు. ఈ భవన నిర్మాణం కోసం జనుమద్ది విజయ భాస్కర్ చేసిన కృషి అభినందనీయం అన్నారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన ఘనత స్వర్గీయ ఎన్టీ రామారావుదే అన్నారు. 1995లో ముఖ్యమంత్రి హోదాలో నారా చంద్రబాబు నాయుడు బ్రౌన్ గ్రంథాలయాన్ని అధికారికంగా ప్రారంభించారని, ఇప్పటికే జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. కడప జిల్లా పారిశ్రామికంగా, సహజ వనరుల పరంగా ఎలాంటి కొరత లేకుండా పుష్కలంగా ఉందన్నారు. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ... పి-4 విధానం ద్వారా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తాం అన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. తెలుగు భాషా ప్రియులకు సిపి బ్రౌన్ చేసిన సేవలు మరువలేనివన్నారు. తెలుగు భాష సాహిత్యాన్ని.. పునర్లిఖించిన ఆంగ్లేయ సాహితీ శిఖరం.. "చార్లెస్ ఫిలిప్ బ్రౌన్" అని ఆయన సేవలు తెలుగు భాషా సాహితీవేత్తలకు ఆదర్శనీయం అన్నారు. సి.పి.బ్రౌన్ ఈస్ట్ ఇండియా ఉద్యోగిగా మన దేశానికి వచ్చి తెలుగు నేర్చుకోవడమే కాకుండా.. తెలుగు భాషను ఆంధ్రరాష్ట్ర వ్యాప్తంగా పారిమళింపజేసిన మహెూన్నతమైన వ్యక్తి అన్నారు. తెలుగు భాషా అభిమానిగా తాళపత్ర గ్రంథాలను సేకరించి.. తెలుగు వారికి వేమన విజ్ఞాన సారాంశాన్ని పంచిన ఘనత సి.పి. బ్రౌన్ కే దక్కుతుందన్నారు. సి.పి బ్రౌన్ సేకరించిన గ్రంథాలను భద్రపరచడంలో జానమద్ది హనుమచ్ఛాస్త్రి తన శేష జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఇంతటి గొప్ప చరిత్ర ఉన్న ఈ లైబ్రరీనెక్ అభివృద్ధి లోకి తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న.. సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రం విస్తరణాభివృద్ధికి, యూనివర్సిటీ భాషా పరిశోధక యంత్రాంగం చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. అనంతరం.. ఆదరణ, ఔన్నత్యాన్ని కోల్పోయే స్థితిలో ఉన్న తెలుగు భాష సాహిత్యాన్ని.. పునర్లిఖించిన ఆంగ్లేయ సాహితీ శిఖరం.. "చార్లెస్ ఫిలిప్ బ్రౌన్" అని ఆయన సేవలు తెలుగు భాషా సాహితీవేత్తలకు ఆదర్శనీయం అన్నారు. ఇలాంటి గొప్ప గ్రంథాలయం మన జిల్లా కేంద్రంలో ఉండడం మన జిల్లాకే గర్వకారణం అన్నారు. జిల్లా లోని విద్యావంతులు, విద్యార్థులు, ఉద్యోగార్థులు ప్రతి ఒక్కరూ గ్రంథాలయ పుస్తక నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కమలాపురం ఎమ్మెల్యే కృష? చైతన్య రెడ్డి మాట్లాడుతూ... ఎందరో మహానుభావులు సిపి బ్రౌన్ గ్రంథాలయం స్థాపనకు కృషి చేశారని తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధిలో ఎంతో కృషి చేసిన జానుమద్ది హనుమచ్ఛాస్త్రిని సేవలు మరువలేమని.. తండ్రి బాటలోనే ప్రయాణిస్తున్న ఆయన కుమారుడు విజయ్ భాస్కర్ ను అభినందించారు. వైవియు విసి అల్లం శ్రీనివాస రావు మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని కీర్తింపబడిందని, తెలుగు భాషా సాహిత్యాలకు ప్రధాన కేంద్రంగా సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్ని తీర్చిదిద్దుతామన్నారు. నూతన భవనాన్ని అత్యాధునిక సదుపాయాలతో పాఠకులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న.. సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రంలో.. జానుమద్ది సాహితీపీఠం వారి సౌజన్యంతో ప్రతిష్టించిన తెలుగు సూర్యుడు, తెలుగు భాషా సముపార్జకుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ గారి విగ్రహాన్ని పరిశీలించిన అనంతరం.. సి.పి. బ్రౌన్ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఛాయాత్రాలను ఒక్కొక్కటిగా తిలకించారు. అంతేకాకుండా.. గ్రంథాలయంలో నిక్షిప్తం చేసిన అమూల్యమైన, వెలకట్టలేని పురాతన తాళపత్ర గ్రంథ నిధిని, పరిశోధనా గ్రంథాలను, పలు రకాల గ్రంథాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కే ఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, బ్రౌన్ గ్రంథాలయ సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు డా. జి. పార్వతి, లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# అట్టహాసంగా ఆళ్లగడ్డ నియోజకవర్గ మహానాడు







**భారీగా హాజరైననాయకులు, కార్యకర్తలు**

**టిడిపిలో పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు:**

**ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

ఆళ్లగడ్డ ప్రతినిధి మే 19 పల్లె వెలుగు తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుదని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ రామ కళ్యాణ మండపంలో నియోజకవర్గం మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి టిడిపి పరిశీలకుడు గోవర్ధన్ రెడ్డి, భార్గవరామ్, డాక్టర్ రాంగోపాల్ రెడ్డి కౌన్సిలర్లు హుస్సేన్ భాష పసల రాము యాదవ్, బాసి పల్లె హరి కుమార్ రెడ్డి, ఆరుమండలాల కన్వీనర్లు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ గత వైసీపి ప్రభుత్వ హాయంలో కార్యకర్తలు, నాయకులు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. దివంగత నేతలు భూమా నాగిరెడ్డి శోభానాగిరెడ్డి గాని కార్యకర్తలను కుటుంబ సభ్యులను ఒకే విధంగా చ చూసేవారని కార్యకర్తలంటే వారికి అంత ప్రేమ ఉండేదన్నారు. వారి గురించి నాకన్నా మీకే ఎక్కువగా తెలుసని కార్యకర్తలను ఉద్దేశించి ఆమెఅన్నారు. నా తల్లితండ్ర లను గుండెల్లో పెట్టు కొని చేసుకొన్నారు కాబట్టే ఈ రోజుకు కూడా ఆళ్లగడ్డ అంటే భూమా అనే బ్రాండ్ నిలిచి పోయిందన్నారు. నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తను తమ కుటుంబ సభ్యులుగా చూస్తు వస్తున్నామని త్వరలో సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తామన్నారు. దీని ద్వారా ప్రతి కార్యకర్త సమస్యను తెలుసుకొని అధికారుల ద్వారా పరిష్కరిస్తామన్నారు. అధికారులు ఇంకా వైసీపి భ్రమలో ఉండి సక్రమంగా పని చేయ్యడం లేదని అలాంటి వారిని పని లోంచి తప్పించేందుకు వెనకాడ బోమన్నారు. వైసిపి నాయకులు చాలా సార్లు 60 40 అని మాకు రాయబారం పంపిస్తున్నారని ఏనాడు వాటికి ఆశపడలేదన్నారు. ప్రజలు ఎంతో కష్టపడి కసితో నన్ను గెలిపించరని వారి నమ్మకాన్ని వమ్ము చేయబోమన్నారు. ఆళ్లగడ్డ లో పార్టీ కోసం ఎంత కసిగా పని చేస్తామో అధిష్టానికి తెలుసన్నారు. ఈరోజు ఈ గెలుపు నాది కాదు ప్రజల గెలుపు అని గంటపదంగా చెబుతున్నానన్నారు. అనంతరం టిడిపి పార్టీ పరిశీలకుడు గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుంటారని ఈనెల కడపలో జరగబోయే మహానాడుకు భారీ ఎత్తున నియోజకవర్గం నుండి భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో అక్కడ అజెండాలో నియోజవర్గ సమస్యల గురించి వివరించి తెలపాలని ఆయన అన్నారు.భూమా నాగిరెడ్డి శోభ నాగిరెడ్డి తనయురాలుగా ఎమ్మెల్యేభూమా అఖిలప్రియ మొక్కవోని ధైర్యంతో నియోజకవర్గ అభివ ృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి చాగలమర్రి, అన్సర్ భాష, రంగయ్య, ప్రసంగించారు అనంతరామ సుబ్బారెడ్డి రాజారావు, తదితర టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు అంతకుముందు అమరవీరుడు మురళి నాయక్ నివాళులర్పిస్తూ పట్టణంలోని శ్రీరామ కళ్యాణ మండపం నుండి మెయిన్ బజార్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు తిరంగా కార్యకర్తలతో కలిసి తరలివచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తిరంగా ర్యాలీలో జవాన్ మురళి నాయక్ మ ృతికి నిరసనగా కొవ్వొతులతో ర్యాలీతో జాతీయ జెండాలతో జోహార్ మురళి నాయక్ అంటూ భారీగా ర్యాలీతో కదిలి వచ్చారు ఈ సందరరేగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి పాకిస్తాన్ లాంటి ప్రధానమంత్రి మోడీ ఎంతో క ృషి చేస్తున్నారన్నారు విరోచితంగా పోరాడి ప్రతి వీర జవాన్ కు నివాళులర్పిస్తున్నామన్నారు ఈ సందరరేగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆర్మీ వీర జవానుల కోసం ఐదు నెలల జీతం అందజేస్తున్నానని ఆమె తెలిపారు టిడిపి పరిశీలకుడు గోవర్ధన్ రెడ్డి టిడిపి నాయకులు భార్గవరాం జనసేన మల్లయ్య శబరీష్ ప్రసాద్, టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు. డి.ఎస్.పి కే ప్రమోద్ ఆదేశాల మేరకు సీఐలు మురళీధర్ రెడ్డి యుగంధర్ ఎస్సై నగీన ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



## వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా ముగిసిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### తృతీయ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కళ్యాణం నిర్వహించారు









రుద్రవరం ప్రతినిధి మే 19 పల్లె వెలుగు శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో పురాతన వెంకటేశ్వర స్వామి మరియు వకుళ మాత అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా ముగిసింది. ఈ సందరరేగా వివిధ ఆధ్యాత్మిక, సాంస్క ృతిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి.ప్రతిష్ట అనంతరం భువనేశ్వరి పీఠాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్య కమలానంద భారతీ స్వాముల వారిచే కుంభాభిషేక మహోత్సవం వేడుకగా సాగింది. త ృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి వారికి ఉదయం అభిషేకం, అనంతరం కళ్యాణోత్సవం నిర్వహించారు. కళ్యాణానంతరం స్వామివారి పల్లకీసేవ భక్తుల ఉత్సాహం నడుమ జరిగింది. సాంస్క ృతిక కార్యక్రమాలలో భాగంగా నంద్యాల బాలభవన్ విద్యార్థులు భరతనాట్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రముఖ వ్యాఖ్యాత డాక్టర్ దివి హయగ్రీవాచారి ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రతిష్ట మహోత్సవం సహస్రావధిక ప్రతిష్టాచార్యులు ఎళీళీగ్వేద జ్యోతిష్య పండితులు అయిలావజ్ఝల శివకుమార్ శాస్త్రి మరియు వేదాంతం యశ్వత్ శర్మ ఆధ్వర్యంలో, దేవస్థానం ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ, శివ స్వాముల పర్యవేక్షణలో వైదికంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులకు అన్నదానము ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ పోలీసులు సహకారంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## తిరంగా యాత్ర ర్యాలీలో పాల్గొన్న బీజేపీ మండల నాయకులు



మహానంది మే 19 పల్లె వెలుగు:- పెహల్గాం ఉగ్రదానికి వ్యతి రేకంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం విజయవంతమైన సంద ర్భంగా ఆత్మకూరులో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు.ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా యాత్ర ర్యాలీలో బీజేపి మహానంది మండల అధ్యక్షుడు కేఈ.కిరణ్ కుమార్ గౌడ్, బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బీజేపి నియోజకవర్గ ఇన్చార్జ్ మేమిన్ షబానా,మాజీ సైనికులు,ఎన్సిసి క్యాండిడేట్,ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీ. చింతకుంట గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ ..





**అసాంఘిక,సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి**

**నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం.**

**రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాలు,**

**అనుమానస్పద వ్యక్తుల**

**ఇళ్లల్లో విస్తృతంగా దాడులు.**

**సరైన ధ్రువపత్రాలు లేని**

**22 వాహనాలు స్వాధీనం....**

**పట్టణ సిఐ యుగంధర్**

ఆళ్లగడ్డ ప్రతినిధి మే 19 పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ సూచనలతో, ఆళ్లగడ్డ టౌన్ ఇన్స్పెక్టర్ యుగంధర్ మరియు రూరల్ ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత సబ్ ఇన్స్పెక్టర్లు స్థానిక పోలీసులు క్యూఆర్టీ సిబ్బంది సహకారంతో బ ృందాలుగా ఏర్పడి ఆళ్లగడ్డ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో నేటి తెల్లవారుజామున నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సంధరరేగా పట్టణ సీఐ యుగంధర్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని అన్ని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాలను నివారించడమే లక్ష్యంగా మరియు గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది బ ృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 22 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందరరేగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.



## కదిరి సత్యసాయి జిల్లా — మున్సిపాలిటీ టీడీపీ కైవసం

కదిరి సత్యసాయి జిల్లా మే 19 పల్లె వెలుగు ప్రతినిధి శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీని సోమవారం టీడీపీ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్ పర్సన్ గా దిల్షా దున్నిషా, వైస్ చైర్మన్ లుగా సుధారాణి, రాజశేఖర్ ఆచారిలుగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక ఏకిగ్రీవం అయ్యింది. కాగా ఈ ఎన్నికను వైసీపీ బహిష్కరించింది.




## ముదిరాజ్ సింహా గర్జన సభ" పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**- హలో ముదిరాజ్..ఛలో వెంకటాపూర్(రామప్ప)**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు మే 19: మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివ ృది మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ను కలిసి ఈ నెల 25 న వెంకటాపూర్(రామప్పలో) జరిగే ముదిరాజ్ సింహా గర్జన సభకు హాజరు కావాలని కోరారు.మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారని, అన్ని రకాలుగా సహరిస్తానని హామీ ఇచ్చారని కొత్తగట్టు శ్రీనివాస్ తెలిపారు. అనంతరం సీతక్క ముదిరాజ్ సింహా గర్జన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ



కార్యక్రమం లో మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ ముదిరాజ్,మెపా రాష్ట్ర కోశాధికారి పెండెం మధుసూదన్ ముదిరాజ్, రాష్ట్ర సాంస్కృతిక శాఖ అధ్యక్షుడు మల్లిక్ ఎం వి . కె ముదిరాజ్,మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భయ్యా అశోక్ ముదిరాజ్ , అల్లం వేణుమాధవ్ ముదిరాజ్, మెపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొత్తగట్టు క ృష?స్వామి ముదిరాజ్,మెపా రాష్ట్ర కార్యదర్శులు బుర్రి సంపత్ ముదిరాజు, పోలు పరమేశ్వర్ ముదిరాజ్ , పోతిరెడ్డి సత్యన్న ముదిరాజ్ తాళ్ల రవి ముదిరాజ్ కొండబోయిన రవి ముదిరాజ్, మెపా జిల్లా అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్,రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్,ములుగు జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు, నాయకులు కోళ్ల వెంకన్న ముదిరాజ్, డాక్టర్ సంతోష్ ముదిరాజ్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల సింహా గర్జన సభకు సన్నాహక సమావేశం



ములుగు జిల్లా, బ్యూరో( పల్లె వెలుగు ) మే 19: వెంకటాపూర్ మండల కేంద్రంలోని రామప్పలో మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ అధ్యక్షతన ఈనెల మే 25 ఆదివారం వెంకటాపూర్ లో జరుగబోయే ముదిరాజుల సింహా గర్జన సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ , మెపా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి, రామప్ప చెరువు కట్టమీద ముదిరాజ్ సింహా గర్జన పోస్టర్ ఆవిష్కరణ చేసారు. ఈ ముదిరాజ్ సింహ గర్జన సభ, చైతన్య ర్యాలీ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశానికి 50 మంది ములుగు జిల్లా ఎఫ్ సి ఎస్ డైరెక్టర్లు, చైర్మన్లు వివిధ గ్రామాల ముదిరాజ్ పెద్దలు హాజరైయ్యారు.

ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కమిటీ సభ్యులు, ములుగు జిల్లాలో ఉన్న ఎఫ్ సి ఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు,వెంకటాపూర్ గ్రామాల ముదిరాజ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## అరేబియా సముద్రంలో తుఫాన్ దక్షిణాది రాష్ట్రాలకు వర్ష సూచన

**తెలంగాణ జిల్లాలలో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ**



ములుగు జిల్లా బ్యూరో(పల్లె వెలుగు మే 19: దక్షిణ గుజరాత్‌కు ఆనుకుని ఈశాన్య అరేబియా సముద్రంపై సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ఎగువ వాయు తుఫాను కొనసాగుతుందని పేర్కొంది. మే 21 నాటికి కరా?టకలో తీరాన్ని దాటే ఛాన్సుంది. దీని కారణంగా మే 20 నుంచి పలు రాష్ట్రాల్లో వర్షాలు కురవనున్నాయి. దక్షిణాది రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. కరా?టక, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. మే 23 వరకు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ఛాన్సుంది. వాతావరణ శాఖ వెల్లడించింది ఈ రోజు , రేపు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా జోగులాంబ గద్వాల, కరీంనగర్, మెదక్, మహబూబ్ నగర్, నగర్ కర్నూల్, నారాయణపేట, రంగారెడ్డి, వికారాబాద్, వనపర్తి జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇతర జిల్లాల్లో సాధారణ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. హైదరాబాద్‌లో చిరుజల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది.

## అవినీతి రహిత సమాజమే లక్ష్యం.... ప్రజా సమస్యల పరిష్కారం మా ధ్యేయం...

### డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను కలిసిన తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు పోమానాయక్



ములుగు టౌన్( పల్లె వెలుగు) మే 19 : జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ జనరల్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు, రిటైర్డ్ లెక్చరర్ పోరిక పోమానాయక్ ఈరోజు ములుగులో కలుసుకున్నారు. అవినీతి రహిత సమాజమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా బలమైన వేదికను తయారుచేస్తున్న తన శిష్యుడు మొగుళ్ళ భద్రయ్యను అభినందించారు. చిరుసత్కారం చేసి దీవించారు. పలు అంశాలపై చర్చించారు. ఈ సందరరేగా మొగుళ్ళ భద్రయ్య తన గురువు గారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము, మండల ఉపాధ్యక్షులు బుద్దె మల్లయ్య, ములుగు పట్టణ అధ్యక్షురాలు కోమల తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో వెంటనే శాంతి చర్చలు జరపాలి.

**కగార్ ఆపరేషన్ తక్షణం విరమించాలి.**
**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు భారత ప్రభుత్వం మోకరిల్లవద్దు.**
**ఈనెల 18 నుంచి 24 తేదీ వరకు దేశవ్యాప్త కార్యక్రమాలు.**
**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు శివారపు శ్రీధర్ వెల్లడి.**

కేసముద్రం, మే 19(పల్లె వెలుగు): ఆపరేషన్ కగార్ ను తక్షణం నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీతో వెంటనే శాంతి చర్చలు ప్రారంభించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా సోమవారం ఆ పార్టీ ఉమ్మడి కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో మండల నాయకులు కొట్టం అంజయ్య అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బట్టు నాగేశ్వరరావులు పాల్గొని మాట్లాడుతూ భారత్, పాక్ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం కొనసాగిన కాలంలో, కర్రీ గుట్టల నుండి కేంద్రం సాయుధ బలగాలను వెనక్కి పిలిపించుకున్నదని, ఇక ఈ ప్రాంతంలో అప్పటివరకు కొనసాగిన పరిస్థితి సమసిపోయి, ప్రశాంత వాతావరణం నెలకొంటుందని ప్రజలు భావించారు. కానీ కేంద్ర బలగాలు వైదొలిగినా కూడా అక్కడ అదే రకమైన పరిస్థితులు, ప్రధానంగా ఆదివాసులపై ఎనలేని నిర్బంధం, అణచివేత యథావిధిగానే కొనసాగుతున్నాయన్నారు. దీనికి తోడు దేశ పాలకులు, పోలీసు ఉన్నతాధికారులు ఆపరేషన్ కొనసాగి తీరుతుందని, మావోయిస్టు పార్టీతో చర్చలు లేనే లేవనే ప్రకటనలకు తెగబడుతున్నారు. ఇది దేశ అదివాసి సమూహాల పట్ల పాలకులు అవలంబిస్తున్న, అనుమతించరాని క్రూర ఫాసిస్టు వైఖరిని తెలియజేస్తున్నదని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న ఆపరేషన్ కగార్ లో ఇప్పటికే దాదాపు 500 మంది వరకు ఆదివాసీలు, మావోయిస్టులు హతమైపోయారు. వందలు, వేలాది సాయుధ దళాల పద ఘట్టనలు నేడు కర్రెగుట్టలు మొదలుకొని మొత్తం దండ కారణ్యంలో అనునిత్యం హత్యాకాండకు కారణం అవుతున్నాయని వారు పేర్కొన్నారు. ఇటీవల పోలీసులు జరిపిన కాల్పుల్లో డాక్టర్ రవి ప్రాణాలు కోల్పోయాడని, నెలరోజుల వ్యవధిలో దాదాపు 30 మంది మావోయిస్టులు హత్యకు గురైనట్లు పోలీసు వర్గాలే వెల్లడిస్తున్నాయని తెలిపారు. కేంద్ర బలగాలు కర్రెగుట్టల ప్రాంతం నుండి వెనక్కి తరలిపోతున్నట్లుగా ప్రకటించినప్పటికీ ఆదివాసీలు, మావోయిస్టుల హత్యలు మాత్రం నిరంతరాయంగా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ హత్యలను ఆపవలసిన అవసరం ఎంతగానో ఉందని భావిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ఆరు నెలల పాటు కాల్పుల విరమణ ప్రకటించి, తాము బేషరతు చర్చలకు సిద్ధం అంటూ ముందుకు వచ్చిన సందర్భంలోనూ కేంద్రం నిరాకరిస్తున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్రెగుట్టల కూంబింగ్ సందర్భంగా పోలీసులు బాంబు బ్లాస్ట్ లో మరణించిన వారి మరణానికి కూడా కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. పైగా కేంద్ర ప్రభుత్వం వైఖరి ఇదే అన్నట్లుగా




ప్రధాని మోడీ, హెూంమంత్రి అమిత్ షా, పోలీస్ ఉన్నతాధికారులు నిరంకుశంగా ఉంటూ, మావోయిస్టులను అణచివేస్తామని మళ్లీ మళ్లీ ప్రకటించడం అప్రజాస్వామిక విధానమే కాకుండా పూర్తి స్థాయి ఫాసిస్టు నియంత ృత్వ చర్యగా భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. కేంద్రం వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, కర్రెగుట్టలు తదితర దండకారణ్య ప్రాంతాల నుండి సాయుధ బలగాలను, క్యాంపులను తరలించాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. పెహల్గాం హత్యలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని, యుద్ధం వద్దని, ట్రంప్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం మోకరిల్ల వద్దని, ఆపరేషన్ సింధూర్ లో దాగి ఉన్న అన్ని కోణాలను బహిర్గతం చేయాలని, ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకిస్తూ ఈనెల 18 నుండి 24వ తేదీ వరకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని తమ పార్టీ కేంద్ర కమిటీ పిలుపు ఇచ్చిందని తెలిపారు. ఈ పిలుపును అనుసరించి తెలంగాణలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో కార్యక్రమాలు కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని దాంట్లో భాగంగానే సోమవారం కేసముద్రం మండలం కేంద్రాల్లో జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు బొమ్మగాని వెంకన్న, బట్ట మేకల రాజు, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు దాసరి స్వరూప, అఖిల భారత రైతుల సంఘం మండల నాయకులు జల్లె సైదులు, మునిగంటి సుధాకర్, అంబటి నాగమల్లు, పానుగంటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలు రాకుండా చూడాలి.

**సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత.**



కేసముద్రం, మే 19 పల్లె వెలుగు : మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం తహశీల్దార్ వివేక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ కేసముద్రం మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులందరికీ సరిపడ గోనే సంచులు ఇచ్చి, త్వరగా కాంటాలు పెట్టించి, ధాన్యాన్ని మిల్లులు, గోదాములకు తరలించి, రైతులను వర్షాల నుంచి, వాతావరణ పరిస్థితుల నుంచి కాపాడాలని, రైతులకు ధాన్యం అమ్మిన డబ్బులు, బోనస్ త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొబ్బాల యాకుబ్ రెడ్డి, చాగంటి కిషన్, మోడెం వెంకటేశ్వర్లు, జల్లే జయరాజ్, నీరుటి జలంధర్, సోమరపు ఎల్లయ్య, ముద్రకోల సారయ్య, గుగులోతు కేశ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్లుడిని హత్య చేసిన కేసులో నిందితుల అరెస్ట్.

**వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు.**



కేసముద్రం, మే 19 పల్లె వెలుగు మండలం లోని ధర్మారం తండాలో అల్లుడి హత్య కేసులో ముగ్గురు నిందితులను సోమవారం పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు వెల్లడించారు. కేసముద్రం మండలం దర్మారం తండాకు చెందిన బానోత్ వీరన్న తన కూతురు మౌనికకు గత తొమ్మిది సంవత్సరాల క్రితం బలార్షా ప్రాంతానికి చెందిన లకావత్ బాల అనే వ్యక్తికి ఇచ్చి వివాహం జరిపించాడు. వారికి ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు. గత 5 సంవత్సరాల నుండి భార్యాభర్తలు ఇద్దరు హైదరాబాదులో పని చేసుకుంటూ నివసిస్తున్నారు. మ ృతుని భార్య మరొక వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుందనే విషయంలో ఇరువురి మధ్య గొడవలు జరుగుతున్నాయి. మ ృతుని భార్య మౌనిక ధర్మారం తండాలోని తన తల్లిదండ్రుల ఇంటికి వచ్చింది. దీంతో ఈనెల17వ తేదీన సాయంత్రం మ ృతుడు లకావత్ బాల, తన అన్న లకావత్ బావుసింగ్ లు ఇద్దరు మౌనికతో మాట్లాడేందుకు ధర్మారం తండాకు వచ్చారు. మాట్లాడుతున్న సందర్భంలోనే తన భార్య అక్రమ సంబంధం విషయంలో గొడవ ప్రారంభమైంది. ఇంతలో తన భార్య, అత్తమామలు అందరూ గొడవపడి బాలను చంపాలనే ఉద్దేశంతో కళ్ళల్లో కారం చల్లి, చేతులతో కొట్టారు. మామ బానోత్ వీరన్న కత్తితో బాలాని ఛాతి ఎడమవైపున పొడిచాడు. కత్తిపోట్లతో బాలాకు తీవ్ర రక్తస్రావం అయింది. గాయాలపాలైన బాలను అంబులెన్స్ లో మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి 10 గంటల సమయంలో బాల చనిపోయాడని మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు తెలిపారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరచిన మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్, రవికిరణ్, సిబ్బంది ఐలయ్య, రాజు, వెంకన్న, రాజేందర్ లను మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి.







**ప్రజావాణి ఫిర్యాదులు- 37.**
**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) జి.సంపత్ రావు**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) మీ 19 : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ సంపత్ రావు స్వీకరించామని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిని ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని, ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 37 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 10, గ ృహ నిర్మాణ శాఖకు 09, పెన్షన్ 02, ఉద్యోగం కోసం 01,ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తులను స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు సమావేశంలోనే బదిలీచేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారితుల రవి, సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డి ఎస్ సి ఓ అధికారి లక్ష్మణ్ నాయక్, డి సి ఓ అధికారి సర్దార్ సింగ్, బి డబ్ల్యు ఓ అధికారిని శిరీష, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ జయప్రకాష్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సింగిల్ విండో డైరెక్టర్ - మట్ట వెంకటయ్య గౌడ్



వంగూరు మండలం కొండరెడ్డిపల్లి స్వగ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని సోమవారం వెల్దండ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్ప గుచ్చాన్ని అందజేసి శాలువాతో ఆయన సన్మానించారు. అదేవిధంగా ఆయనతో అక్కడి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ముదిరాజుల సింహా గర్జన సభ ను విజయవంతం చేద్దాం

**- మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్**




ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు ) మే 19 ముదిరాజులంతా పార్టీలకి, సంఘాలకి అతీతంగా ఈ నెల మే 25 ఆదివారం ములుగు వెంకటాపూర్ (రామప్ప )లో జరుగబోయే ముదిరాజ్ సింహా గర్జన సభ,చైతన్య ర్యాలీని విజయవంతం చేయాలని మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, అధ్యక్షతన,ములుగు జిల్లా మెపా అధ్యక్షుడు రిటైర్డ్ ఆర్మీ వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, మెపా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మే 25 న వెంకటాపూర్ లో జరుగబోయే ముదిరాజ్ సింహా గర్జన సభ, చైతన్య ర్యాలీకి పెద్ద ఎత్తున ముదిరాజ్ కుటుంబ సభ్యులు హాజరుకావాలని,విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ సాధికారత లక్ష్యం గా ముదిరాజ్ లు అన్ని రంగాల్లో అత్యున్నత స్థానం లో ఉండాలని క ృషి చేస్తున్న మెపా తో ఏకమై నడిచి సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ ముదిరాజ్,మెపా రాష్ట్ర కోశాధికారి పెండెం మధుసూదన్ ముదిరాజ్, రాష్ట్ర సాంస్క ృతిక శాఖ అధ్యక్షుడు మల్లిక్ ఎం వి . కె ముదిరాజ్,మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భయ్యా అశోక్ ముదిరాజ్ , అల్లం వేణుమాధవ్ ముదిరాజ్, మెపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొత్తగట్టు క ృష?స్వామి ముదిరాజ్,మెపా రాష్ట్ర కార్యదర్శులు బుర్ర సంపత్ ముదిరాజు, పోలు పరమేశ్వర్ ముదిరాజ్ , పోతిరెడ్డి సత్యన్న ముదిరాజ్ తాళ్ల రవి ముదిరాజ్ కొండబోయిన రవి ముదిరాజ్, మెపా జిల్లా అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, జిల్లా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి ధాన్యం సేకరణలో గతం కంటే కొనుగోలు ఎక్కువగానే చేశాం.

**ములుగు జిల్లా పౌరసరఫరాల శాఖ వెల్లడి**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగుమే 19 ములుగు జిల్లా-పౌరసరఫరాల శాఖ యాసంగి 2024-25 ధాన్యం కొనుగోలు-ధాన్యం సేకరణలో గతంతో పోలిస్తే ఈ సీజన్లో కొనుగోలు మరియు చెల్లింపులు అధికంగా చేయడం జరిగిందని తెలిపారు జిల్లాలో నిన్నటి రోజు వరకు గడచిన యాసంగి 2022-23, యాసంగి 2023-24 మరియు యాసంగి2024-25 పంటకాలంలో ధాన్యం కొనుగోలు మరియు చెల్లింపుల వివరాలు తెలుపనైనది. గత యాసంగి పంటకాలలతో పోలిస్తే ఈ యాసంగి 2024-25 సీజన్లో ధాన్యం కొనుగోలు మరియు చెల్లింపులు చాలా మెరుగుగా జరుగుచున్నది.ఆదేవిదంగా జిల్లా యంత్రాంగం ధాన్యం కొనుగోలు విషయములో, ధాన్యం రవాణా చేసే విషయములో, చెల్లింపుల విషయంలో మరియు గోనె సంచుల సరఫరా చేసే విషయంలో అనేక మెళు కువలు తీసుకోని సాద్యాసాద్యమైనంత వరకు ఎటువంటి జాప్యము చేయకుండా మరియు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అనేక మార్పులు తేవటం జరుగుచున్నది. రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిస్కరించుటకు జిల్లా మేనేజర్, పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఆ మొబైల్ నెంబర్ 9347416178 ద్వారా వచ్చిన సమస్యలను సంబందిత అదికారులకు ఎప్పటికప్పుడు పంపించి పరిష్కారము అయ్యే విదంగా జిల్లా యంత్రాంగము చర్య తీసుకోవటం జరుగుచున్నది. అదేవిదంగా అకాల వరా?లతో ధాన్యం తడవకుండా ఉండేందుకు గౌరవ పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రతి రోజు పంపించే "వెదర్ ఫోర్కాస్ట్" వాతావరణ సూచన ద్వారా కొనుగోలు కేంద్రం నిర్వహకులకు మరియు రైతులకు ప్రతిరోజూ అప్రమత్తం చేయటం జరుగుచున్నది. జిల్లాలో గత వారంలో అనుకోకుండా కురిసిన అకాల వర్షాలకు కొంత మేరకు పాక్షికంగా ధాన్యం తడవటం జరిగినది అందువల్ల కొనుగోలు విషయములో కొంత జాప్యము జరిగినది. కానీ సౌకర్యాలు కల్పనలో లోపం వల్లకాదని గ్రహించగలరు. అదేవిదంగా ప్రతి గింజ మరియు చివరి గింజ వరకు ప్రతి రైతు నుండి ధాన్యాన్ని రైతులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్య తీసుకుంటున్నదని తెలియజేయుచున్నాను. అదేవిదంగా తమరికి మనవి చేయునది ఏమనగా ఇట్టి విషయాన్ని రైతులకు తెలిసే విదంగా అన్నీ దిన పత్రికలలో ప్రచురితం అయ్యేవిదంగా చర్య తీసుకోగలరు.

| క్ర.సం. | వివరములు | యాసంగి 2022-23 | యాసంగి 2023-24 | యాసంగి2024-25 |
|---|---|---|---|---|
| 1 | మొత్తం కొనుగోలు చేసిన ధాన్యం (మెట్రిక్ టన్నులలో) | 12,882 | 15,699 | 47,449 |
| 2 | విలువ రూపాయలు (కోట్లలో ) | 27.12 | 34.58 | 109.47 |
| 3 | మొత్తం రైతుల సంఖ్య | 1435 | 2024 | 6599 |
| 4 | చెల్లింపులు అయిన రూపాయలు (కోట్లలో ) | 0 | 16.27 | 61.48 |
| 5 | చెల్లింపులు అయిన మొత్తం రైతుల సంఖ్య | 0 | 851 | 3444 |

## బెస్ట్ అవైలబల్ స్కూల్స్ స్కీం క్రింద దరఖాస్తులు చేసుకోవాలి



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) మే 19 : ములుగు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివ ృద్ధి శాఖ ఆధికారి ఒక ప్రకటన విడుదల చేశారు.2025-26 సంవత్సరమునకు గాను బెస్ట్ అవైలబల్ స్కూల్స్ స్కీం క్రింద చేరేందుకు, ములుగు జిల్లాలో, అర్హత గల ప్రైవేట్ ఉన్నత పాఠశాలల నుండి ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి దరఖాస్తులు కోరడమైనది.1 వ తరగతి నాన్ రెసిడెన్షియల్, 5 వ తరగతి రెసిడెన్షియల్ కొరకు, ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు, ఈ నెల తేది: 20.05.2025 నుండి 29.05.2025 వరకు దరఖాస్తు చేసుకొనవలెనని, విడిగా వసతిగ ృహం, మౌలిక వసతులు కలిగి ఉండాలని, పాఠశాలలు గడిచిన ఐదేళ్లలో పదో తరగతిలో 90% ఉత్తీర?త, 50% ప్రథమ శ్రేణిలో ఉత్తీర?త కలిగి ఉండవలెనని కోరడమైనది తేది: 29.05.2025 వరకు దరఖాస్తులు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివ ృద్ధి శాఖ కార్యాలయంలోసమర్పించగలరని కోరనైనది. 1. వ తరగతి నాన్ రెసిడెన్షియల్ కు సంవత్సరానికి ఒక విద్యార్థికి రూ.28000/- ఫీ చెల్లించడం జరుగుతుంది మరియూ 5 వ తరగతి రెసిడెన్షియల్ కు ఫీ రూ.42000/- చెల్లించడం జరుగుతుందని షెడ్యూల్డ్ కులాల అభివ ృద్ధి శాఖ అధికారి ములుగు జిల్లా వారు తెలియజేయడమైనది.

## విజయవాడ-బెంగళూరు మధ్య త్వరలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పరుగులు

విజయవాడ-బెంగళూరు నగరాల మధ్య ప్రయాణించే వారికి రైల్వే శాఖ శుభవార్త అందించనుంది. ఈ రెండు కీలక నగరాల మధ్య అత్యాధునిక వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధమైనట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ రైలు అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం గణనీయంగా తగ్గి, కేవలం తొమ్మిది గంటల్లోనే గమ్యస్థానానికి చేరుకోవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రైళ్లతో పోలిస్తే ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ద్వారా దాదాపు మూడు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ రైలు సర్వీసు కార్యరూపం దాల్చితే, బెంగళూరుకు రాకపోకలు సాగించే ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులతో పాటు, తిరుపతి శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు కూడా ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో మొత్తం 8 బోగీలు ఉంటాయి. వీటిలో ఏడు ఏసీ చైర్ కార్ కోచ్‌లు కాగా, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ కోచ్‌గా ఉంటుంది. మంగళవారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు ఈ రైలు ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందని ప్రతిపాదనల్లో పేర్కొన్నారు.

## పాన్ ఇండియా దర్శకుడు అట్లీకి డాక్టరేట్

పాన్ ఇండియా మూవీస్ డైరెక్టర్ అట్లీకి డాక్టరేట్ లభించనుంది. చెన్నైకి చెందిన సత్యభామ యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ ప్రకటించింది. జూన్ 14న జరిగే యూనివర్సిటీ 35వ స్నాతకోత్సవ వేడుకలో అట్లీకి డాక్టరేట్ ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా అభిమానులు, నెటిజన్లు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కోలీవుడ్‌లో ప్రముఖ దర్శకుడుగా పేరొందిన అట్లీ తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితుడే. రాజారాణి, తేరి (పోలీసోడు), మెర్సల్ (అదిరింది), బిగిల్ (విజిల్) చిత్రాలతో కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ మంచి గుర్తింపు పొందారు. షారూక్ ఖాన్ హీరోగా ఆయన తెరకెక్కించిన జవాన్ చిత్రం రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన విషయం తెలిసిందే.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com